సోమవారం
08.09.2025
సంపుటి : 21
సంచిక : 354
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
ninadam.in
నినాదం
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad Circulated Hyderabad, Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar,

# రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోంది

**బీసీల గురించి బండి సంజయ్, అర్వింద్ ఎందుకు మాట్లాడట్లేదు?:మహేశ్‌గౌడ్**



**కామారెడ్డి, (నినాదం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకాకుండా భాజపా అడ్డుకుంటోం దని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఆ పార్టీ ఎప్పుడూ మతం, దేవుడి పేరు చెప్పి రాజకీయాం చేస్తోందన్నారు. కామారెడ్డిలో ఈ నెల 15న బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ➤ మిగతా 2వ పేజిలో..

## ములుగులో మున్సిపల్
# కార్మికుడి ఆత్మహత్య

**ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనన్న కేటీఆర్**



**హైదరాబాద్, (నినాదం) :** ఐదునెలలుగా జీతాలు అందక ములుగు మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికుడు మహేశ్ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని ఆరోపించారు. కార్మికులకు కనీసం నెలనెలా జీతాలు కూడా చెల్లించలేని ➤ మిగతా 2వ పేజిలో..

## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్
# కీలక సమావేశం



**సమావేశానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

*నియోజకవర్గ నేతల మధ్య విభేదాల పరిష్కారం బాధ్యతను పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు అప్పగిస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చినట్లు స్పష్టం చేసిన ఎమ్మెల్యేలు*



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అత్యవసర భేటీ అయ్యారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసుల జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏం చేయాలనే అంశంపై సీఎం చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో భాగంగా బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నోటీసులు జారీ చేశారు. అయితే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నా మంటూ.. పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. సుప్రీంకోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. కొన్ని గంటలుగా.. వాడీవేడిగా సాగిన ఈ సమావేశం ముగిసినట్లు సమాచారం. ➤ మిగతా 2వ పేజిలో..

## ఏ నిర్ణయం తీసుకున్నా
# నేను సిద్ధం

**ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి**



**న్యూఢిల్లీ, (నినాదం):** ఉప రాష్ట్రపతి ఎన్నికకు మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఆదివారం వీడియో సందేశాన్ని ➤ 2వ పేజిలో..

## మరోసారి భారత్‌పై పీటర్
# నవారో విమర్శలు



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీనియర్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మరోసారి భారత్‌పై విమర్శల దాడి చేశారు. ఈ సారి ఆయన ఎలాన్ మస్క్‌తో పాటు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌ను సైతం టార్గెట్ చేశారు. ఎక్స్ ఫ్యాక్ట్‌చెక్ 'తప్పుదారి పట్టించేదిస అని పేర్కొన్నారు. రష్యా నుంచి చౌకగా ముడి చమురును కొనుగోలు చేస్తూ భారత్ లాభాలను ఆర్జిస్తోందని.. ➤ మిగతా 2వ పేజిలో..

# మూసీ పునరుజ్జీవన పథకంలో కీలక అడుగు



మూసీ పునరుజ్జీవన పథకంలో కీలక అడుగు పడింది. గోదావరి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్ 2, 3 పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకంలో భాగంగా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ చెరువులను మంచినీటితో నింపేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. రూ. 7,360 కోట్లతో ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రప్రభుత్వం చేపట్టనుంది. రెండేళ్లలో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలించనున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు నింపడంతో పాటు మూసీ పునరుజ్జీవనానికి 2.5 టీఎంసీలు కేటాయింపులు జరపనుంది. మిగతా 17.50 టీఎంసీలు ➤ 2వ పేజిలో..

## గురుకులాలంటే ఎందుకంత చిన్నచూపు


**సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు**



**హైదరాబాద్, (నినాదం) :** కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ దీనస్థితికి చేరడం శోచనీయ మని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్‌రావు అన్నారు. విష జ్వరాలు, పాముకాట్లు, ఎలుక కాట్లు, కుక్కకాట్లు, ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలై ప్రాణాలు కోల్పోయే పరిస్థితి దాపురించిందని విమర్శించారు. గురుకులాల్లో పనిచేస్తున్న 2500 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వని దుస్థితి అని హరీశ్‌రావు విమర్శించారు. ఉపాధ్యాయుల దినోత్సవం నాడు ఆడంబరంగా ప్రకటనలు చేయడం కాదు ముందు వారికి సకాలంలో జీతాలు చెల్లించమని ➤ 2వ పేజిలో..

# ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి

**800 డ్రోన్‌లు, క్షిపణులతో ఎటాక్**



**రష్యా:** ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భారీ స్థాయిలో విరుచుకుపడింది. ఏకంగా 800కుపైగా డ్రోన్‌లు క్షిపణులను ➤ 2వ పేజిలో..

# కొరియాపై ఘన విజయం

**నాలుగోసారి ఆసియా కప్ విజేతగా భారత్**



**న్యూఢిల్లీ, (నినాదం):** హాకీ ఆసియా కప్‌లో భారత జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఆరంభం నుంచి అదర గొట్టిన టీమిండియా ఫైనల్లో ఫైనల్లో దక్షిణకొరియా చిత్తుగా ఓడించింది. అద్భుత విక్టరీతో నాలుగో ➤ 2వ పేజిలో..

## జపాన్ ప్రధాని పదవికి
# షిగెరు ఇషిబా రాజీనామా

మిగతా 2వ పేజిలో..

# నేను లాలూచీ పడను



- 'ట్రిపుల్ ఆర్' అలైన్‌మెంట్ మారాలంటే ప్రభుత్వమే మారాలేమో
- ప్రజలే తన బలం.. బలగమని, వారి కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధం
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాట్ కామెంట్

2

**సంస్థాన్ నారాయణపురం, (నినాదం):** "రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్‌ఆర్)లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ (ఉత్తర బాగం) రైతులు తొక్కని గడప లేదు. ఢిల్లీలో పెద్దలను కలిసినా వారికి న్యాయం జరగలేదు.

# నగరం జలమయం

- వరంగల్‌లో కుండపోత వర్షం
- రైల్వే అండర్‌బ్రిడ్జి కింద చిక్కుకున్న ఆర్టీసీ బస్సులు
- ప్రమాదానికి దారి తీసిన ఘటన

**ఖిలావరంగల్, (నినాదం):** వరంగల్‌లో ఆదివారం ఉదయం కురిసిన భారీ వర్షం నగర జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. రైల్వే అండర్‌బ్రిడ్జి కింద భారీగా వరద నీరు నిలిచిపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. భారీ వరద ప్రభావాన్ని అంచనా వేయకుండా ➤ 2వ పేజిలో..



# ఇదేనా పాలనంటే?

**చంద్రబాబు సర్కార్‌పై బొత్స ఫైర్**



**విశాఖపట్నం, (నినాదం):** కూటమి ప్రభుత్వ పాలనపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో కోవిడ్ సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి ➤ 5వ పేజిలో..

# చంద్రబాబుకు న్యాయస్థానాలంటే లెక్కలేదు

**వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు**

5



# మోదీజీ ధైర్యం చూపించు

***ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్***



**న్యూఢిల్లీ, (నినాదం):** భారత్ వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలకు భారత్ గట్టి జవాబివ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ట్రంప్ 50 శాతం సుంకాలకు ప్రతిగా అమెరికా నుంచి వచ్చే దిగుమతుల పై 75 శాతం సుంకాలు విధించడం ద్వారా ప్రధాని తన ధైర్యం చాటుకోవాలని అన్నారు. ➤ 2వ పేజిలో..

# కాళేశ్వరం అవినీతిపై పారదర్శక విచారణ జరగాలి

**భాజపాను నమ్ముకుంటే భారత రాష్ట్ర సమితి భవిష్యత్ దెబ్బతింటుంది : కూనంనేని**



**హైదరాబాద్, (నినాదం):** భాజపా-భారత రాష్ట్ర సమితికి మధ్య అవగాహన ఒప్పందం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో భారాస ➤ 2వ పేజిలో..

## మెడికల్ కాలేజీలపై..
# విష ప్రచారం!


- జగన్‌ఒక్క కాలేజీని పూర్తి చేయలేదు
- కట్టని కాలేజీలపై వైసీపీకి ఎందుకంత హడావుడి?
- ప్రజలను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్



**అమరావతి, (నినాదం):** కొత్తగా నిర్మించే మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరమంటూ వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ ఆదివారం ఒక ప్రకటనలో ఖండిరచారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై వైసీపీ చేస్తున్నవి ➤ 5వ పేజిలో..

## అమరావతిపై
# దుష్ప్రచారం

**మంత్రి నారాయణ**



**అమరావతి, (నినాదం):** కొందరు ఏపీ గదుల్లో కూర్చొని అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ విమర్శించారు. రాజధాని పరిధిలోని నేలపాడులో గెజిటెడ్ అధికారుల ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై సీఆర్‌డీఏ ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇళ్ల నిర్మాణం, మౌలిక ➤ 2వ పేజిలో..

# కర్ణాటకలో లోకేశ్ పర్యటన

**ఏపీలో సంవిత్ పాఠశాల ప్రారంభించాలని వినతి**



**అమరావతి, (నినాదం):** కర్ణాటక రాష్ట్రం మండ్య జిల్లాలోని ప్రముఖ సామాజిక, ఆధ్యాత్మిక కేంద్రం ఆదిచుం చనగిరి మహాసంస్థాన మఠాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ సందర్శించారు. 1800 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ క్షేత్రంలోని శ్రీకాలభైరవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మఠం ద్వారా చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మఠం 72వ ➤ 2వ పేజిలో..

# నేను లాలూచీ పడను

దివీస్ యాజమాన్యం కోసం గత ప్రభుత్వం హయాంలో అలైన్ మెంట్ మార్చారు. ఇప్పుడు దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారాలంటే ఉత్తర భాగం మారాలి. ఉత్తర భాగం మారాలంటే ప్రభుత్వమే మారాలేమో" అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాట్ కామెంట్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ట్రిపుల్ ఆర్ భూనిర్వాసితులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. తనకు అన్యాయం జరిగినా ఊరుకున్నానని, ప్రజలకు జరిగితే ఎంత దూరమైనా వెళ్తానని చెప్పారు. అవసరమైతే ట్రిపుల్ ఆర్ రద్దయినా సరే భూనిర్వాసితులకు అన్యాయం జరగనివ్వనని భరోసానిచ్చారు. ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని స్తంబింపజేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రజలే తన బలం.. బలగమని, వారి కోసం ఎలాంటి పోరాటానికైనా, అవసరమైతే ఎంత త్యాగం చేయడానికైనా సిద్ధమన్నారు. అందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. తాను అధికార పార్టీ ఎమ్మెల్యేను.. అయినా సరే ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. "నేను లాలూచీపడి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి పదవి ఇస్తే చప్పుడు చేయకుండా కూర్చోను. నాకు మా ప్రాంత ప్రజలే ముఖ్యమని సీఎంకు చెబుతా. రాజగోపాల్‌రెడ్డి గట్టి వాడు కొట్లాడటానికి వెనుకాడరనే మీ నమ్మకాన్ని వమ్ము చేయను. భూమికి రైతుకు మధ్య భావోద్వేగ అనుబంధం ఉంటుంది.. అది విడదీయలేనిది. భూమి అంటే వ్యవసాయం ఒక్కటే కాదు అది ఒక స్టేటస్. ట్రిపుల్ ఆర్‌లో మునుగోడు నియోజకవర్గ ప్రజలే ఎక్కువ భూమిని కోల్పోతున్నారు. వీరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.. అవసరమైతే కేంద్ర మంత్రులను కలుస్తా. మీకు న్యాయం జరిగేంత వరకు శాసనసభ్యుడిగా మీతో పాటు కలిసి పోరాడుతా" అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సమావేశంలో నారాయణపురం మండలానికి చెందిన భూనిర్వాసితులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అవినీతిపై పారదర్శక విచారణ జరగాలి

ఎవరికి ఓటు వేస్తుందో చెప్పాలన్నారు. భాజపాని నమ్ముకుంటే భారత రాష్ట్ర సమితి భవిష్యత్తు దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం అవినీతిపై పారదర్శక విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి చేపట్టాలి ప్రభుత్వానికి సూచించారు. ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకొని, వారి కుటుంబాలను భాజపా చీల్చుతుందని సీపీఐ సీనియర్ నేత నారాయణ విమర్శించారు. "జమ్మూకశ్మీర్, తమిళనాడు, మహారాష్ట్రలోనూ కుటుంబాలను చీల్చింది. లిక్కర్ కేసు అంటూ కవితను జైలుకు పంపించారు. చివరకు కవిత సొంత పార్టీ పెట్టుకునే పరిస్థితి వచ్చింది. ఉపరాష్ట్రపతి ఎన్నికలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వలేదంటే భాజపా-భారత రాష్ట్ర సమితి మధ్య ఒప్పందం ఉన్నట్లేనని భావించాలి"అని అన్నారు.

## రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోంది

ఈ మేరకు నిర్వహించిన సన్నహాక సమావేశంలో మహేశ్‌గౌడ్ మాట్లాడారు. "కామారెడ్డి గడ్డమీద బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాం. హామీ ప్రకారం మూడు బిల్లులు చేసి కేంద్రానికి పంపించాం. ఈ రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోంది. బీసీల గురించి బండి సంజయ్, ధర్మపురి అర్వింద్ ఎందుకు మాట్లాడటం లేదు?అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా రావడంతో కవిత బయటపెట్టింది. ఇదే విషయం ఐదేళ్ల క్రితం చెప్పి ఉంటే కవితను ప్రజలు నమ్మేవారు"అని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిపై దుష్ప్రచారం

వసతుల కల్పనను వేగవంతం చేయాలని సూచించారు. "అమరావతి మునిగిపోయిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారు. రాజధాని నిర్మాణానికి మిగతా భూమిని భూసేకరణ ద్వారా తీసుకునేందుకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. భూసేకరణ కంటే భూసమీకరణ వల్ల రైతులకు ఎక్కువ లాభం. గెజిటెడ్ అధికారులకు 14 టవర్స్‌లో 1,440 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. టైప్-1లో 384 ఇళ్లు, టైప్-2లో 336 ఇళ్లు నిర్మిస్తున్నాం. గ్రూప్-డి అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నాం. డిసెంబర్ 31 లోగా అన్ని టవర్లు పూర్తి చేస్తాం. అమరావతిలో రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి నాటికి నిర్మాణం పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తాం. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం దాదాపు పూర్తయింది. ట్రంక్ రోడ్డు, లేఅవుట్ రోడ్లు, ఐకానిక్ టవర్ల పనులు జరుగుతున్నాయి" అని నారాయణ వివరించారు.

## కర్ణాటకలో లోకేశ్ పర్యటన

పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, యూనివర్సిటీని మంత్రి లోకేశ్ సందర్శించారు. సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నట్లు మఠం నిర్వాహకులు తెలిపారు. ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని నారా లోకేశ్ కోరగా.. పీఠాధిపతి జగద్గురు నిర్మలానందనాథ మహాస్వామీజీ అంగీకారం తెలిపారు.

## మోదీజీ ధైర్యం చూపించు

'ప్రధాని మంత్రి కాస్త ధైర్యం చూపించాలని మేము కోరుతున్నాం. యావద్దేశం మీకు బాసటగా నిలుస్తుంది. ఇండియా ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. మీరు అమెరికా నుంచి వచ్చే దిగుమతులపై 75 శాతం సుంకం విధించండి. దేశం ఇందుకు సిద్ధంగా ఉంది. మీరు సుంకం విధిస్తే చాలు. అప్పుడు ట్రంప్ దిగివస్తారో లేదో చూడండి' అని కేజ్రీవాల్ ఆదివారం నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. అమెరికా కాటన్ దిగుమతులపై 2025 డిసెంబర్ 31 వరకూ 11 శాతం ఎక్సైజ్ డ్యూటీని మినహాయిస్తూ మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేజ్రీవాల్ తప్పుపట్టారు. ఈ చర్యతో స్థానిక రైతులు ప్రతికూల పరిణామాలు ఎదుర్కొంటారని, అమెరికా రైతులు సంపన్నులు అవుతారని అన్నారు. అమెరికా కాటన్ ఇక్కడకు వస్తే ఇక్కడి రైతులకు మార్కెట్‌లో రూ.900 కంటే తక్కువ వస్తుందని, అమెరికాలో రైతుల సంపన్నులు అవుతారని, గుజరాత్ రైతులు పేదలుగా మారుతారని అన్నారు. అక్టోబర్-నవంబర్ పంట సీజన్‌లో సరైన రేటుకు రైతులు మార్కెట్లో తమ ఉత్పత్తులను అమ్ముకోలేరని అన్నారు. రుణభారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. కాటన్‌పై 100 శాతం టారిఫ్ విధించాలని, అప్పుడు ట్రంప్ దిగివస్తారని అన్నారు. ట్రంప్‌ను పిరికివాడని కూడా కేజ్రీవాల్ అభివర్ణించారు. అమెరికా కాటన్ దిగుమతులపై తిరిగి 11 శాతం డ్యూటీ విధించాలని డిమాండ్ చేసారు. దీనికి తోడు మన రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, రైతులకు ఆర్థిక సాయం అందించాలని అన్నారు. అమెరికా సుంకాల ప్రభావం వ్యవసాయ రంగంపైనే కాకుండా ఇండియాలోని డైమండ్ వర్కర్లపైన కూడా ఉంటుందన్నారు.

# మరోసారి భారత్‌పై పీటర్ నవారో విమర్శలు

ఆయిల్ కొనుగోలుతో వచ్చిన డబ్బుతో రష్యా యుద్ధ యంత్రాన్ని నడిపిస్తుందని పీటర్ నవారో ఆరోపించారు. 'భారత్ అధిక సుంకాలు అమెరికన్ ఉద్యోగాలను చంపుతోందని.. భారత్ లాభం కోసమే రష్యన్ చమురును కొనుగోలు చేస్తుంది. ఈ ఆదాయం రష్యాకు యుద్ధంలో బలాన్ని ఇస్తుంది. ఉక్రేనియన్లు, రష్యన్లు చనిపోతున్నారు. అమెరికన్ పన్ను చెల్లింపుదారులు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు. భారతదేశం సత్యాన్ని తట్టుకోలేక అబద్ధాలను వ్యాప్తి చేస్తోంది' భారతదేశం యొక్క అధిక దిగుమతి సుంకం (సుంకం) కారణంగా అమెరికన్ పరిశ్రమ భారీ నష్టాలను చవిచూస్తోందని కూడా నవారో ఆరోపించారు. పీటర్ నవారో పోస్ట్ కింద ఎక్స్ ఓ ఫ్యాక్ట్ చెక్‌ను జోడించి.. రష్యన్ చమురు కొనుగోలు చేయడం పూర్తిగా చట్టబద్ధమైందని.. దాని ఇంధన భద్రత కోసం అంటూ కామెంట్‌ని జోడించారు. ఎక్స్ ఫ్యాక్ట్‌చెక్ "భారతదేశం రష్యన్ చమురు దిగుమతులు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించవు" అని పేర్కొంది.

"భారతదేశం కొన్ని ఉత్పత్తులపై సుంకాలు ఉన్నప్పటికీ, భారతదేశంతో సేవలలో అమెరికాకు వాణిజ్య మిగులు ఉంది. అమెరికా ఇప్పటికీ రష్యా నుంచి యురేనియం వంటి కొన్ని వస్తువులను దిగుమతి చేసుకుంటోంది. ఈ పరిస్థితిలో భారత్‌ను విమర్శించడం ద్వంద్వ ప్రమాణాలను చూపుతుంది అని పేర్కొంది. ఆ తర్వాత ఎక్స్ యజమాని ఎలోన్ మస్క్‌పై సైతం నవారో విమర్శలు గుప్పించారు. 'వావ్! ఎలోన్ మస్క్ ప్రజల పోస్టలలోకి ప్రచారాన్ని అనుమతిస్తున్నారు. ఫ్యాక్ట్‌చెక్ అర్థం లేనిదని.. భారతదేశం లాభాపేక్ష కోసం మాత్రమే రష్యన్ చమురును కొనుగోలు చేస్తుందని.. యుద్ధానికి ముందు భారతదేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేయలేదన్నారు. ఉక్రేనియన్లను చంపడం ఆపండి.. అమెరికన్ ఉద్యోగాలను తొలగించడం ఆపండి అంటూ స్పందించారు. ఇదిలా ఉండగా.. భారత్‌పై అమెరికా ఇప్పటి వరకు 50శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దాంతో భారత్ ఎగుమతులపై 50శాతం కంటే ఎక్కువగా సుంకాలు ఉన్నాయి. బ్రెజిల్ కంటే అత్యధికం. సుంకం విధించిన కొన్ని గంటలకే.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని మోదీ యుద్ధంగా నవారో అభివర్ణించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యా సైనిక దురాక్రమణ బలపడుతోందని ఆరోపించారు. నవారో మరింత ఘాటుగా ఆరోపణలు చేస్తూ భారత్-క్రెమ్లిన్‌ను లాండ్రోమాట్ గా పిలుస్తూ.. భారతీయ ప్రజల ఖర్చుతో లాభపడుతున్న బ్రాహ్మణులు ఉన్నారుస అంటూ అడ్డగోలు వ్యాఖ్యలు చేశారు. భారత శుద్ధి కర్మాగారాలు చౌకైన రష్యన్ ముడి చమురును ప్రాసెస్ చేసి, అధిక ధరలకు ఇతర దేశాలకు అమ్ముతున్నాయని ఆయన పేర్కొన్నారు. రష్యా-చైనాతో ప్రధాని మోదీ సందేశం సుంకం వివాదం మధ్య, చైనాలోని టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. అక్కడ ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌లతో సమావేశమయ్యారు.

# ఏ నిర్ణయం తీసుకున్నా.. నేను సిద్ధం

విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో దేశ హితం కోసం ఓటు వేయాలని ఎంపీలకు ఆయన పిలుపునిచ్చారు. ఎంపీలు ఏ నిర్ణయం తీసుకున్నా .. దానిని స్వీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఈ ఎన్నికను కేవలం ఉప రాష్ట్రపతి ఎన్నికగా చూడొద్దని ఓటు హక్కు వినియోగించుకునే ఎంపీలకు ఆయన సూచించారు. ఇది దేశం కోసం జరిగే ఎన్నికగా భావించాలని వారికి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి వివరించారు. భారత్ ఆత్మ కోసం జరిగే ఎన్నికలుగా వీటిని భావించాలని.. అందరం కలిసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దామంటూ ఎంపీలకు ఆయన కీలక సూచన చేశారు. సెప్టెంబర్ 9వ తేదీ ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. అదే రోజు సాయంత్రం ఈ ఎన్నికల ఫలితాన్ని ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల్లో ఎలక్టోరల్ కాలేజీలోని 786 ఎంపీలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే గతంలో జరిగిన ఎన్నికల్లో ఉప రాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి జగదీప్ దన్‌ఖన్ ఎన్నికయ్యారు. కానీ ఆ పదవికి ఆయన అకస్మాత్తుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణాల వల్లే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు ఆయన వివరణ ఇచ్చారు. దన్‌ఖడ్ వివరణపై ప్రతిపక్షలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. మరేదో కారణంగానే దన్‌ఖడ్.. తన పదవికి రాజీనామా చేశారంటూ ఇండియా కూటమిలోని ప్రధాన భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఆరోపించారు. ఇక ఎన్డీయే భాగస్వామ్య పక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపిక చేసింది. అలాగే ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ప్రతిపక్ష పార్టీలు బరిలో నిలిపాయి. ఎన్నికల వేళ.. ఇప్పటికే పలు రాష్ట్రాల్లోని వివిధ పార్టీల ఎంపీలను కలిసి.. తనకు ఓటు వేయాలని జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి కోరిన సంగతి తెలిసిందే.

## జపాన్ ప్రధాని పదవికి షిగెరు ఇషిబా రాజీనామా

**జపాన్:**జపాన్ దేశ ప్రధాన మంత్రి పదవికి షిగెరు ఇషిబా రాజీనామా చేశారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ముఖ్యంగా జూలైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఇటీవల ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ఇషిబా తన పదవికి రాజీనామా చేశారు. గత ఏడాది ఫుమియో కిషిద రాజీనామా తర్వాత అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో షిగెరు ఇషిబా విజయం సాధించారు. అక్టోబర్‌లో జపాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ ఏడాది జూలైలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్ ఎగువసభలో అధికార సంకీర్ణ సర్కారు మెజారిటీని సాధించలేకపోయింది. అంతకుముందు దిగువ సభలోనూ మెజారిటీ కోల్పోయింది. దాంతో సొంత పార్టీ సభ్యుల నుంచి ప్రధానిపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికలు నిర్వహించాలా? వద్దా? అనే అంశంపై సెప్టెంబర్ 8న చర్చించి నిర్ణయం తీసుకునేందుకు లిబరల్ డెమోక్రటిక్ పార్టీ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మీడియా సమావేశం నిర్వహించిన ఇషిబా.. ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి ప్రత్యామ్నాయ నేతను ఎన్నుకునేందుకుగాను ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను మొదలు పెడుతున్నట్లు చెప్పారు.

# కొరియాపై ఘన విజయం

ఆసియా కప్ టైటిల్‌ను దక్కించుకుంది. తద్వారా ఎనిమిదేళ్ల తర్వాత ఈ మెగా టోర్నీలో విజేతగా నిలచింది భారత్. అంతేకాదు ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్ కప్ బెర్తును కైవసం చేసుకుంది హర్మన్‌ప్రీత్ సింగ్ బృందం. బిహార్‌లోని రాజ్‌గిర్ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు ఓ రేంజ్‌లో విరుచుకుపడింది. లీగ్ దశ నుంచి తిరుగులేని ఆధిపత్యంతో టైటిల్ కొల్లగొట్టింది. సూపర్ 4లో చైనాపై 7-0తో గెలుపొందిన హర్మన్‌ప్రీత్ సింగ్ సేన ఫైనల్లో దక్షిణ కొరియాకు చుక్కలు చూపించింది. ఆరంభం నుంచి దూకుడుగా ఆడి 4-1తో కొరియాను మట్టికరిపించింది. ఇంతకుముందు 2003, 2007, 2017లో ఆసియా కప్‌ను తన్నుకుపోయింది టీమిండియా. తొలి అర్ధ భాగంలో గోల్ ప్రయత్నాలను అడ్డుకున్నారు. అయితే.. రెండో అర్ధ భాగంలో సుఖ్‌జీత్ సింగ్ తొలి గోల్ అందించాడు. అనంతరం దిల్‌ప్రీత్ సింగ్ ఆధిక్యాన్ని 2-0కు పెంచాడు. అతడే కాసేపటికే మరో గోల్‌తో భారత్ విజయం ఖాయమైంది. అనంతరం పెనాల్టీ కార్నర్‌ను అమిత్ రోహిదాస్ గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత లభించిన పీసీని కొరియా సద్వినియోగం చేసుకొని ఖాతా తెరిచింది. అప్పటికే భారత్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. చివరి వరకూ మరో గోల్ చేసేందుకు పోరాడారు. కానీ, భారత డిఫెండర్లు వాళ్ల ఎత్తుల్ని చిత్తు చేశారు.

# తెలంగాణ హోం మంత్రి గాఢ నిద్రలో ఉన్నారా..?

### సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన ఆర్ఎస్పీ

**హైదరాబాద్, (నినాదం):**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి నిప్పులు చెరిగారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్యాక్టరీని ముంబై పోలీసులు సీజ్ చేసిన ఘటనపై ఆర్ఎస్పీ స్పందించారు. తెలంగాణ సీఎం, హోంమంత్రి గాఢ నిద్రలో ఉన్నారా? అవును ఆయన నిజంగానే గాఢ నిద్రలో ఉన్నారని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. హైదరాబాద్ చర్లపల్లిలో మహారాష్ట్ర పోలీసులు నెలరోజులు నిఘా పెట్టి, రూ. 12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న సీక్రెట్ ఫ్యాక్టరీ గుట్టురట్టు చేసేదాక, తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పోలీసులకు తెలవదంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా తయారైందో ఊహించుకోవచ్చు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్ మాఫియాలో మీ కాంగ్రెస్ నాయకుల హస్తం ఉండకపోతే ఇన్ని రోజులు ఈ దందా నిరంతరాయంగా ఎట్ల జరుగుతది? ఇట్లాంటి దేశ, అంతర్జాతీయంగా డ్రగ్స్ సరఫరా జరుగుతుంటే, మీరేమో ప్రతిపక్ష



నాయకుల మీద ఫేక్ కేసులు పెట్టే పనిలో ఉన్నారు? నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణ మరో పంజాబ్‌గా మారకముందే, రాజీనామా చేసి పదవి నుండి తప్పుకోండి అని రేవంత్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.

## తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**హైదరాబాద్, (నినాదం) :** తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది. మంత్రులకు పాలన చేతకాక పోలీసులను ముందుపెడున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ప్రజలనుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా.. కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు. అర్థం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం. ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో మాపార్టీ సీనియర్ నాయకున్ని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గిండ్రు. చట్టవిరుద్దంగా పోలీసులు నడుచుకోవద్దని హితవు పలికారు. ఇలాంటి ఉద్యమాలు కేవలం కార్యకర్తలను విడిపించుకోవడం కోసమే కాదు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీల్లో మీరు చేస్తున్న మోసాలు ఒకటొకటిగా ఎండగడతామన్నారు. కేసులు మాకు కొత్త కావు.. ప్రజా ఉద్యమాలు మొదలైతే.. పోలీసులు కూడా మిమ్మల్ని కాపాడలేరన్నారు. ప్రజల అండ ఉన్నంతవరకు ఇటువంటి కేసులు భయపెట్టలేవని పేర్కొన్నారు. సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలకు మరోమారు చెబుతున్న.. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పొద్దు. పోలీస్ అధికారులను చట్ట ప్రకారం పని చేసేటట్టు చూసుకోవాలన్నారు. ఒకపక్క గంజాయి మూకలతో సమాజం తప్పుదోవ పడుతుంది. ముందు వాటిపై దృష్టి పెట్టండి. ఈ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధ యూరియా ఇవ్వడంపై పెడితే బాగుంటుందన్నారు.

## నాగార్జునసాగర్ జలాశయం 14 గేట్లను ఎత్తి నీటి విడుదల

**నాగార్జునసాగర్:**నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ భాగం నుంచి వచ్చిన వరద ప్రవాహంతో జలాశయం నిండుకుండను తలపిస్తుంది. ఈ సందర్భంగా అధికారులు 14 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 589.80 అడుగుల వరకు నీరు నిల్వ ఉంది. జలాశయం నీటినిల్వ 312.04 టీఎంసీలకు ప్రస్తుతం 311.44 టీఎంసీల నీరు నిల్వ ఉంది. సాగర్‌కు 1,67,702 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే



స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ కుడి కాల్వకు 9,500 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 8,454 క్యూసెక్కులు, పవర్ హౌస్‌కు 32, 967 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్ కీలక సమావేశం

ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో ఎమ్మెల్యేలు విడివిడిగా భేటీ అయ్యినట్లు తెలుస్తోంది. అయితే.. స్పీకర్ నోటీసులకు ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వగా.. మిగతా వారు కూడా వివరణ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో గొడవలు, నేతల మధ్య విభేదాలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నియోజకవర్గ నేతల మధ్య విభేదాల పరిష్కారం భాధ్యతను పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు అప్పగిస్తానని సీఎం రేవంత్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

## మూసీ పునరుజ్జీవన పథకంలో కీలక అడుగు

హైదరాబాద్ తాగు నీటి అవసరాలకు వినియోగించనున్నారు. ఆ మార్గ మధ్యలోని 7 చెరువులను సైతం నింపుతారు. డిసెంబర్ 2027 నాటికి హైదరాబాద్ తాగు నీటి అవసరాలు తీర్చేందుకు, ప్రతి రోజూ నల్లా నీటిని సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టును ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. ఇందులో ప్రభుత్వం 40 శాతం పెట్టుబడి వాటా పెడుతుండగా.. 60 శాతం నిధులను కాంట్రాక్ట్ కంపెనీ సమకూర్చనుంది.

## ములుగులో మున్సిపల్ కార్మికుడి ఆత్మహత్య

దుస్థితిని తెచ్చినందుకు ముఖ్యమంత్రి, మంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ములుగు నియోజకవర్గంలో జరిగిన ఈ దారుణ ఘటనకు మంత్రి సీతక్కతోపాటు..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే పూర్తి బాధ్యులు అని కేటీఆర్ తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, నెలల తరబడి పెండింగ్ పెడితే పేద కార్మికులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి, మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి వెంటనే 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు.. అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు. లేకపోతే బీఆర్ఎస్ పక్షాన బాధితుని కుటుంబంతోపాటు, జీతాలు అందని కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## గురుకులాలంటే ఎందుకంత చిన్నచూపు

సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నేనే ఇకనుంచి గురుకులాలను పర్యవేక్షిస్తానని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని విమర్శించారు. కల్తీ ఆహారం పెడితే జైలుకే అని ఇచ్చిన ప్రకటనలు గాలి మాటలయ్యాయయని అన్నారు. కేసీఆర్ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిస్తే రేవంత్ రెడ్డి పాలనలో నరక కూపాలుగా మారాయని హరీశ్‌రావు విమర్శించారు. నాడు 294గా ఉన్న గురుకులాల సంఖ్యను 1024 కి పెంచిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. గురుకులాల్లో లక్ష 90 వేలుగా ఉన్న విద్యార్థుల సంఖ్యను ఆరున్నర లక్షలకు పెంచి నాణ్యమైన విద్యను కేసీఆర్ అందించారని తెలిపారు. విద్యపై చేసే వ్యయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌గా భావించిన కేసీఆర్ గురుకులాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతి అధఃపాతాళానికి దిగజారిందని అన్నారు. ఇది మీ అసమర్థత పాలనకు మరో నిదర్శనమని పేర్కొన్నారు. గురుకులాలంటే ఎందుకు మీకు అంత చిన్న చూపు అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి గాడిదప్పిన గురుకుల విద్యా వ్యవస్థపై శ్రద్ధ వహించమని సూచించారు. తక్షణమే గురుకులాల సమస్యలను పరిష్కరించాలన్నారు. 2500 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెండింగ్ జీతాలను చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడి..

ప్రయోగించింది. యుద్ధం మొదలు ఈ స్థాయిలో గగనతల దాడులు చేపట్టడం ఇదే మొదటిసారి. అంతేగాక తొలిసారి ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ ప్రతినిధి యూరీ ఇన్హాత్ ఈ దాడులను ధ్రువీకరించారు. ప్రత్యర్థి దేశం 13 క్షిపణులను ప్రయోగించిందన్నారు. 747 డ్రోన్‌లు, నాలుగు క్షిపణులను నేలకూల్చినట్లు తెలిపారు. 54 డ్రోన్‌లు, తొమ్మిది క్షిపణులు కీవ్ సహా దేశవ్యాప్తంగా 37 ప్రాంతాలను తాకినట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఒక చిన్నారి సహా ముగ్గురు మృతిచెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. రష్యా దాడుల్లో కీవ్‌లోని మంత్రుల భవనం పాక్షికంగా ధ్వంసమైంది. అందులో ఉక్రెయిన్ మంత్రుల నివాసాలు, కార్యాలయాలు ఉన్నాయి. శత్రుదేశం దాడిలో తొలిసారి ఓ ప్రభుత్వ భవనం దెబ్బతిన్నట్లు ఉక్రెయిన్ ప్రధాని యూలియా స్విరెదెన్కో తెలిపారు. 'భవనాన్ని పునర్నిర్మించుకోవచ్చు కానీ ప్రాణాలను తిరిగి తీసుకురాలేం కదా' అని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించాలని స్విరెదెన్కో పిలుపునిచ్చారు. అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. రాజకీయ సంకల్పంతో క్రెమ్లిన్ దుశ్చర్యలను అడ్డుకోవచ్చన్నారు. మరోవైపు కీవ్ సైతం రష్యాకు చెందిన ద్రుజ్బా చమురు పైప్‌లైన్‌పై ప్రతీకార దాడులు చేసింది.

# నగరం జలమయం

ఇద్దరు డ్రైవర్లు అజాగ్రత్తగా నడపడంతో రైల్వే అండర్ బ్రిడ్జి కింద నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న మిల్స్ కాలనీ పోలీసులు ఉస్మాన్, నరేష్, సాయి కృష్ణ హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. రెండు ఆర్టీసీ బస్సుల్లో సుమారు 60 మంది ప్రయాణికులను స్థానికుల సహాయంతో సురక్షితంగా రక్షించారు. చిన్నారులను, వృద్ధులను భుజాల మీద ఎత్తుకొని బయటికి తీసుకొచ్చారు. ఈ ఘటనలో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఉస్మాన్ కాలుకు గాయమై తీవ్రంగా రక్త స్రావం కావడంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు హెడ్ కానిస్టేబుల్ కాలుకు ఆరు కుట్లు వేశారు. ఆదివారం ఉదయం కురిసిన ఎడతెరిపిలేని వర్షం కారణంగా వరంగల్‌లోని రైల్వే అండర్‌బ్రిడ్జి కిందకి భారీగా వరద నీరు చేరింది. అయితే, డ్రైవర్ల అత్యుత్సాహంతో రెండు ఆర్టీసీ బస్సులు వరద నీటిలోకి ప్రవేశించాయి. దీంతో, ఇంజిన్లు ఆగిపోయి బస్సులు అక్కడే నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న మిల్స్ కాలనీ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో బస్సుల్లో ఉన్న ప్రయాణికులను బయటకు తీసుకువచ్చారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇంతేజార్ గంజ్ సీఐ షుకూర్ పోలీస్ సిబ్బందితో నీటిలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సులను యంత్రాల సహాయంతో బయటకు తీసుకువచ్చారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, రైల్వే అండర్‌బ్రిడ్జి కింద రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను మళ్లించారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైల్వే అండర్‌బ్రిడ్జి వద్దే కాకుండా, శివనగర్‌తో సహా పలు లోతట్టు ప్రాంతాలు కూడా జలమయమయ్యాయి. రోడ్లపై వరద నీరు మోకాళ్ళ లోతులో ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై ఉన్న గుంతలు నీటితో నిండిపోవడంతో అవి కనిపించక, ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాలపాలయ్యారు. ఈ పరిణామాలు నగరంలో డ్రైనేజీ వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో మరోసారి చాటిచెప్పాయి. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.



IN THE COURT OF HON'BLE V DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT:AT: L.B.NAGAR.
I.A.No. 7 OF 2025
In
O.S.No. 792 OF 2018.
BETWEEN:
D.SHIVA KUMAR\ ... PLAINTIFF
AND
SMT.K.MANEMMA AND OTHERS ... DEFENDANTS
SERVICE OF SHOW CAUSE NOTICES UNDER ORDER V RULE 20 OF CPC
To,
1.GundaChandrakanth,S/o.Late.Gunda Raghava Rao, Aged 46 years, Occ: Private Service,
2.Gunda Srikanth, S/o.Late.Gunda Raghava Rao,Aged 44 years, Occ: Private Service and
3.Gunda Vikranth, S/o.Late.Gunda Raghava Rao,Aged 39 years, Occ: Private Service,
(All are R/o. H.No.6-3-164/2, Adarsh Nagar, Aram Ghar Cross Roads, Shivarampalli, Ranga Reddy District - 500052.)
(Proposed Defendants.No.23, 24 & 25)
Please take notice that, the named Petitioner/Plaintiff, D. SHIVA KUMAR has made an application to this Court, Under Order UNDER ORDER XXII RULE 4 R/W Sec.151 of C.P.C, to bring you has Lr's of Defendant.No.5, Late.Gunda Raghava Rao.YOU are hereby wanted to appear in this court in person or through advocate duly instructed on the 10.09.2025, at 10-30 a.m. to show Cause against the Application failing which the said Application will be heard and determines Ex-Parte.
(By Order of Hon'ble Court)
Sd/-
P.KRISHNA MOHAN,
Advocate,H.No.13-3-133/1 to 41, Flat.No.101, 2nd Floor, Gagotri Apartments, Vikasnagar, Meesava Road Dilsuknagar Nagar, Hyderabad-500060,TS.M: 9010051799.
E.Mail:krishnamohan.adv@gmail.com

# వరద కాలువ సమస్యకు పరిష్కారం దొరికేనా..?

మున్సిపల్ అధికారుల మాటలు నీటి మూట లేనా..?
వరద కాలువపై శ్వేత పత్రం విడుదల చేయాలి
అంబేద్కర్ కాలనీనీ సందర్శించిన బిజెపి నేతలు
సమస్య పరిష్కరించే వరకు మా పోరాటం ఆగదు
బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు డిమాండ్



జమ్మికుంట, సెప్టెంబర్ 7 (నినాదం) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ తోపాటు అంబేద్కర్ కాలనీ ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని ఎన్నో ఏళ్లుగా వరద కాలువ నిర్మాణం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్యను పరిష్కరించడం లేదని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు అన్నారు. వరద కాలువ సమస్య పరిష్కారం కోసం బిజెపి నేత తూడి రవిచంద్ర రెడ్డి ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మున్సిపల్ అధికారులు ఇచ్చిన హామీని విస్మరిస్తూ సమస్యను పరిష్కరించడం లేదని బిజెపి నేతలు అన్నారు. ఆదివారంపట్టణంలోని అంబేద్కర్ కాలనీని బిజెపి నేతలు సందర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ అధికారులు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డ్ లోని అంబేద్కర్ కాలనీ మురుగు కాలువ నిర్మాణం కోసం ఆదివారం కురిసిన చిన్న వర్షానికే వరద ప్రవాహం పెరిగిందని మున్సిపల్ సిబ్బందికి అధికారులకు ఇంటి పన్నులు నల్ల పన్నుల మీద శ్రద్ధ అభివృద్ధి మీద లేదని వారు తెలిపారు. ముక్కు పిండి బకాయిలను వసూలు చేస్తున్న అధికారులు ప్రజల సమస్యను మాత్రం పట్టించుకోవడంలేదని వారు పేర్కొన్నారు. ప్రజల వద్ద వసూలు చేసిన పన్నులతో అభివృద్ధి చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మున్సిపల్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్న జమ్మికుంట అభివృద్ధి విషయంలో మాత్రం అట్టడుగు స్థానానికి పడిపోయిందని పన్నుల వసూళ్లలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై పెడితే బాగుంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మూడు కోట్ల రూపాయలు స్పెషల్ గ్రాంట్ నిధులు వచ్చినప్పటికీ ఎందుకు వరద ముంపు ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయడం లేదని బిజెపి నాయకులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. మూడు కోట్ల రూపాయల నుండి ఏ ఏ పనులకి ఎంత ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలని, ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది, గత మూడు నెలలుగా భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో వివిధ నిరసన కార్యక్రమాలు చేసి, వినతి పత్రాలు ఇచ్చినా కనీసం మున్సిపల్ అధికారులలో చలనం లేదని ఎద్దేవ చేశారు, ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు తక్షణమే అభివృద్ధి కార్యక్రమాలపై చర్యలు తీసుకోవాలని బిజెపీ పార్టీ డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో స్థానిక ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాస కోటి గణేష్, బచ్చు శివన్న, గిరవేన విజేందర్, ఉడుగుల మహేందర్, వేముల జగన్, ఎగ్గని చందు, ఆకుల పోషయ్య, మ్యాదరి శంకర్, సిరియాల విజయ్, అంబేద్కర్ కాలనీ ప్రజలు కనుమల లక్ష్మి, సులోచన, అశ్విని, భోగం లక్ష్మి, ఓదేన్న, శోభ, విమల, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

ProYuga Advanced Technologies Limited
CIN: U74999TS2017PLC176097
రిజిస్టర్డ్ ఆఫీస్ : ప్లాట్ నెం. 30, బ్రిగేడ్ టవర్స్, ఈస్ట్ వింగ్, గ్రౌండ్ ఫ్లోర్, నానక్‌రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, కె.వి. రంగారెడ్డి, శేరిలింగంపల్లి, తెలంగాణ-500032, ఇండియా, టెలి: 8008767676,
Email ID: company@proyuga.tech Website: https://proyuga.tech/

నోటీసు

ప్రోయుగ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ లిమిటెడ్ సభ్యుల 8వ వార్షిక సాధారణ సమావేశం ("AGM")ను సోమవారం, 29 సెప్టెంబర్, 2025 ఉదయం 10:00 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ (VC)/ఇతర ఆడియో విజువల్ మాధ్యమాల (OAVM) ద్వారా నిర్వహించబడుతోంది. AGM నోటీసులో వివరించబడిన క్రింది వ్యాపారాలను చర్చించి, నిర్ణయించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. AGM సంస్థ ద్వారా శనివారం, సెప్టెంబర్ 06, 2025న ఎలక్ట్రానిక్ మాధ్యమంలో పంపించబడింది:

సాధారణ వ్యాపారం:

1. 31 మార్చి, 2025 న ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభనష్టపు ప్రకటన, క్యాష్ ఫ్లో స్టేట్‌మెంట్, ఆ సమయానికి బ్యాలెన్స్ షీట్లు మరియు అన్నీ అనుబంధాలు, షెడ్యూల్స్ మరియు నోట్స్‌లతో పాటు స్వతంత్ర ఆడిటర్స్ రిపోర్ట్ మరియు డైరెక్టర్ రిపోర్ట్‌ను పరిగణించి, ఆమోదించడం.
2. శ్రీ మంచుకంటి సాయి తేజ (DIN: 07596317), డైరెక్టర్ (నాన్-ఎగ్జిక్యూటివ్) రోటేషన్ ద్వారా పదవీ విరమణ పొందడం మరియు అర్హత కలిగిన వారు, తిరిగి నియామకానికి తమ ఇష్టాన్ని వ్యక్తం చేయడం.
3. మెస్సర్స్ ఆర్ వి కె ఎస్ అండ్ అసోసియేట్స్ (FRN: 008572S), చార్టర్డ్ అకౌంటెంట్స్, హైదరాబాదు ను సంస్థ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు గా తిరిగి నియమించడం.

కోవిడ్-19 మహమ్మారి మరియు సామాజిక దూరాన్ని పాటించే దృష్టిలో ఉంచుకుని, పర్యావరణ మంత్రిత్వ శాఖ ("MCA") సభ్యుల భౌతిక ఉనికి లేకుండా VC/OAVM ద్వారా AGM అనుమతించింది. కంపెనీస్ యాక్ట్, 2013, మరియు జనరల్ సర్క్యులర్స్ 8 ఏప్రిల్ 2020, 13 ఏప్రిల్ 2020, 5 మే 2020, 13 జనవరి 2021, 8 డిసెంబర్ 2021, 14 డిసెంబర్ 2021, 5 మే 2023, 25 సెప్టెంబర్ 2023 మరియు 19 సెప్టెంబర్ 2024 కు అనుగుణంగా AGM నోటీసులో వ్యాపారాలను VC/OAVM చర్చకు అనుమతించబడింది.

పైన తెలిపిన ఆయా సర్క్యులర్స్ ప్రకారం, AGM వార్షిక నివేదిక 2024-25 యొక్క భౌతిక కాపీలను పంపించడం తప్పనిసరి నోటీసు. AGM నోటీసుతో పాటు వార్షిక నివేదిక 2024-25 ను ఆన్‌లైన్ ద్వారా పంపినందున, ఆ ఇమెయిల్స్ ఐడీలను RTA/డిపాజిటరీ పార్టిసిపెంట్(లు) వద్ద నమోదు చేసారు సభ్యులకు పంపించారు. కటాఫ్ తేది శుక్రవారం, ఆగస్టు 29, 2025. AGM దానితో పాటు వార్షిక నివేదిక 2024-25 సంస్థ యొక్క వెబ్‌సైట్ http://info.proyuga.tech/AGMNotice AndAnnualReport మరియు www.e-voting.nsdl.com లో నోటీసు అప్‌లోడ్ చేయడమైనది.

కంపెనీస్ యాక్ట్, 2013 సెక్షన్ 108 మరియు కంపెనీస్ (మెనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 రూల్ 20 ప్రకారం, రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని అందించేందుకు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) ను నియమించడం జరిగింది. సభ్యులు ఎలక్ట్రానిక్ రూపంలో తమ ఓటు హక్కును ఉపయోగించవచ్చు.

రిమోట్ ఇ-ఓటింగ్ కాలం శుక్రవారం, సెప్టెంబర్ 26, 2025 ఉదయం 09:00 (IST) ప్రారంభం అయ్యి ఆదివారం, సెప్టెంబర్ 28, 2025 సాయంత్రం 5:00 (IST) ముగియనుంది. తరువాత (IST) చీణుూ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం నిలిపివేయబడుతుంది. ఓటింగ్ స్క్రూటినైజర్‌గా మెస్సర్స్ కె. భాస్కర్ & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ చార్టర్డ్ అకౌంటెంట్స్, నామినేట్ చేయబడ్డారు. కట్-ఆఫ్ తేది సోమవారం, సెప్టెంబర్ 22, 2025 న అమలులో ఉన్న NSDL నుండి లభించిన లిస్టులో ఉన్న సభ్యులే రిమోట్ ఇ-ఓటింగ్ లేదా AGM లో ఇ-ఓటింగ్ ఉపయోగించుకునే అర్హత కలిగివుంటారు. AGM ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు AGM లో పాల్గొనవచ్చు, కానీ మళ్లీ ఓటు వేసే హక్కు ఉండదు. AGM నోటీసు పంపిన తేదీ తర్వాత సభ్యత్వం పొందిన వారు మరియు కట్-ఆఫ్ తేదీన షేర్లు కలిగిన వారు, నోటీసులో వివరించిన విధంగా లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ లను పొందవచ్చు. VC/OAVM ద్వారా సమావేశంలో పాల్గొన్న సభ్యులు మాత్రమే, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని వారు మరియు ఇతరంగా ఓటింగ్ నిరోధించబడని వారు AGM సమయంలో ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయవచ్చు.

రిమోట్ ఇ-ఓటింగ్, AGM సమయంలో ఇ-ఓటింగ్, VC/OAVM ద్వారా సమావేశంలో పాల్గొనడం విషయాల్లో సూచించిన విధానాలను AGM నోటీసులో సూచించబడినట్టు పాటించాల్సిందిగా అభ్యర్థన. సభ్యులు తమ ఇమెయిల్ ఐడిలను నమోదు చేయకపోయిన లేదా అప్డేట్ చేయని వారు తమ సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్ లతో నమోదు/అప్డేట్ చేయించుకోవాలి. AGM & ఇ-ఓటింగ్ కు సంబంధించిన సందేహాలు ఉన్నట్లయితే www.evoting.nsdl.com లో షేర్ హోల్డర్స్ (FAQs) మరియు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ చూడగలరు లేదా 022-4886 7000 నంబరుకు కాల్ చేయగలరు లేదా evoting@nsdl.com లో శ్రీ స్వప్నీల్ కు ఈమెయిల్ పంపగలరు. రిమోట్ ఇ-ఓటింగ్ మరియు AGM లో ఇ-ఓటింగ్ యొక్క సమగ్ర ఫలితం AGM ముగిసిన 48 గంటల లోపల https://proyuga.tech/ వెబ్‌సైట్ లో ప్రకటించబడుతుంది.

ఈ వార్తాపత్రిక సమాచారం కంపెనీ వెబ్‌సైట్ https://proyuga.tech/లో కూడా అందుబాటులో ఉంటుంది.

ప్రోయుగ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ లిమిటెడ్ తరఫున మరియు కొరకు
(సం/-)
వాసవి లత గారపాటి
కంపెనీ సెక్రటరీ & కంప్లైయన్స్ ఆఫీసర్
Mem. No.: A65841
తేది: సెప్టెంబర్ 06, 2025
ప్రదేశం: హైదరాబాద్

# అక్రమ మద్యం విక్రయంపై సమరశంఖం పూరించిన నారీమణులు



వికారాబాద్, సెప్టెంబర్ 7(నినాదం) : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 10, 11, వార్డుల్లో గిరిగిట్ పల్లి లో అక్రమంగా మద్యం విక్రయించడంపై మహిళలు సమర శంఖం పూరించారు. వారికీ అండగా పురుషులు కూడా నిలబడ్డారు. ఈ నేపథ్యంలో వార్డులోని వారందరు మద్యపానం నిషేధం విధించారు. ఈ వార్డుల్లో అక్రమంగా మద్యం విక్రయించడం నిషేధమని ఈ నిర్ణయాన్ని ఉల్లగించిన వారికి ఐదు లక్షల రూపాయల జరిమాన విదించనున్నట్లు ప్రకటించారు. సమయపాలన లేకుండా మద్యం 24 గంటలు అందుబాటులో లభించడంతో కొందరు అదే పనిగా మద్యం సేవిస్తూ కుటుంభాలను పట్టించుకోవడం లేదని సంసారాలు నాశన మవుతున్నాయని పలువురు మహిళల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆవేశంతో ఊగిపోతూ మద్యం నిలువలను తీసుకువచ్చి అందరి సమక్షంలో ధ్వంసం చేశారు. ఎట్టి పరిస్థితిలో మద్యం విక్రయంచకూడదని పదే పదే హెచ్చరించారు. ఇదిలా ఉండగా జిల్లా వ్యాప్తంగా కూడా అక్రమంగా మద్యం విక్రయించడంపై సర్వాత్ర ఆందోళన వ్యక్తమవుతోంది. కిరాణం దుకాణలల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్న తీరు కొనసాగుతోందని సంబంధిత అధికారులు చోధ్యం చూస్తున్నారని పరిశీలకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా లోని ఏ ఒక్క మండలం ఇందుకు తీసిపోలేదని భావిస్తున్నారు. గ్రామాల్లో మద్యం అందుబాటులో ఉండటంతో మోతాదుకు మించి సమయపాలన లేకుండా కొందరు మద్యం సేవించి ఇళ్ళు వాకిలిని, పిల్లపాపలను గాలికి వదిలేస్తున్న వారి సంఖ్య నానాటికి పెరుగుతోందని ఈ పరిణామం ఏ విపత్తుకు దారితీస్తుందో నని ఆయా గ్రామాలనుండి వినిపిస్తున్న మాట. ఎట్టకేలకు గిరిగిట్ పల్లి మహిళలు, సామాజిక దృక్పధం ఉన్న వారు ముందుకు వచ్చి బెల్టు షాపుల భరతం పట్టడం విశేషం, ఇదే స్ఫూర్తి అక్రమంగా మద్యం విక్రయించే గ్రామాల్లో కూడా రావాల్సిన అవసరం ఉన్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

# ప్రముఖులకుభాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సన్మానం




అల్వాల్, సెప్టెంబర్7 (నినాదం) : భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ అల్వా ల్ వారిచే సామాజిక సేవలను అందిం చే వారిని అల్వాల్ పాత్రికేయులను సన్మానించారు. కొత్త చెరువులో నిమజ్జనం కోసం బయలుదేరిన గణపతి నాథులను సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జు న గౌడ్, కార్తీక్ గౌడ్, అజయ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రాజిరెడ్డి, ఉదయ్, శ్రీనివాస, కర్ణ శ్రీ, తదితరులు పాల్గొన్నారు



# బ్రెయిన్ స్ట్రోక్‌తో యువకుడి అకాల మరణం

భీమాదేవరపల్లి సెప్టెంబర్7 (నినాదం) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో ఆదివారం ఉదయం మరణించాడు. ఆయన మృతి పట్ల స్పందించిన కొత్తపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు కొట్టే కృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షుడు కొంగల రామ్ చంద్రారెడ్డి సంఘా సభ్యుల ఆధ్వర్యంలో రూ. 20,000 అందజేశారు.

# వినాయక నిమజ్జనంలో విషాదం



మల్లాపూర్, సెప్టెంబర్ 7 (నినాదం) : రాష్ట్ర వ్యాప్తంగా వినాయక నిమజ్జనం వేడుక ఘనంగా సాగుతుంది. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న ఆ గణపతిని కోలాహలంగా గంగమ్మ ఒడికి చేరుస్తున్నారు భక్తులు. అయితే కొన్ని చోట్ల మాత్రం విషాద ఘటనలు జరుగుతున్నాయి. అలాంటి ఘటన మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముత్యంపేట గ్రామానికి చెందిన అరవింద్ వినాయక నిమజ్జనం లో టపాకా యలు కాల్చుతుండగా కొన్ని టపాకాయలు పేలక పోవడంతో టపాకాయల దగ్గరికి వెళ్ళడం తో ఒక్కసారిగా టపాకాయలు పేలడంతో యువకుడు అరవింద్ తీవ్రంగా గాయపడ్డాడు. మొహం భాగం దెబ్బతినడంతో రక్తపుమడుగులో కుప్పకూలిపోయాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

# టీ హొటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే






వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్7 (నినాదం) : వనపర్తి జిల్లా కేంద్రంలోని గోపాల్ పేట రోడ్డు ఎస్టీ తామస్ స్కూల్ ఎదురుగా భరత్ బెల్లం టీ హొటల్ ను లోకేష్ నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హొటల్ ను ప్రారంభించారు. రుచికరమైన టీని కస్టమర్లకు అందించి మంచి పేరుతో పాటు ఉపాధి పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కీచారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు కృష్ణ, పాకనాటి కృష్ణ, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మాజీ కౌన్సిలర్ బాపనపల్లి వెంకటేష్, కృష్ణబాబు, ఎల్ఐసి కృష్ణ యాదవ్, పరశురాం, శరవంద, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మేయర్ వై.సునీల్ రావు



కరీంనగర్, సెప్టెంబర్ 7(నినాదం) : కరీంనగర్ నగరంలోని భగత్ నగర్, గోదాంగడ్డ ప్రాంతంలో జైబూన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మరియు ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జైబూన్ యూత్ క్లబ్ సభ్యులు హమీద్, అబ్దుల్ సువాన్, తాహెర్, అయాన్, అజ్జు, అక్తర్, సమీర్ అలాగే ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు వసీంఅక్రమ్, ఇమ్రాన్, అస్లాం, ఉస్మాన్, షేక్ ఇర్ఫాన్, షేక్ జిలాని, సాజిద్, సలీం, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ



జగిత్యాల ప్రతినిధి నినాదం : జగిత్యాల జిల్లా ఆవోపా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో నివాళ్లు అర్పించినారు. జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ప్రతి ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ఆదివారం డా!!బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి శ్రీ. రాజేశుని శ్రీనివాస్, జగిత్యాల పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ గారు దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాలవల్ల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ అంబేద్కర్ గారి స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాలకు, అనాథలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ గ ఆనాటి కాలంలో మహర్ కులంలో జన్మించిన వారిని అంటరానివారిగా ఎన్నో అవమానాలకు గురయ్యారు. తన కులంలో పుట్టిన ఎవరు చదువుకోలేదు. కానీ తండ్రి బ్రిటీష్ ఆర్మీలో పని చేస్తూ చదువు విలువ తెలుసుకొని కుమారుడి చదువుకు ప్రోత్సహించారు. కానీ పాఠశాలలో అవమానాలు ఎదురుకొన్నారు. బరోడా మహారాజ్ గారి ఆర్థిక సహాయంతో లండన్ వెళ్లి న్యాయ శాస్త్రంలో పట్టా పొందిన ఆయన బడుగు బలహీన, మైనార్టీ హక్కుల రక్షణ కోసం జీవితం దారపోశారు. రాజ్యాంగం రచన కమిటీ సభ్యులుగా వారి కృషి అనిర్వచనీయం. జగిత్యాల వాసవి వివాహ వేదిక ద్వారా 404 ఉచిత వివాహాలను కుదిరించటం, రక్త దానం, ఇతర సేవ కార్యక్రమలు చేపడుతున్నామని తెలిపారు. రాజేశుని గుట్ట జగిత్యాల దగ్గర అనాథ శరణలయం నిర్వహిస్తున్నామని వారి మంచి చెడులతో పాటు, సభ్యుల సహకారంతో మరణానంతరం అంతిమ సంస్కారాలు చేపడుతున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో శ్రీనివాస్ సేవలకు గాను 2012 లో స్టేట్ పోలీస్ సేవా పథకం, 2019.. స్టేట్ పోలీస్ ఉత్తమ సేవా పథకం, 2025... ఇండియన్ పోలీస్ మెడల్‌ల వరించాయని కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేనేని రవీందర్ రావు మనం జిల్లా స్టాఫర్, కాయితి శ్రీని వాస్, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, గంప రాజేందర్,బొల్లం ప్రభాకర్, దాసరి లచ్చయ్య, పల్లె రవి, దాసండ్ల కమలాకర్, జవ్వాజి శంకర్, నల్ల సురేష్, కూర్మాచలం ఉమామహేష్, మల్లేపల్లి రాజేష్ ప్రవీణ్, ఉప్పులంచ శ్రీనివాస్ రిపోర్టర్ తెలంగాణ శక్తి, గోడ జాన్, మానేరు సురేష్ 6 టివి రిపోర్టర్, జైపాల్ రెడ్డి,సుంకరపల్లి అశోక్, పాంపట్టి శ్రీధర్, శివసాయి, కుంటాల వెంకటరమణ, ప్రసాద్, భాస్కర్ తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి తరలి వెళ్తున్న భక్తులకు స్వాగతం



అల్వాల్, సెప్టెంబర్ 7 (నినాదం) : మల్కాజ్గిరి సర్కిల్ సఫిల్ గూడ వినాయక నిమజ్జనానికి తరలి వెళ్తున్న వినాయకులకు స్వాగతం పలుకుతున్న స్టేజి దగ్గరకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, తదితరులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం



అల్వాల్, సెప్టెంబర్ 7( నినాదం) : అల్వాల్ సర్కిల్ పరిధిలో నిమజ్జనోత్సవం భక్త జనుల కోల హాలం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎక్కడ చూసినా జై బోలో గణేష్ మహరాజ్ కి అంటూ భక్తులు నిమజ్జనోత్సవం పాల్గొన్నారు. గణేష్ మండపాల వద్ద పది రోజులపాటు పూజల అందుకున్న గణనాథుడు మేళ తాళాలు. తప్పు వాయిద్యాలు డి జె లతో భక్తుల నృత్యాలు మధ్య గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. అల్వాల్ కొత్తచెరువు. కౌకూర్ బేబీ పాండ్ వద్ద నిమజ్జనం వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ ప్రాంతాలలో నిమజ్జం కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అల్వాల్ కొత్తచెరువు వద్ద రెండు భారీ క్రేన్ లను ఏర్పాటుచేసి గణనాథులను నిమజ్జనం చేశారు. అల్వాల్ సర్కిల్ పరిధిలో అల్వాల్. మచ్చ బొల్లారం. వెంకటాపురం పరిసరాల ప్రాంతాలలో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడు భక్తుల నిమజ్జనం ఉత్సాహంతో గంగమ్మ ఒడికి సాగనంపారు. కొత్తచెరువు వద్ద సుమారు 15 వేల 500 వరకు విగ్రహాలు నమజ్జనం చేశారని అధికారులు తెలిపారు. కొత్త చెరువు వద్ద నిమజ్జనం అనంతరం పరిసరాల వద్ద చెత్తను తొలగిస్తూ బీచింగ్ పౌడర్ చల్లుతూ ఇప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నా రు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ అధికారి ప్రభాకర్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. జేఏసీ సురేందర్ రెడ్డి, ఎస్ఎఫ్ ఐ వెంకటేష్, మహేందర్, శానిటేషన్ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రాంపల్లి చౌరస్తాలో ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ రేట్లు తగ్గించడం సంబరాలు



కీసర, సెప్టెంబర్ 07, (నినాదం) : కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ యాదవ్ అధ్యక్షతన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ రేట్లు తగ్గించడం, అలాగే మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయడం పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారీ లాభం చేకూర్చిన సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలనలో తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయాలు నిత్యావసర వస్తువుల ధరలను గణనీయంగా తగ్గించాయి. అంతేకాక, మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీ ఎత్తివేయడం పేద, మధ్యతరగతి ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగించింది. మోడీ ఎల్లప్పుడూ పేద, మధ్యతరగతి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పథకాలు అమలు చేస్తున్నారు, సబ్కా సాథ్, సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్' సిద్ధాంతంతో భారత్ ను ప్రపంచ పటంలో గర్వంగా నిలబెడుతున్నారు అని అన్నారు. ముఖ్య వక్త జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ తగ్గింపుతో నేరుగా పేద ప్రజలకు లాభం చేకూరుతుంది. కాంగ్రెస్ పాలనలో ప్రపంచ పటంలో 15వ స్థానంలో ఉన్న భారత జిడిపి, మోడీ నాయకత్వంలో మూడో స్థానానికి చేరుకోవడం దేశ పురోగతికి నిదర్శనం. ప్రజల శ్రేయస్సు కోసం అమలు చేస్తున్న పథకాలతో పాటు జీఎస్టీ తగ్గింపు వంటి ఆర్థిక నిర్ణయాలు దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తున్నాయి. ఇందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకుడు రామారం మహేందర్ గౌడ్, మామిడి జంగారెడ్డి, రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్ గౌడ్, కర్ర వెంకటేశ్వర్, ఎలసాని నాగరాజు యాదవ్, సురేందర్ రెడ్డి, భువనేశ్వరి, మాధవరావు, కుసుమాల మల్లేష్, జ్యోతి పాండే, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బీఎస్ఎన్ఎల్ రమేష్, వినయ్ రెడ్డి, నాగమల్లేశ్వరరావు, వెంకట చారి, ధర్మేందర్, కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెబ్బేరులో ఎమ్మెల్యే పర్యటన



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం) : వనపర్తి జిల్లా పెబ్బేరు మండ లంలో సోమవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఉదయం 9:30 గంటలకు వనపర్తి మండలం రాజపేట శివారులో నూతనంగా నిర్మించిన పోలీసు పెట్రోల్ పంపు ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు.11:00 గంటలకు పెబ్బేరు మండలం కంచిరావుపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. 12:00 గంటలకు పెబ్బేరు మండల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.12:15 గంటలకు మండల కేంద్రంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ను ప్రారంభిస్తారు.12: 30 గంటలకు పెబ్బేరు పట్టణంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభిస్తారు.మధ్యాహ్నం1గంటకు పాత సూగూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను సందర్శించిన అనంతరం హైమాస్ట్ లైట్ ప్రారంభిస్తారు. 1:30 గంటకు మండలంలోని కొత్తసూగూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తారు. 2:00 మండలంలోని పెంచికలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరిస్తారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య



జమ్మికుంట, సెప్టెంబర్ 7 (నినాదం) : ముగ్గురు కూతుర్ల వివాహం చేసిన తర్వాత చేసిన అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య అరబాటి శకుంతల తెలిపిన వివరాల ప్రకారం జమ్మి కుంట మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన గోపాలరావు (68) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన ముగ్గురు కూతుళ్లు కు వివాహం చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడేవాడని కారణములో పొలానికి గడ్డి వేస్తానని చెప్పి బయటికి వెళ్లి పొలంలో ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు శకుంతల ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# రాజీవ్ శాంతినగర్ పథకానికి భూ సేకరణ

కోదాడ, సెప్టెంబర్ 7 (నినాదం): అనంతగిరి మండలంలోని శాంతినగర్ గ్రామ పరిధిలో పాలేరు వాగు అంచున రూ.54 కోట్లతో శాంతినగర్ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం నిర్మిస్తున్న విషయం తెలిసిందే. భూములు కోల్పోతున్న రైతులు భూ సేకరణకు మొదట్లో అభ్యంతరం తెలిపారు. ఆర్డీవో జోక్యం చేసు కొని రైతులతో మాట్లాడారు. శాంతినగర్ గ్రామ రెవెన్యూలో ఒక్కో ఎకరానికి రూ.31 లక్షలు, తిరుఅన్నారం రెవెన్యూ పరిధిలో రూ.27 లక్షలు చెల్లిస్తామని తెలిపారు. మొత్తం 8 ఎకరాల భూమి అవసరం ఉందని ఆయన తెలిపారు. లిఫ్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలంటే రైతులు సహకరించాలని అన్నారు.

# తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష

**ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు**

**రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేద్దాం**

**అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 07 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని ప్రజలను చైతన్యం చేయాలని బి ఆర్ఎస్ పార్టీ అచ్చంపేట సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం లింగాల మండల కేంద్రంలోని బి







ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పోకల మనోహర్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో ఏ రోజైనా రైతులు యూరియా కోసం రోడ్డునెక్కారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను మోసపూరిత పాలనను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ చైతన్యం చేయాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తగా లింగాల మండలంలోని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యకర్తల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యకర్తలందరూ పార్టీ కోసం సమన్వయంతో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలోకి వ్యక్తులు వస్తుంటారు పోతుంటారు కానీ పార్టీ మాత్రం శాశ్వతంగా ఉంటుందన్నారు. పార్టీని కాపాడే శక్తి కార్యకర్తలకు మాత్రమే ఉంటుందని కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం లో అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఒక బలమైన సంకేతం ఇవ్వాలని అన్నారు. కార్యకర్తలు ఎవరు ప్రలోభాలకు తలోగ్గ కుండ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేయాలన్నారు అలాంటి కార్యకర్తలకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాల పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూడాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీపై అవగాహన ర్యాలీ

**తెలంగాణ ఫిజియోథెరపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ సుమంత్ చంద్రపాల్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం) :** ప్రజల ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఫిజియోథెరపీ చికిత్స పై ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఫిజియోథెరపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డా:సుమంత్,చంద్రపాల్ రెడ్డి చెప్పారు. ర్యాలీ సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు పాత కలెక్టర్ భవనం నుండి ప్రారంభమవుతుందని చికిత్స అవగాహన కొరకు ప్రజలందరూ ర్యాలీలో పాల్గొనాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యశాఖాధికారులు,పుర ప్రముఖులు,వివిధ అసోసియేషన్ సభ్యులు అందరు హాజరవుతారని చెప్పారు.

## ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలి

**ఎస్‌జిటియు రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి**

**ఎస్‌జిటియు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా టి.రమేష్ ఏకగ్రీవం**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 07 (నినాదం):** ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని ఎస్ జి టి యు రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలేజీలో ఎస్‌జిటియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ను బలోపేతం చెయ్యటానికి ప్రభుత్వం ఖాళీ పోస్ట్ లకు వెంటనే వాలంటీర్ లను మంజూరు చెయ్యాలని డిమాండ్ చేసారు. తరగతికి ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కమిటీ ఇటీవల జిల్లా లో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎస్‌జిటియు నాగర్ కర్నూల్ జిల్లా నూతన జిల్లా అధ్యక్షులుగా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ భాస్కర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ విశ్వేశ్వర్ రెడ్డి, రాజేష్, సతీష్, రాజేందర్ రెడ్డి,వెంకటేశ్వర శెట్టి, వనజ, చేతన ప్రియ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్07:(నినాదం):** స్థానిక సంస్థల ఓటర్ జాబితాపై సెప్టెంబర్ 8న జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ స్థానిక సంస్థలైన ఎంపిటిసి, జెడ్పిటిసి వారీగా ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ ల జాబితా తయారు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, దీనిపై జిల్లా స్థాయిలోని వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సెప్టెంబర్ 8న సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్ లో సమావేశం ఏర్పాటు చేశామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రేపు జాబ్ మేళా..

**జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 7: (నినాదం):** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 9న మంగళవారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో రిలేషన్ షిప్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు.మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని పేర్కొన్నారు.

## తెలంగాణ పోరాట నిప్పు కణిక రావి నారాయణరెడ్డి






**ఆయన స్ఫూర్తితో ఎన్నో ప్రజా ఉద్యమాలు**

**వర్ధంతి సభలో సిపిఐ నేత బాగం**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 07:(నినాదం):** తెలంగాణలో పోరాట అగ్గి రగిల్చిన వారిలో సుప్రసిద్ధ కమ్యూనిసు రావి నారాయణరెడ్డి ఒకరని ఆయన పోరాట నిప్పు కణిక అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. నిజాం నిరంకుశ నియంతృత్వ పరిపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి బానిసలుగా బతుకుతున్న ప్రజలను చైతన్యపరిచిన ఘనుడు రావి నారాయణ రెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి 34వ -వర్ధంతి సందర్భంగా స్థానిక గిరిప్రసాద్ భవన్ లో ఆదివారం రావి నారాయణరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణలో నాటి పరిస్థితులను చూసి తెలంగాణ విముక్తి తప్ప మరో మార్గం లేదని సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి ముందు వరుసలో నిలిచారన్నారు. పల్లె పల్లెలో రైతాంగ పోరాటాన్ని రగిల్చిన మహనీయుల్లో రావి నారాయణ రెడ్డి ఒకరన్నారు. భూమి విలువను తెలిపి అది దున్నే వాడి చేతిలో ఉంటేనే ఈ సమాజానికి శ్రేయస్సు అని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా యావత్ తెలంగాణ ప్రజలు మహోన్నతుడిగా గౌరవించే రావి నారాయణరెడ్డి తన జీవిత కాలం కమ్యూనిస్టుగా జీవించారన్నారు. భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో తొలిసారి జరిగిన ఎన్నికల్లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజార్టీతో గెలిచి దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టుల సత్తాను చాటారన్నారు. సాయుధ పోరాటంలో అసువులు బాసిన వారికి అండగా నిలబడడంలోనూ పోరాటంలో పాల్గొన్న వారికి పింఛన్లు ఇప్పించడంలోనూ రావి నారాయణ రెడ్డి కృషి దాగి ఉందన్నారు. చరిత్రను సృష్టించిన ఒక మహనీయుని అడుగు జాడల్లో నడిచేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని హేమంతరావు పిలుపు నిచ్చారు. పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడిందని వంద - సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ పోరాట చరిత్రను మననం చేసుకుంటూ భవిష్యత్తు పోరాట కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, రావి శివరామకృష్ణ, మిడికంటి వెంకటరెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, జిల్లా నాయకులు నూనె శశిధర్, వరదా నర్సింహారావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, మద్దోజు శ్రావణ్, బోడా వీరన్న, జాకీర్, సురేందర్, శ్రీనాథ్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనుకు ఘన సన్మానం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం):** సిహెచ్ ఒ గా పదవి బాధ్యతలు చేపట్టిన వై శ్రీనివాసులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. వై శ్రీనివాసులు PHC తెలకపల్లి మండలం బొప్పెల్లిలో ఎంపీ హెచ్ ఓ గా డ్యూటీ విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆయన ప్రమోషన్ పై అదనపు వైద్యాధికారి కార్యాలయానికి కమ్యూనిటీ హెల్త్ నాగర్ కర్నూల్ కు వచ్చిన సందర్భంగా MRPS, MEF, MSP, MSP జిల్లా ఇన్చార్జి నాగార్జున నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ మదిలేటి మాదిగ MEF జిల్లా అధ్యక్షులు దేవర పాగా ప్రభాకర్ MSP జిల్లా కన్వీనర్ గూట విజయ్ మాదిగ KVPS జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న mrps జిల్లా నాయకులు టైగర్ రాజు నాగర్ కర్నూల్ mrps మండల ఇంచార్జ్ నల్లగంటి నాగన్న mrps మండల అధ్యక్షులు నిర్జింత భాస్కర్, కొత్త గంగాధర్, వై నిరంజన్ నల్లగంటి మల్లేష్ వీర పాగా, రాములు కొల్లాపూర్ మండల ఇన్చార్జి బంకల కురుమూర్తి పెంట్లవెల్లి ఇంచార్జి ఘనంగా సన్మానించారు.

## ఖమ్మం జిల్లాలో తుమ్మల అభివృద్ధి మరువలేనిది



**పాలేరు, సెప్టెంబర్.7.( నినాదం):** పాలేరు నుండి ఖమ్మం జిల్లా ప్రజలకు తుమ్మల ఐదు దశాబ్దాల రాజకీయ జీవితాన్ని ఖమ్మం జిల్లా ప్రజలు తుమ్మల చేసిన అభివృద్ధి దీనికి ప్రధాన కారణమని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వ వేతిరేకత,నాయకుల సమన్వయ లోపం అభివృద్ధి ప్రజా సంక్షేమపై ప్రజా సేకరణ చేపట్టగా అన్ని అంశాలు పక్కన బెట్టి ప్రాముఖ్యంగా తుమ్మల ప్రస్తావన చెప్పటం విశేషం. పార్టీ ఏదైనా ప్రభుత్వం పనితీరు ఎలా ఉన్న తుమ్మల అభివృద్ధి ఈ జిల్లా మరువలేనిది విడదీయలేనిది. అని సామాజికవేత లోడిగ వెంకన్న యాదవ్ అన్నారు. విచిత్రం ఏమిటంటే వయస్సుతో సంబంధం లేకుండా తుమ్మల జీవించి ఉన్నంతవరకు,ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రజాసేవలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. అభివృద్ధి అంటే తుమ్మలతోటే అది సాధ్యమన బలమైన ముద్ర ప్రజల మనసులో నాటుకుపోయింది. ఆ ముద్ర ప్రజల గుండెల్లో గూడుకట్టుకుంది ప్రజల మాటల్లో విశ్వాసం మెండుగా కనిపించింది. వారసత్వ రాజకీయం కంటే తుమ్మల శాశ్వత ప్రజా నాయకుడిగా,జిల్లా ప్రజలు తుమ్మలపై నమ్మకం పెంచుకున్నారు. తుమ్మలకు ప్రత్యామ్నాయంగా కూడా ప్రజలు ఊహలోకి కూడా ఊహించటం లేదు దీనికి బలమైన కారణం అయిదు దశాబ్దాల నిమ్బతగల మచ్చలేని రాజకీయ జీవితం జిల్లా కోసం వారు తప్పించిన తీరు,రైతంగా నేటి,మట్టి వాసనను ముద్దగా మలిచిన వైనం రైతుల గుండెల్లో తుమ్మల రహదారులను పరిచింది. ఎడారిలో నీటిని పుట్టించి నెర్రెలు చాచిన నేలను నీటితో కాలువలను పరిచిన తీరు రైతు కళ్ళలోకి నీటి దారను నింపింది.ఆ ఆనందమే ప్రజాభిప్రాయ సేకరణలో తుమ్మలపై అభిమానము కట్టలు తెంచుకొని మాట్లాడేలా చేసింది.అభిమానుల గుండెల్లో గూడు కట్టుకున్న తీరు బయటపడింది. ఇంతటి అభిమానానికి ఆదరణకు చివర వరకు జీవించి ఉన్నంతకాలం తుమ్మల ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ప్రజాప్రతినిధిగా ప్రజా సేవకుడుగా తుది శ్వాస వరకు ఉండాలని ప్రజలు కోరుకోవడానికి జిల్లా ప్రజలకు బలమైన కారణమే ఉంది.రాజకీయ ప్రభావితం ఎన్ టి ఆర్ అయినప్పటికీ చంద్రబాబు నాయుడు విజన్ తుమ్మల రాజకీయ జీవితాన్ని ఎంతోగా ప్రభావితం చేసింది. తుమ్మల అభివృద్ధి చంద్రబాబు నోట ఖమ్మం బహిరంగ సభలో చెప్పటం తెలుగుదేశం శ్రేణులను తుమ్మలపై అభిమానం పెంచుకునేలా చేసింది.ఇది ఒక కారణమైతే తుమ్మల సుదీర్ఘకాలం తెలుగుదేశంలో పని చేయటం వలన తెలుగుదేశం అభిమానులు తుమ్మల నుండి ఆ బంధాన్ని తెంచుకో లేకపోతున్నారు. వారు ఏ పార్టీలో ఉన్న రాజకీయాలకు అతిథముగా తుమ్మల మావాడు అనే భావనతో ఇప్పటికి ఉండటం ఇది తుమ్మల అదృష్టం. రాజకీయ జీవితంలో ఇది ఒక కోణం అయితే మరొక కోణం అభివృద్ధి సత్తుపల్లి నుండి పాలేరు వరకు పాలేరు నుండి పర్ణశాల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నలుదిక్కుల తుమ్మల కాలు మోపిన నేలే లేదు.కాలానుగుణంగా చేయని అభివృద్ధి లేదు. దాహం తీరటానికి బోరింగ్ పంపుల నుండి ఓవర్ హెడ్ ట్యాంకుల వరకు ప్రజల గొంతు తడపటానికి తుమ్మల తప్పించారని. అనేక పథకాలు ప్రజలచేతకు చేర్చిన బాగా రిదుడు,మన తుమ్మల అనే అభిప్రాయం కలిగి ఉన్నారు. ప్రజలు అంతేకాదు మట్టి రోడ్డు నుండి తారు రోడ్డు వరకు డొంక రోడ్డులో పొలాలకు హైవేలు తిరుగుతున్న తీరు ప్రజలకు కలలు కనిపిస్తుంది. నక్సలైట్ ప్రభావిత ప్రాంతం ఇల్లెందు గుండాల వరకు రోడ్డు వేసిన రాజకీయ నాయకుడు తుమ్మల ఖమ్మం జిల్లా సుదీర్ఘ మార్గంలో చర్ల వెంకటాపురం పేరూరు చత్తీస్గడ్ వరకు కారడవులను చీల్చుకుంటూ రహదారుల నిర్మాణం తుమ్మల అంచనాకు దర్పణం.భద్రాచలం ముప్పు నుండి కరకట్టతో ప్రాణం పోసిన ధన్యజీవి తుమ్మల. చేముతనే చెరువు ఉన్న చింతతప్పని పాలేరు ప్రజలకు భక్త రామదాసు కు రూపకల్పన చేసి,ఎడారిలో ఉన్నటువంటి తిరుమల పాలెం మండలంలో రోహిణి కార్తెలలో,చెరువులను నింపిన అపర బాగీరిథుడు తుమ్మల,అంతటితో ఆగకుండా సీతారామ ప్రాజెక్టు ద్వారా పాలేరు ప్రజల పాదాలు కడుగుతా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాలకు నీరందించి ఖమ్మం జిల్లా రైతంగం కళ్ళల్లో ఆనందం చూడటమే నా జీవిత ఆశయం అని ఆ దిశగా పావులు కదిలిపి, దశలవారీగా నీటిని పరవాళ్ళు తొక్కించి పొలాలకు నీటిని తరలిస్తున్న తిరు ప్రజలకు ఆనందంగా కళ్ళారా చూస్తున్నాం. .ఇది రానున్న రెండు ఏళ్లలో పూర్తి దశకు చేరుకుంటుంది.తుమ్మల జీవిత ఆశయము నెరవేరుతుంది.అని ప్రజలు రైతులు ప్రగాఢ విశ్వాసంతో ఉన్నారు.పాలేరులో చేసిన ప్రయత్నం మరోసారి ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో రూపకల్పన చేసి సుమారు 32 చెరువులు నింపే కార్యక్రమకు శ్రీకారం,చుట్టి సఫలీ కృతం అయి తన నియోజకవర్గ ప్రజల కళ్ళల్లో ఆనందం ఉండేలా చేశారు.ఇది రాజకీయ నాయకుడు చెయ్యని భగీరథ ప్రయత్నం అందుకే తుమ్మల అపర భగీరధుడనే నామకరణం సొంతం చేసుకున్నారు.ఖమ్మం పట్టణ రోడ్ల విస్తీరణం మహానగరం దిశగా పట్టణ సందీకరణ కొరకు ఖమ్మంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయి.మున్నేరు మెడికల్ కాలేజ్ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో మెరుగైన సేవలు కొరకు కృషి ఇంటిగ్రేట్ పాఠశాల స్వామి నారాయణ విద్యాసంస్థలు తిరుమల తిరుపతి దేవస్థానం,వారి ఆధ్యాత్మిక కేంద్రం ఖమ్మం పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు వలయం రానున్న వందేళ్ళ ప్రజా అవసరాలు తీర్చే విధంగా, దూర దృష్టితో తుమ్మల దార్శకత్వకు దర్పణం. అదేగాక కాబోయే జిల్లా ప్రజలు తుమ్మల నిండు నూరేళ్లు బతకాలి అని జీవిత కాలము తుమ్మల సేవకుడిని రాజకీయాలకు ఆతిథ్యం గా ప్రజలు కోరుకుంటున్నారు.

## రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు



**పాలేరు,సెప్టెంబర్.7 (నినాదం):** నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది.పది రోజుల వ్యవధిలో వరుసగా మూడోసారి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెసులోకి చేరికలు జరగటంతో,గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభావం గల్లంతయింది.ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో,మాజీ ఎంపీపీ కోరుకుంట్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి,కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం. దీంతో ఆ గ్రామంలో బిఆర్ఎస్ కి పార్టీకి పెద్ద దెబ్బ,తగిలిందని నేతలు వ్యక్తించారు.అభివృద్ధి సంక్షేమమే,ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుటానికి ప్రాధాన కారణమని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గౌరవ ప్రాధాన్యత, కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కొడాలి గోవిందరావు,కోసూరి పానకాలు,కుక్కల హనుమంతురావు,ఎన్నికె జానకి రామయ్య,కోసూరి రాజబాబు,లక్క రాముడు, వెన్న బోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు, కోసూరి రమేష్,యడవల్లి సైదులు,వెన్న బోయిన ప్రసాద్,కోసూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర



**వైరా సెప్టెంబర్ 7 (నినాదం):** వైరా నియోజకవర్గ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. వినాయక సమితి పర్వదినం సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షించాలని 8 అడుగుల ఎత్తైన మట్టి బాలగణపతికి 11 రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రత్యేక ఆకర్షణీయంగా పూణే వాయిద్యాలతో కోలాటం నృత్యాలతో శోభాయాత్ర చేపట్టారు. శోభాయాత్రలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు, ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డు పాటను 1 లక్ష 5 వేల రూపాయలకు ప్రముఖ వ్యాపారులు కొల్లా రాంబాబు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ 8 అడుగుల ఎత్తైన మట్టి బాల గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతులను పూజించాలని కోరారు. 11 రోజులపాటు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజలు నిర్వహించి శోభాయాత్ర ద్వారా నిమజ్జనం చేయటం మంచి శుభ పరిణామాన్ని అన్నారు.గణపతి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు కమిటీ నిర్వాహకులకు అందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వాసవి యూత్ ప్రముఖులు వనమా విశ్వేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, కొప్పురావురి శబరినాథ్, ఎంద్రపూడి శంకర్, కొణతాల పల్లి సుజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్, కట్ల రంగారావు, సేలం వెంకట నర్సిరెడ్డి, సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

## జియావుద్దీన్ మృతి పట్ల మంత్రి పొంగులేటి సంతాపం


**పాలేరు సెప్టెంబర్.7.( నినాదం):** తిరుమలా పాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన, యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి,సిపిఎం రాష్ట్ర నాయకులు ఎస్.డీ. జియావుద్దీన్ ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణము సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంతాపం తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన స్పందిస్తూ ఆశ్రమ పాఠశాలలో హెడ్మాస్టర్ గా వార్డెన్ గా పనిచేసి అనేక మంది ఆదివాసి విద్యార్థులకు మంచి విద్య బోధన ఆదరించారని గుర్తు చేశారు.ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా, ప్రజా ఉద్యమ కారుడుగా తనదైన ముద్ర వేశారని మంత్రి పేర్కొన్నారు. జియావుద్దీన్ కుమారుడు, నవతెలంగాణ బ్రాంచ్ మేనేజర్ ఎస్ డి జావిద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ భగవంతుడు వారికి విషాద సమయములో ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకుంటున్నానన్నారు.

## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా అజ్మత్ ఖాన్‌కు సన్మానం

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం) :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమ్మగుట్టలోని మున్నూరుకాపు సంఘం ప్రాంగణంలో విద్యా రంగానికి విశేష సేవలందించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్‌కు చెందిన నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న అజ్మత్ ఖాన్‌ను ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా గుర్తించి సన్మానం చేశారు.సొసైటీ అధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విఠలరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులకు శాలువాలు, మెమోంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. అజ్మత్ ఖాన్ గత 21 సంవత్సరాలుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తూ అనేకమంది క్రీడాకారులను జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో మెడల్స్ సాధించేలా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా అజ్మత్ ఖాన్, జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ నరేష్, నవ భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్, కరస్పాండెంట్ శ్రీదేవి లకు తన కృతజ్ఞతలు తెలిపారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ



**దమ్మపేట, సెప్టెంబర్ 7 (నినాదం):** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో అశ్వరావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఇంచార్జ్ డివిజనల్ మేనేజర్ నాయుడు రాధాకృష్ణ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, జిల్లా సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి రాములమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు కొయ్యల అచ్యుతరావు, బొల్లికొండ ప్రభాకర్, స్థానిక నాయకులు ఉన్నారు.

# ఇదేనా పాలనంటే?..

## చంద్రబాబు సర్కార్‌పై బొత్స ఫైర్



**విశాఖపట్నం, (నినాదం):** కూటమి ప్రభుత్వ పాలనపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. మెడికల్ కాలేజీలను చంద్రబాబు సర్కార్ ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో కోవిడ్ సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి చంద్రబాబు లేఖ రాయడం దురదృష్టకరమంటూ బొత్స దుయ్యబట్టారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం దివంగత మహానేత వైఎస్సార్ ఆరోగ్యశ్రీని తీసుకొచ్చారని.. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసిందంటూ బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలను వైఎస్సార్‌పీ ప్రభుత్వం చెల్లించిందని ఆయన గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆలోచనను చంద్రబాబు సర్కార్ విరమించుకోవాలన్నారు. మెడికల్ కాలేజీలప్రైవేటీకరణను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని బొత్స అన్నారు. కూటమి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. టీడీపీ బెదిరింపులకు వైఎస్సార్‌సీపీ భయపడదు. కూటమి పాలనలో పంటల సాగు తగ్గిపోయింది. వైఎస్సార్‌సీపీ హయాంలో ఎప్పుడూ యూరియా సమస్య రాలేదు. కూటమి పాలనలో యూరియా కోసం రైతులు అవస్థలుపడుతున్నారు" అని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.


"దోపిడీ కోసం ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటు వారికి కట్టబెట్టడం దుర్మార్గం. చంద్రబాబు ఎప్పుడూ ప్రైవేట్ మనిషే.. గతంలో కూడా ఇలాంటి నిర్ణయాలు చేశారు. కట్టిన కాలేజీలను కూడా ప్రైవేట్‌కు ఇవ్వడం.. మెడికల్ సీట్లు తిరస్కరించిన ప్రభుత్వం ఇదే. పేద ప్రజల కోసం కార్పొరేట్ వైద్యం ఉండాలని ఆరోగ్యశ్రీ తీసుకొచ్చిన మహానుభావుడు వైఎస్సార్.. ఈ ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. ..చంద్రబాబు ప్రభుత్వంలో మాటలు తప్ప చేతలు లేవు. నిధులు విడుదల చేయకపోవడంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో పేద వాడికి వైద్యం అందడం లేదు. రూ. 2 లక్షల కోట్లు అప్పు చేశారు. అందులో రూ. 6 వేల కోట్లు ప్రజా ఆరోగ్యానికి వెచ్చించలేరా?. యూరియా సమస్య కోసం మాట్లాడుతుంటే చంద్రబాబు బెదిరిస్తున్నారు. మీ బెదిరింపులకు ఇక్కడ ఎవరూ భయపడరు. యూరియా సమస్య ఎందుకు వచ్చిందని సీఎం ఆలోచన చేయాలి. అది మానేసి తిరిగి అడిగిన వారిపై చర్యలు తీసుంటారట. ఎవరి మీద చర్యలు తీసుకుంటావ్? ..మంత్రులు వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. యూరియా కోసం లైన్‌లో నిలబడితే బఫే భోజనంతో పోల్చుతున్నారు. మీ మాటలు ప్రజలు గమనిస్తున్నారు. యూరియా సమస్యకు పరిష్కారం చూపించండి. 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్డీఓ కార్యాలయాల వద్ద నిరసన తెలిపి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించాం. ఇప్పటికే నెల రోజులుగా సమస్య చూస్తున్నాం. యూరియా వినియోగం, డిమాండ్, అందుబాటులో ఉన్న లెక్కలపై స్పష్టత ఇవ్వండి. రైతులకు భరోసా ఇవ్వండి. అది మానేసి ఎదురుదాడి చేయడం ఏంటి..? ..అడిగితే జైల్లో పెడతాం అంటున్నారు.. రేపనే రోజు ఉండదా..?. తప్పు చేసిన వారిని క్షమించాల్సిన పనిలేదు. రుషికొండ భవనాల్లో నిజంగా పెచ్చులు ఊడిపోతే కాంట్రాక్టర్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు. రుషికొండ కాంట్రాక్టర్‌కు డబ్బులు ఎవరు ఇచ్చారు?. సంపద సృష్టి అంటే మెడికల్ కాలేజీలు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడమా..?. ఏ కాలేజీ ఎవరికీ ఇవ్వాలని అనుకున్నారో పేర్లతో సహా త్వరలో చెప్తా. దేశంలోని బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా?. ఇక్కడే ఎందుకు వస్తుంది..?. ఏపీలో కూడా బీజేపీ భాగస్వామ్య ప్రభుత్వమే కదా ఇక్కడి ప్రజలు ఏం పాపం చేశారు. ఎందుకు యూరియా అందుబాటులో లేదు.. ..స్టీల్ ప్లాంట్‌పై ప్రభుత్వం నిర్వాకం వలన పోరాటం తప్పడం లేదు. ప్లాంట్ రక్షణ కోసం గత్యంతరం లేక ప్రజా సంఘాలతో పోరాటం చేస్తున్నాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని ప్రధాని, లేదా ఉక్కు మంత్రితో చెప్పించండి. మీకు జై కొడతాం.. పార్లమెంట్‌లో అయినా చెప్పించండి. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అందరి సమస్య. ఈనెల 12న రౌండ్ టేబుల్ సమావేశం పెట్టారు.. నేను వెళ్తున్నా.. టీడీపీ వాళ్ళు అక్కడికి వచ్చి ప్రైవేటీకరణ జరగదని చెప్పాలి. ప్రభుత్వ నియంత నిర్ణయాలపై శాసన మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా" అని బొత్స చెప్పారు.

**అశోక్ గజపతి వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ..**

రుషికొండ భవనాలపై అశోక్ గజపతి వ్యాఖ్యలకు బొత్స కౌంటర్ ఇస్తూ.. రుషికొండ భవనాలను మెంటల్ హాస్పిటల్ చేయాలని అన్నారంటే.. అశోక్ గజపతి రాజు మానసిక పరిస్థితి ఏమిటో అర్థమవుతుందన్నారు. అలాంటి వాళ్లను మెంటల్ హాస్పటల్ లో పెట్టాలన్న బొత్స.. ఆయనకు అహంకారం పుట్టుకతో వచ్చిందన్నారు.

## హెచ్‌పీసీఎల్‌లో అగ్ని ప్రమాదం..

### పెట్రోలియం ట్యాంక్‌పై పిడుగు



**విశాఖపట్నం, (నినాదం):** హెచ్‌పీసీఎల్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. పెట్రోలియం ట్యాంక్‌పై పడిన పిడుగు పడింది. 20 ఫైరింజన్లు మంటలను అదుపు చేస్తున్నాయి. ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సేఫ్టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు. మంటలు అదుపు చేయడంతో పాటు మరొక ఈతనల్ ప్లాంట్‌కి మంటలు వ్యాపించకుండా అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## రైతుల ఆత్మహత్యలు..

### మంత్రుల హేళన వ్యాఖ్యలేంటి?'



**ప్రకాశం, (నినాదం):** ఏపీలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆరోపించారు మాజీ మంత్రి మేరుగ నాగార్జున. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వ్యవసాయం పండగలా చేసాం. కానీ, కూటమి ప్రభుత్వంలో వ్యవసాయం తాకట్టు వ్యాపారంలా మారింది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో యూరియా అడుగుతున్న రైతులపై మంత్రులు హేళనగా మాట్లాడుతుంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయం మానుకోమంటున్నారు. 280 రూపాయల యూరియా బస్తా బ్లాక్ మార్కెట్‌లో 600 రూపాయలకు అమ్ముతున్నారు. ఏపీలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. రైతు భరోసా 40వేల రూపాయలు ఇవ్వాల్సి ఉంటే ఐదు వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వ్యవసాయం పండగలా చేసాం.. చంద్రబాబు ప్రభుత్వంలో వ్యవసాయం తాకట్టు వ్యాపారంలా మారింది. రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు.. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీ ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్సార్‌సీపీ పోరాడుతూనే ఉంటుంది. కూటమి ప్రభుత్వంలో అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు' అని హెచ్చరించారు.

## చంద్రబాబుకు న్యాయస్థానాలంటే లెక్కలేదు

### వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ, (నినాదం):** చంద్రబాబుకు కోర్టులంటే లెక్కలేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. కోర్టు ఆర్డర్స్‌ను కూడా జైలు అధికారులు పట్టించుకోరా? అంటూ ప్రశ్నించారు. 1989 నుండి రాజకీయాల్లో ఉన్నానని.. ఇంత దారుణమైన ఘటన ఇప్పటివరకు చూడలేదన్నారు. "రిటైర్డ్ అధికారులు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వికాట్ కంపెనీ డైరెక్టర్ బాలాజీ గోవిందప్పలకు నిన్న(శనివారం) సాయంత్రం బెయిల్ వచ్చింది. వారిని నిన్ననే విడుదల చేయాలి. ఇవాళ(ఆదివారం) ఉదయం 6.30 గంటలకు విడుదల చేస్తామని చెప్పారు. జైలర్ మచిలీపట్నం నుంచి బస్‌లో బయల్దేరి దిగకుండా ఉండాలని చంద్రబాబు, లోకేష్ చెప్పారు. జైలు నుంచి బయటకి రాకుండా లంచ్ మోషన్ వేయాలని ఆలస్యం చేశారు" అంటూ అంబటి దుయ్యబట్టారు "వంశీ కేసులో కూడా బెయిల్ వచ్చినా పట్టించుకోలేదు. లిక్కర్ కేసు ఛార్జ్‌షీట్ అంతా తప్పుల తడక. చంద్రబాబు చెప్పినట్టు సిట్ అధికారులు నడుస్తున్నారు. లేని స్కామ్‌ను సృష్టించి వైఎస్సార్‌సీపీని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు కక్ష సాధింపు ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు" అని అంబటి పేర్కొన్నారు.

# ఖైదీల పరారీ కేసు..

## వెలుగులోకి కీలక అంశాలు



**అనకాపల్లి, (నినాదం):** చోడవరం జైలు నుంచి రిమాండ్ ఖైదీలు పరారీ కేసులో కీలక అంశాలు వెలుగులోకి కీలక వస్తున్నాయి. జైలు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఖైదీలు పరారీ అయినట్టు అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా వెల్లడించారు. ఖైదీలు తప్పించుకోవడానికి సహాయం చేసిన మరో ఖైదీపై కేసు నమోదు చేశారు. చోడవరం సబ్ జైలు నుంచి పరారైన ఖైదీలను పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు ఖైదీలను విశాఖలో గుర్తించిన పోలీసులు.. అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరికి సహకరించిన రిమాండ్ ఖైదీ ఏకస్వామిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేశారు. జైలు సిబ్బంది నిర్లక్ష్యంపై అధికారులు విచారణ చేపట్టారు. సినీ ఫక్కీలో వార్డెన్‌పై దాడి చేసి.. సబ్ జైలు నుంచి ఇద్దరు రిమాండ్ ఖైదీలు పరారైన సంగతి తెలిసిందే. ఐదుగురు జైలు వార్డర్లు, రక్షణ గేట్లు తప్పించుకుని వారు పారిపోయారు. పింఛన్ డబ్బులు కాజేసిన కేసులో పంచాయతీ సెక్రటరీ నక్కా రవికుమార్, చోరీ కేసులో ఖైదీలుగా అనకాపల్లి జిల్లా చోడవరం సబ్ జైలులో ఉన్నారు. వీరిద్దర్నీ జైలులో ఖైదీలకు వంట చేయడానికి వినియోగిస్తున్నారు. రోజూలాగే శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సబ్ జైలులో వంట చేసేందుకు వీరిని జైలు గదిలోంచి బయటకు తీసుకొచ్చారు. వంటకు ఉపక్రమించే సమయంలో ముగ్గురు వార్డర్లు లోపల, ఒక వార్డరు మెయిన్ గేటు వద్ద సబ్ జైలర్ తన గదిలో విధి నిర్వహణలో ఉన్నారు. ఆ సమయంలో నక్కా రవికుమార్ మెయిన్ గేటుకు లోపల గ్రిల్ గేటుకు మధ్య విధి నిర్వహణలో ఉన్న వార్డర్ వీర్రాజుపై సుత్తితో దాడి చేశాడు. అనంతరం ఆయన జేబులో ఉన్న తాళాలు లాక్కొని.. మెయిన్ గేటు తాళం తీసి పారిపోతుండటం చూసి, మరో ఖైదీ రాము కూడా పరారయ్యాడు. పారిపోతున్న వారిని పట్టుకునేందుకు జైలు వార్డర్లు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. చోడవరం తహసీల్దార్ కార్యాలయం ఆవరణ మీదుగా ఖైదీ లు మెయిన్ రోడ్డుకు చేరుకుని పరారయ్యారు. అనంతగిరి మండలం బోకూరు పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తూ ఈ ఏడాది ఏప్రిల్లో పింఛన్ డబ్బులు కాజేసిన కేసులో రవికుమార్ కు పాడేరు కోర్టు రిమాండ్ విధించించింది. బెజవాడ రాము ఈ ఏడాది జులై 23వ తేదీన మాడుగులలో దొంగతనం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.


## పెనమలూరులో టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అరాచకం



**కృష్ణా జిల్లా, (నినాదం):** పెనమలూరు మండలం పోరంకిలో టీడీపీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అరాచకానికి దిగారు. వృద్ధ దంపతుల స్థలంపై ఎమ్మెల్యే కన్నేశారు. వృద్ధ దంపతులకు నాదెళ్ల భానుతో కొంతకాలం సరిహద్దు వివాదం సాగుతోంది. సంబంధం లేకపోయినా స్థల వివాదంలో ఎమ్మెల్యే తలదూర్చారు. బోడె ప్రసాద్ తీరుపై వృద్ధ దంపతులు మండిపడుతున్నారు. పోలీసుల అండతో ఎమ్మెల్యే అనుచరులు.. అక్రమంగా గోడకట్టించారు. 10 రోజుల క్రితం స్థలంలో ఎమ్మెల్యే అనుచరులు మొక్కలు నాటారు. "పోరంకిలో మేం ఎన్నో ఏళ్ల నుంచి నివాసముంటున్నాం. నాదెళ్ల భాను అనే వ్యక్తికి, తమకు సరిహద్దు వివాదాలున్నాయి.. కోర్టులో కేసులు కూడా నడుస్తున్నాయి. ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌కు మా స్థలంతో ఎలాంటి సంబంధం లేదు. అన్యాయంగా మా స్థలంలోకి ఎమ్మెల్యే మనుషులు చొరబడ్డారు. పది రోజుల క్రితం మా స్థలంలో ఎమ్మెల్యే పూలమొక్కలు పెట్టించారు. నిన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అనుచరులు మా స్థలంలో గోడ కట్టారు" అంటూ ఆ వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. "పోలీసులే దగ్గరుండి మరీ గోడ కట్టించారు. గోడ ఎలా కడతారని ప్రశ్నించినందుకు బోడే ప్రసాద్ మనుషులు నా భర్త పై దాడి చేశారు. వృద్ధుడని కూడా చూడకుండా లాగి పడేశారు. మాకు న్యాయం చేయాలి" అంటూ బాధితురాలు వేడుకుంటున్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా తిరుమలలో శ్రీవారి ఆలయ ద్వారాలు మూసివేత

**తిరుమల, (నినాదం):** చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ద్వారాలను సాంప్రదాయ బద్ధంగా మూసివేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. రాత్రి 9.50 గంటల నుంచి సోమవారం తెల్లవారుజామున 1.31 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా శుద్ధి తదితర కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం ఉదయం 3 గంటలకు మళ్లీ శ్రీవారి ఆలయ ద్వారాలు తెరిచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు వివరించారు. అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లో వేచి ఉన్న భక్తులందరికీ నిర్దేశిత సమయానికి అనుగుణంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం ఏర్పాట్లు కల్పించామని వివరించారు. చంద్రగ్రహణం కారణంగా అన్నప్రసాదం కాంప్లెక్స్, వకుళమాత, పిఏసి-2, వైకుంఠం వంటశాలలు మూసి వేసినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్నప్రసాద విభాగం భక్తుల కొరకు 50 వేల పులిహోర ప్యాకెట్లు సిద్ధం చేసిందన్నారు. అన్నప్రసాద వితరణ సోమవారం ఉదయం 8 గంటల నుంచి పునః ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఆలయ అర్చకులు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీలపై.. విష ప్రచారం!

**జగన్ఒక్క కాలేజీని పూర్తి చేయలేదు**

**కట్టని కాలేజీలపై వైసీపీకి ఎందుకంత హడావుడి?**

**ప్రజలను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం**

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్**



**అమరావతి, (నినాదం):** కొత్తగా నిర్మించే మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరమంటూ వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై వైసీపీ చేస్తున్నవి అసత్య ఆరోపణలని కొట్టిపారేశారు. మెడికల్ కాలేజీను ప్రభుత్వాలు నిర్వహించడం కన్నా ఆయా రంగాల్లో నిపుణులైన వారు నిర్వహిస్తే ప్రమాణాలు మెరుగ్గా ఉంటాయని స్పష్టం చేశారు. అంతేగాక పీపీపీ విధానంలో నిర్మిస్తున్న కొత్త మెడికల్ కాలేజీలతో పాటు ప్రతి మెడికల్ కాలేజీలో కనీసం 150 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. వైద్య, విద్య, ఆరోగ్య సేవలను మెరుగుపర్చడానికి కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని కానీ వైసీపీ ఈ వాస్తవాలను పక్కన పెట్టి రూ.8,500 కోట్ల విలువైన కాలేజీలను రూ.5వేల కోట్లకు బినామీలకు లీజుకు ఇస్తున్నారని వక్రీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. అసలు నిర్మాణాలు కూడా పూర్తి చేయకుండా సగంలో పెట్టి ఏదో జగన్ రెడ్డి సంపాదించి పెట్టిపోయిన ఆస్తిని అమ్మేస్తున్నట్లుగా బిల్డప్ ఇస్తున్నారని మంత్రి దుర్గేష్ ఆగ్రహించారు. ఆర్థిక సమస్యలతో మూలనపడ్డ కాలేజ్ లను మళ్లీ పిపిపి విధానంలో పట్టాలు ఎక్కించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు.

**విచిత్రంగా జగన్ తీరు**

సెల్ఫ్ ఫైనాన్స్ విధానమని మెడికల్ సీట్ల ఫీజును రూ.12 లక్షలు చేసి అమ్మకానికి పెట్టే విధానాన్ని తెచ్చిన జగన్ రెడ్డి నేడు పీపీపీ విధానాన్ని తప్పు పట్టడం విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. తాము 17 మెడికల్ కాలేజీలు కడితే కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేస్తుందని జగన్ చేస్తున్నది విష ప్రచారం అని ఆగ్రహించారు. వైసీపీ ప్రభుత్వంలో మార్కాపురం కాలేజీని 17 శాతం, మదనపల్లె కాలేజీని 12 శాతం, పులివెందుల కాలేజీని 77 శాతం, ఆదోని కాలేజీ కేవలం 15 శాతం మాత్రమే పూర్తి చేశారని వివరించారు. 17 కాలేజీలు తెచ్చాను అని చెప్పుకున్న జగన్ ఒక్క మెడికల్ కాలేజీని సైతం స్పష్టం చేశారు. అన్ని కాలేజీలకు కలిపి రూ.8,500 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా వైసీపీ హయాంలో కేవలం 17శాతం మాత్రమే ఖర్చు పెట్టారని వివరించారు.వైసీపీ హయాంలో 5 కాలేజీలు నిర్మించినట్లు చెప్పుకొంటున్న కాలేజీల్లోనూ క్లాసులు సైతం ప్రారంభం కాలేదని, కనీసం సిబ్బందిని కూడా నియమించలేదని చెప్పారు. హాస్టళ్లు అందుబాటులో లేవని, అడ్మినిస్ట్రేషన్ విధానం లేదని పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో అరకొర వసతులతోనే కళాశాలలు ప్రారంభమయ్యాయన్నారు. ఇవే ఇలా ఉంటే మిగతా వాటి పరిస్థితి ఏంటని మంత్రి దుర్గేష్ వైసీపీని ప్రశ్నించారు.

**పాడేరులో కాలేజ్ ఓపెన్**


కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024-25లో పాడేరులో మెడికల్ కళాశాల ప్రారంభించిన విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. అదే విధంగా మార్కాపురం, ఆదోని, మదనపల్లె, పులివెందుల, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుకొండ కళాశాలల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మిగిలిన 10 కళాశాలలను వేగంగా పూర్తిచేసి, వైద్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి రెండు దశల్లో పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల కళాశాలలను వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చే పనిలో ప్రభుత్వం ఉందన్నారు.

నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) నిబంధనలకు అనుగుణంగా కాలేజీలను అప్‌గ్రేడ్ చేసి, ఏడాదిలో కనీసం ఒక్కో కాలేజ్ లో 100 ఎంబీబీఎస్ సీట్లతో కళాశాలను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. ఓ వైపు కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు పూర్తి చేసి సీట్లు అందుబాటులోకి తెస్తుంటే ప్రైవేట్ పరం అంటూ గగ్గోలు చేస్తున్న వైసీపీకి విద్యార్థుల భవిష్యత్ పట్టదా? అని మంత్రి దుర్గేష్ నిలదీశారు. వైద్య విద్య పేద విద్యార్థులకు దూరం అవుతుందని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని మంత్రి అన్నారు. మొన్నటి వరకు రాజధాని మునిగిందని, విజయవాడను మళ్లీ వరదలు ముంచెత్తాయని విష ప్రచారం చేసిన వైసీపీ తాజాగా మళ్లీ మెడికల్ కాలేజీలపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అన్నీ తెలిసినా కూడా వైసీపీ నేతలు జగన్ రెడ్డి ఏదో చేశాడని చెప్పుకోవడానికి తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. పేద విద్యార్థులకు తీరని ద్రోహం చేసింది వైసీపీ అని అన్నారు. కట్టని మెడికల్ కాలేజీలకు వైసీపీ నేతలు ఎందుకంత హడావిడి చేస్తున్నారో వారికే తెలియాలని మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**మెడికల్ కాలేజీలపై వైసీపీ విషం - మంత్రి డీఎస్ బీవీ స్వామి**

మెడికల్ కాలేజీలపై వైసీపీ విషం చిమ్ముతోందని మంత్రి డీఎస్ బీవీ.స్వామి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల నిర్మాణానికి వైసీపీ హయాంలో ఒక్క పైసా ఇవ్వలేదు అన్నారు. ఆస్పత్రులకు బకాయిలు పెట్టి ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారని ఆరోపించారు. వైసీపీ కావాలనే దిగజారుడు రాజకీయాలు చేస్తోందన్నారు. వైసీపీ నేత బొత్స సత్యనారాయణ ఏనాడు సత్యాలు మాట్లాడరు అని అన్నారు.

## ఒంటి గంటకే శ్రీశైలం ఆలయం మూసివేసిన అధికారులు



**శ్రీశైలం, (నినాదం):** చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత శ్రీశైలం ఆలయాన్ని మూసివేశారు. చంద్ర గ్రహణం ఇవాళ రాత్రి 9.56 గంటలకు ప్రారంభమై రాత్రి 1.26 గంటలకు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఇవాళ మధ్యాహ్నం వరకు భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించారు. స్పర్శ దర్శనం పూర్తిగా నిలిపివేశారు. శ్రీశైలం ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలు, పరోక్ష సేవలు, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం పూర్తిగా నిలిపివేశారు. సాక్షి గణపతి, హఠకేశ్వరం, పాలధార పంచధార, శిఖరేశ్వరం మొదలైన పరివార ఆలయాల ద్వారాలను కూడా మూసివేశారు. రేపు అనగా సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయ ద్వారాలను తెరచి ఆలయ శుద్ధి, సంప్రోక్షణ జరిపించిన తర్వాత శ్రీస్వామి అమ్మవార్లకు ప్రాతఃకాల పూజలు జరిపిస్తారు. ఉదయం 7.30 గంటల నుంచి స్వామి అమ్మవార్లకు మహా మంగళహారతులను జరిపిస్తారు. మహా మంగళహారతుల సమయం నుంచి అనగా, ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.15 గంటల వరకు భక్తులందరికీ అలంకార దర్శనం కల్పిస్తారు. సెప్టెంబరు 8 వ తేదీ నాటికి ఆన్‌లైన్‌లో శ్రీస్వామివారి స్పర్శదర్శనం, విరామదర్శనం టికెట్లు పొందిన భక్తులకు మధ్యాహ్నం 2.15 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం కల్పిస్తారు. తిరిగి సాయంత్రం 5.30 గంటల నుంచి 9 గంటల వరకు అలంకార దర్శనాలు కొనసాగుతాయి. ఆన్‌లైన్ ద్వారా శ్రీస్వామివారి స్పర్శదర్శనం, విరామ దర్శనం టికెట్లు పొందిన భక్తులకు రాత్రి 9 గంటల నుంచి స్పర్శ దర్శనాలు కల్పిస్తారు. కాగా, ఆలయాన్ని మూసివేసిన కార్యక్రమంలో ఈవో ఎం.శ్రీనివాసరావు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు శివప్రసాద్ స్వామి, పలువురు అర్చకస్వాములు, వేదపండితులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.హరిదాసు, స్వామివారి ఆలయ పర్యవేక్షకులు ఎం.రవికుమార్, అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు జి.రవి, ముఖ్య భద్రతాధికారి బి.శ్రీనివాసరావు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## నేను పోటీ చేస్తున్నది రాజకీయ పదవికి కాదు..

### తెలుగు రాష్ట్రాల పార్టీలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి రిక్వెస్ట్



**న్యూఢిల్లీ, (నినాదం):** తెలుగు రాష్ట్రాల రాజకీయ పార్టీలకు ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కీలక పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'తెలుగు రాష్ట్రాల పార్టీలు పునరాలోచించుకోవాలి. తెలుగువారి ఆత్మగౌరవం ఎక్కడికి పోయింది?. తెలంగాణ అస్థిత్వం ఏమైపోయింది?. నేను పోటీ చేస్తున్నది రాజకీయ పదవికి కాదు.. రాజ్యాంగ పదవికి. ఎన్డీయే కూటమి అభ్యర్థికే తమ మద్దతు అని వైసీపీ స్పష్టంగా చెప్పింది. టీడీపీ, బీఆర్ఎస్ నుంచి స్పందన లేకపోవడం శోచనీయం' అని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఇదిలా ఉంటే.. సుదర్శన్ రెడ్డి తెలుగు వ్యక్తి అని.. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కావడంతో మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. కానీ, కేటీఆర్ దీనిని తిరస్కరించారు. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ బీసీ అభ్యర్థిని ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నించారు. దీంతో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి బీఆర్ఎస్ మద్దతు ఇచ్చే అవకాశాలు కనిపించడం లేదని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

## కర్ణాటకలోని శ్రీ ఆదిచుంచనగిరి క్షేత్రాన్ని సందర్శించిన మంత్రి లోకేష్



**అమరావతి, (నినాదం):** కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ప్రముఖ సామాజిక- ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. 18 వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మఠం జ్ఞానానికి, భక్తికి, సేవకు చిహ్నం. ఈ సందర్భంగా క్షేత్రంలోని శ్రీ కాలభైరవేశ్వర స్వామివారిని దర్శించుకుని మంత్రి నారా లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మఠం 72వ పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ ఆశీర్వాదం పొందారు. మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడి కల్ కాలేజ్, హాస్పిటల్, యూనివర్సిటీ ను మంత్రి నారా లోకేష్ సందర్శించారు. అనంతరం మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంవిత్ పాఠశాలల గురించి ప్రత్యేకంగా అడిగితెలుసుకున్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా 6 వ తరగతి నుండి ఇంటర్ వరకూ అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నాం అని మఠం నిర్వాహకులు తెలిపారు. అంతే కాకుండా ఇంటర్ పూర్తయిన తరువాత ఏ రాష్ట్రంలో డిగ్రీ చదవాలి అనుకున్నా మఠం ఆర్థిక సహాయం అందిస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పేద విద్యార్థులకు ఉపయోగపడేలా సంవిత్ పాఠశాల ప్రారంభించాలని మంత్రి నారా లోకేష్ కోరగా పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ అందుకు అంగీకరించారు.

# ఆరోగ్య సంరక్షణలో ఫిజియోథెరపీ విప్లవం

## శరీర కదలికతో శాశ్వత ఆరోగ్యం... ఫిజియోథెరపీ సందేశం




ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8న ప్రపంచ శారీరక చికిత్స దినోత్సవాన్ని జరుపు కుంటారు. ఈ దినోత్సవాన్ని 1996లో ప్రపంచ ఫిజియోథెరపీ సమాఖ్య అధికారికంగా ప్రకటించింది. నిజానికి ఈ సమాఖ్య 1951లోనే సెప్టెంబర్ 8వ తేదీన స్థాపించ బడింది. అందువల్ల ఈ తేదీకి విశేషమైన ప్రాధాన్యం కలిగింది. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ యొక్క శాస్త్రీయ ప్రాముఖ్యతను, ప్రజల ఆరోగ్య రంగంలో దీని పాత్రను ప్రపంచానికి తెలియ జేయడం ప్రధాన ఉద్దేశం. ఫిజియోథెరపీ ఆధునిక వైద్య విధానంలో ఒక ముఖ్యమైన విభాగం. ఇది శరీర కదలికల ఆధారంగా వ్యాయామం, మాన్యువల్ థెరపీ, నాడీ ఉద్దీపన పద్ధతులు, పరికరాల వినియోగం వంటి శాస్త్రీయ మార్గాల ద్వారా వ్యాధులు, గాయాలు, దీర్ఘకాలిక నొప్పుల నుండి ఉపశమనం కలిగించే వైద్యశాస్త్రం. గాయం తర్వాత పునరుద్ధరణ మాత్రమే కాకుండా దీర్ఘకాలిక వ్యాధుల నివారణ, శస్త్రచికిత్సల అనంతర పునరావాసం, క్రీడాకారుల శారీరక పనితీరు మెరుగు పరచడం, వృద్ధాప్యంలో శక్తి నిలుపుదల, పక్షవాతం వచ్చినవారికి మళ్లీ నడక నేర్పించడం, ఊపిరి తిత్తులు మరియు గుండె సమస్యల పరిష్కారం వంటి విభిన్న కోణాలలో ఇది అపారమైన సేవ చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 1.7 బిలియన్ మంది కండరాలు, ఎముకలు, కీళ్ళ సమస్యలతో బాధ పడుతున్నారు. వీరిలో సగానికి పైగా ప్రజలు సరైన పునరావాస సేవలు పొందక పోవడం వల్ల శాశ్వత సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం మిలియన్లాది మంది రోడ్డు ప్రమాదాలు, స్ట్రోక్‌లు, మధుమేహం, వయోభారం వంటి కారణాలతో కదలిక సమస్యలకు గురవుతున్నారు. ఫిజియోథెరపీ వీరిలో చాలా మందికి మళ్లీ సాధారణ జీవన విధానం లోకి రావడానికి సహకరిస్తోంది. ఈ శాస్త్రం యొక్క అసలు బలమే కదలికను శాస్త్రీయంగా తిరిగి సాధించడం. అందుకే దీనికి "మూవ్మెంట్ ఈజ్ లైఫ్" అనే మంత్ర వాక్యం సరైన ప్రతిబింబంగా నిలుస్తుంది. భారత దేశంలో ఫిజియోథెరపీ రంగం గత రెండు దశాబ్దాల్లో విశేషంగా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం 500కుపైగా వైద్య కళాశాలలు, విశ్వ విద్యాలయాలు %డీగ్రీ, పీజీ% కోర్సులను అందిస్తున్నాయి. దేశంలో మూడున్నర లక్షలకు పైగా నమోదు చేసిన ఫిజియోథెరపిస్టులు సేవలందిస్తున్నారు. ప్రతి మెట్రో నగర ఆసుపత్రిలో ప్రత్యేక ఫిజియోథెరపీ విభాగం ఏర్పాటు చేయడం తప్పని సరిగా మారింది. క్రీడా రంగంలో ఐపీఎల్, హాకీ, ఒలింపిక్స్ వంటి క్రీడా జట్లకు ప్రత్యేక ఫిజియోథెరపీ బృందాలు పనిచేస్తున్నాయి. అలాగే వృద్ధాప్యంలో సంరక్షణ అవసరాలు పెరుగుతున్న తరుణంలో "హోమ్ ఫిజియోథెరపీ" సేవలు విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నాయి. చిన్న పట్టణాలు, గ్రామాల్లో కూడా ఇప్పుడు ఈ సేవల అవసరాన్ని ప్రజలు గుర్తించ సాగారు. ప్రపంచ ఫిజియోథెరపీ సమాఖ్య ప్రతి సంవత్సరం ఒక ప్రధాన అంశాన్ని ప్రస్తావిస్తూ ఆ అంశంపై ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. 2025 సంవత్సరానికి ప్రధాన అంశంగా 'అనే విషయాన్ని ఎంచుకున్నారు. దీర్ఘకాలిక నొప్పులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అత్యంత సాధారణ ఆరోగ్య సమస్యలలో ఒకటిగా మారాయి. ప్రతి ఐదుగురిలో ఒకరు నడుము, మోకాళ్ళు, మెడ నొప్పులతో బాధపడుతున్నారని తాజా అంచనాలు చెబుతున్నాయి. మందులతో కేవలం తాత్కాలిక ఉపశమనం పొందగలిగిన ఈ సమస్యలను శరీర భంగిమల మార్పులు, క్రమబద్ధమైన వ్యాయామం, పునరావాస పద్ధతులు, థెరప్యూటిక్ టెక్నిక్స్ ద్వారా శాశ్వతంగా నియంత్రించ గలమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ రంగంలో ఫిజియోథెరపీ ప్రాముఖ్యత మరింతగా పెరుగుతోంది. సెప్టెంబర్ 8న ప్రపంచ వ్యాప్తంగా విద్యా సంస్థలు, ఆసుపత్రులు, ఫిజియోథెరపీ సంఘాలు ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య ర్యాలీలు, సదస్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహిస్తాయి. పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతారు. స్ట్రోక్, మధుమేహం, వృద్ధాప్య సమస్యలు, క్రీడా గాయాల వంటి అంశాలపై ప్రజలకు సలహా కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ప్రజలకు వ్యాయామం, సరైన శరీర భంగిమ, క్రమశిక్షణ, కదలికల ప్రాముఖ్యత గురించి వివరిస్తారు. ప్రపంచ శారీరక చికిత్స దినోత్సవం కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు. ఇది ఆరోగ్య సంరక్షణలో ఫిజియోథెరపీ వృత్తి స్థానం, భవిష్యత్తు దిశను ప్రతిబింబించే ఒక విశ్వ వేదిక. శారీరక కదలికే జీవన శక్తి, దాన్ని శాస్త్రీయంగా వినియోగించి జీవన నాణ్యతను మెరుగు పరచే మార్గం ఫిజియోథెరపీ అని ఈ రోజు మనకు స్పష్టంగా గుర్తు చేస్తుంది. ఆధునిక సాంకేతికతల ప్రభావంతో కదలికలు తగ్గుతున్న తరుణంలో మనం వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలి. చిన్ననాటి నుంచే శారీరక చైతన్యాన్ని పెంపొందించు కోవాలి. వ్యాధులు రాకముందే నివారణ చర్యలు చేపట్టడం, వ్యాధుల అనంతరం సమర్థవంతమైన పునరావాసం సాధించడం వంటి లక్ష్యాలకు ఫిజియోథెరపీ మార్గదర్శి. అందువల్ల సెప్టెంబర్ 8 మనకు అందించే అసలు సందేశం ఒక్కటేకదలికే జీవం, క్రమశిక్షణే ఆరోగ్యం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**

## ఆడపిల్ల యుద్ధ గాథా

ప్రతి నెలా శరీరం గాయపడుతుంది...
మానసికంగా కృంగిపోతుంది...
అయినా చిరునవ్వుతో నిలిచేది ఆడపిల్ల ధైర్య గాథ...
నెలసరిని అపవిత్రం అంటున్న సమాజమా...
మీ పుట్టుక రహస్యం మేమే...
మా రక్తాన్ని తిరస్కరిస్తే...
మీ ఉనికినే తిరస్కరించినట్టే...
ఆడపిల్ల రక్తం నిశ్శబ్దంగా కారుతుంది...
అది బాధే ...కానీ దానిలో ఓ బలముంది...
ప్రపంచమంతా మాట్లాడకపోయినా...
అది సృష్టి కవిత్వమే...
నెలసరి అంటేనే శాపం అంటున్న సమాజం...
తన పుట్టుక వెనుక ఈ రక్తమే
ఉందని ఎందుకు గుర్తించట్లేదు...?
నెలసరి ఒక రహస్యం కాదు...
ప్రకృతిచే పొందిన ఒక వరం...
ఇది ఒక శాపం కాదు..సృష్టికి మూలం....
ప్రతి చుక్కలో ఉజ్వల భవిష్యత్తు దాగుంది...
అయినా ఈ పాడు సమాజం
దాన్ని దాచమంటుంది...
వాళ్ళు చెప్పిందే నిజం అయ్యుంటే,
ఈపాటికి మీరంతా
ఈ భూమి మీద దాచబడినవాళ్ళేగా...
శిల నొప్పిని ఓర్చుకుచుకుంటేనే
శిల్పం అవుతున్నట్టుగా...
వేలనొప్పులు శరీరాన్ని అతలాకుతలం
చేస్తున్నా .. ఆడపిల్ల ప్రపంచాన్ని సృష్టిస్తుంది...
మాటలతో నెలసరి మురికిగా
మార్చే ఈ సమాజం...
అదొక రహస్యమని చెప్పమనే
దుర్మార్గులు ఉన్నంతకాలం
ప్రతి ఆడపిల్ల మనస్సు గాయపడుతూనే ఉంటుంది...
ప్రతి నెల వెనుక ఒక గాథ ఉంటుంది...
ప్రతి చుక్క వెనుక ఒక జీవం ఉంటుంది...
ప్రతి ఆడపిల్ల తట్టుకునే నొప్పే...
ఒకరోజు చరిత్రను సృష్టిస్తుంది...
ప్రపంచానికి అదొక చిన్న విషయమే కావచ్చు ...
కానీ ఆడపిల్లకి అదొక నిశ్శబ్దపు యుద్ధం...
ఈ యుద్ధంలో ప్రతి ఆడపిల్ల గెలుస్తూనే ఉంటుంది...
ప్రతి నెలా... ప్రతి క్షణం...
ఆడపిల్ల ప్రతి నెల తన శరీరాన్ని
కత్తిపోట్లతో యుద్ధం చేస్తూ...
చివరకు తన రక్తముతోనే
సుతిమెత్తని జీవాన్ని సృష్టిస్తుంది కదా...!!
సమాజమా ఇప్పటికైనా ఆడపిల్లని గౌరవించు...
లేకపోతే నీకే ప్రమాదమని గుర్తుచేస్తున్నా....



**రచన సాకు...**
**ద్వితీయ సంవత్సరం విద్యార్థిని...**
**హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం...**

## ప్రజాకవి కాళోజి

వివక్షత ఎక్కడున్నా వ్యతిరేకించాడు, మంచిని స్వాగతిం చాడు, అన్యాయం, అణిచివేతలపై తిరగబడ్డాడు. తెలం గాణ వైతాళికుడని పేరు గన్నాడు. ఈ నేల సాంస్కృతిక వారసత్వంలో నుండి ఎదిగిన మహనీయుడే కాళోజి, 09/ 09/1914, కాళోజి రట్టహళ్ళి అనే ఊరిలో పుట్టాడు. ఇది బీజాపూర్ జిల్లాలో ఉన్నది. కాళోజి చిన్నతనంలో వీరి కు టుంబం కొన్నేండ్లు మహారాష్ట్రలోని 'సాయిరాం'అనే గ్రా మంలోను, కొంతకాలం తెలంగాణలోని ఇలెందు తాలూకా 'కారేపల్లి' గ్రామంలోను నివసించింది. 1917 వరకు కాళోజి కుటుంబం హనుమకొండ లో ఉండేది. తర్వాత మడికొండకు మారడం జరిగింది. తర్వాత కాళోజి అన్న రామేశ్వర రావు, న్యాయ శాస్త్రం, చదవడానికి హైదరా బాద్ పోవలసి వచ్చింది. దాంతో కాళోజి పాతబస్తీలోని చౌమహల్లా కాన్గీబడీల సెకండ్ ఫారం లో చేరాడు. తర్వాత సుల్తాన్ బజార్ లోని రెసిడెన్సి మిడిల్ స్కూల్లో చేరాడు. ఉన్నత విద్య కోసం 1934 లో వరంగల్ కాలేజీ యేట్ హై స్కూల్లో ఇంటర్మీడియట్ లో ప్రవేశించాడు. 1939లో "లా" పూర్తి చేశాడు. కాళోజి నిరంతర ఉద్యమ జీవి తన కాలంలో జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నా రు. ప్రతి విషయాన్ని ప్రశ్నించాడు. స్వాతంత్ర ఉద్యమం లో పాల్గొన్నాడు. రజాకార్ల నెదురించి జైలు జీవితం గడిపాడు. నిజాం రాజును ఎదిరించాడు. తెలంగాణ ప్రత్యే క రాష్ట్రం కొరకు కూడా పోరు చేసినటువంటి వ్యక్తి కాళోజి తనకోసం కాకుండా, ఇతరుల బాగు కోసం పోరాడే తత్వం- సామాజిక కలిగి ఉన్న కాళోజి. తెలంగాణ పక్షాన నిలిచి తాడిత, పీడిత ప్రజల గుండెల్లో కొలువైన కవి కాళో జి. మాటలలో, చేతులలో , ఆలోచనలలో, ఆవేదనలో, వేష భాషలలో, ప్రవర్తనలో, తెలంగాణ స్వరూపం సంపూర్ణంగా కనిపిస్తుంది. దాశరథి "తెలంగాణ ఆధునిక సాహిత్య ముఖ ద్వారం కాళోజీ అని తన కవిత్వాన్ని ప్రజల జీవి తాల్లోకి పేరుపొందించిన వాడు కాళోజీ అని పేర్కొన్నాడు. సమాజ గొడవను తన గొడవగా చేసుకొని "నా గొడవ "పేరుతో అనేక కవితలు రాసి వాటిని ఎనిమిది సంపుటా లుగా విలువరించాడు. ఆయన దృష్టిలో భాష రెండు రకా లుగా ఉంటుంది. ఒకటి "బడి పలుకుల భాష" రెండవది జనం నిత్య వ్యవహారముల వాడే "పలుకుబడుల భాష" ఒక రకంగా చెప్పాలంటే మొదటిది గ్రాంధిక భాష. రెండవ ది వ్యవహారిక భాష. ఈ వ్యవహారిక భాష జీవనభాష.ఏ భాషకైన జీవదాతువు మాండలికమే. కథల్లో స్వచ్ఛత, సూటిదనం, నచ్చని విషయాలపై స్పష్టంగా కనిపి స్తుంది. "అన్యాయాన్ని ఎదిరించినోడే తనకు ఆరాధ్యుడని చెప్పాడు" ప్రజాస్వామ్యంలో ఓటుకు చాలా విలువ ఉంటుం దని భావించాడు. ఓటు హక్కు ప్రజాస్వామిక మైనదని ప్రకటిస్తూ మెడలో బోర్డు వేసుకొని తిరిగాడు. స్వేచ్ఛ ప్రవృత్తి ప్రవర్తనలో కనిపిస్తుంది. వ్యక్తిత్వం, స్వేచ్ఛ అని రెండు ప్రధాన విషయాలను మనిషి కోల్పోకూడదని చెప్పా డు. ప్రజల వైపుగా కవిత్వం వినిపించి నిజాం రాజును ఎదిరించాడు. నిరంకుశ ప్రభుత్వాన్ని ధిక్కరించాడు. అందుకే ఆయన ఉద్యమ కవి. బ్రతుకంతా దేశంగా, ప్రజలుగా, ఉద్యమాలుగా బతికిన, ప్రజాకవి కాళోజి నారాయణరావు.తన సామాజిక జీవితం ద్వారా ఆయని చ్చిన స్ఫూర్తి భావప్రసారం ముందు తరాలకు శక్తినిస్తుంది. ఆయన జీవితం, కవిత్వం భావితరాలకు ఆదర్శం.

**దేవులపల్లి రమేష్, సిద్దిపేట, నంగునూర్, 9963701294.**

# తెలంగాణలో పర్యాటక రంగం తీరుతెన్నులు చారిత్రక స్థలాలు

భారతదేశం లాగానే తెలంగాణ రాష్ట్రం కూడా అతి పురాతన ప్రాచీన చారిత్రక సంపద వారసత్వం సంస్కృతి సాంప్రదా యాలను కొనసాగిస్తూ వస్తున్న ప్రాంతం. ఆర్యులకు పూర్వ నుండి ఈ ప్రాంతంలో వైదిక తత్వాలు జైన బౌద్ధ మతాలు దాదాపు 2000 సంవత్సరాలకు పూర్వం నుండి విరసిల్లాయి. భారతదేశంలో 29వ రాష్ట్రంగా అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్తున్న తెలంగాణ రాష్ట్రం పర్యాటక రంగానికి విశేషమైన ప్రాధాన్యత నిచ్చి ప్రణాళిక అబద్ధంగా వనరులను అన్నిటినీ వినియోగంలోకి తీసుకురావడానికి ఏనలేని కృషి చేస్తుంది. 2014వ సంవత్సరంలో ఏర్పడ్డ రాష్ట్ర నూతన ప్రభుత్వం గతంలో విస్మరించిన చారిత్రక ప్రాధాన్యత ఉన్నప్పటికీ మరుగున పడిన చారిత్రక వారసత్వ సంపదను కోటిలింగాలతో సహా ప్రాచీన జైన బౌద్ధ క్షేత్రాలను పరిరక్షించుకుంటూ అభివృద్ధి చేస్తూ పర్యాటక క్షేత్రాలుగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ రంగంలో ఎంతో అభివృద్ధి సాధించవలసిన తెలంగాణ పర్యాటకశాఖ దేశ విదేశీ పర్యాటకులు విశేషంగా ఆకర్షిస్తుంది. ప్రభుత్వం ఈ రంగంలో తక్కువ కాలంలో ఎక్కువ ప్రగతిని సాధించడం వల్ల తెలంగాణ పర్యాటక రంగం అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది దేవాలయ కట్టడాలు బౌద్ధ స్థూపాలు విహారాలు విలక్షణ వాస్తు ప్రభిమేంచే వివిధ ఆలయాలు ఇస్లామిక్ కట్టడాలు క్రైస్తవ చర్చులు మనస్సును ఆహ్లాద పరుస్తాయి. జలపాతాలు ప్రకృతి రమణీయ సంతరించుకున్న సరస్సులకు నిలయమైన తెలంగాణ రాష్ట్రం పర్యాటకుల్ని విశేషంగా ఆకర్షించడానికి నూతన విధాన నిర్ణయాలతో ముందుకు సాగుతుంది. తెలంగాణలోని పర్యాటక స్థలాలను మూడు ముఖ్య విభాగాలుగా విభజించవచ్చు. 1. చారిత్రక స్థలాలు కట్టడాలు సాంస్కృతిక కేంద్రాలు. 2. యాత్ర స్థలాలు ఆధ్యాత్మిక కేంద్రాలు. 3. ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ సుందర ప్రదేశాలు. తెలంగాణ పర్యాటక రంగం పది జిల్లాల్లో విస్తరించి ఉన్నది హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్ ,నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్ ,మెదక్ మహబూబ్నగర్ జిల్లాలు. హైదరాబాద్ 400 ఏళ్ల క్రితం కుతుబ్షాహీల పాలనలో నిర్మించిన అద్భుతమైన నగరం తెలంగాణకు నడిబొడ్డున ఉన్న ఈ నగరం తెలంగాణ రాజధాని ఈ నగరం. అనేక చారిత్రక ప్రాచీన కట్టడాలకు నిలయం. హైదరాబాద్ కు కొద్ది దూరమైన వరంగల్ జిల్లా చారిత్రక సాంస్కృతిక కేంద్రంగా కాకతీయుల పాలన వైభవానికి ప్రతీకలుగా నీటికీ అనేక కోటలు దేవాలయాలు సరస్సులు దర్శనమిస్తాయి. ఈ జిల్లాలలోని ఆలయాలలో ఆనాటి శిల్పకళా సంపద ఉట్టిపడమే కాకుండా చరిత్ర నిక్షిప్తం చేసుకున్న వైనాన్ని కూడా ఏకకాలంలో మన వీక్షించే అవకాశం ఉంటుంది. కాకతీయ సామ్రాజ చరిత్రను వరంగల్ ముఖ ద్వారంగా నిలుస్తుంది. "వరంగల్ ఇస్ ద గేట్ వే ఆఫ్ ద హిస్టరీ ఆఫ్ కాకతీయ డైనాస్టీ" అని చరిత్రకారులు పేర్కొన్నారు. వేయి స్తంభాల గుడి రామప్ప దేవాలయం శిల్లలోని తులచిన వైభవాన్ని చూడవచ్చు. వరంగల్ కోట నిజామాబాద్ కోట మెదక్కోట ఎలగందుల కోట (కరీంనగర్) గద్వాల్ (మహబూబ్నగర్) కోట మొదలైన ఒకప్పటి పరిపాలన కేంద్రాలుగా అప్పటి కళా సంపదకు ప్రతీకలుగా నిలిచాయి. ఇప్పటికీ అవి గత వైభవానికి తీపి గుర్తులుగా బాసిల్లుతున్నాయి. ప్రస్తుతం వీటిని ప్రధానమైన టూరిస్ట్ కేంద్రాలుగా చేయడానికి రాష్ట్ర పర్యాటకశాఖ అనేక చర్యలు చేపట్టింది. దక్కన్ పీఠభూమిలో భాగమైన తెలంగాణ అనేక సహజసిద్ధమైన ప్రకృతి రమణీయ దర్శనీయ స్థలాలకు కానాచి అని చెప్పవచ్చు. దట్టమైన అటవీ సంపద ఎత్తైన పర్వత శ్రేణులలో అందమైన జలపాతాలతో తెలంగాణ నిక్షిప్తమై ఉంది. అదిలాబాద్ జిల్లాలో ఎత్తైన పర్వతశ్రేణుల నుంచి జాలువారే కుంటల జలపాతం అమెరికాలో నయాగారా జలపాతాన్ని తలపిస్తుంది కుంతల జలపాతం సందర్శకులకు ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులను ఆకర్షిస్తుంది నల్లగొండ జిల్లాలో కృష్ణా నదిపై నిర్మించిన ఎత్తైన ప్రాజెక్టు నాగార్జునసాగర్ కూడా దర్శనీయ స్థలాల్లో ముఖ్యమైనవి ప్రకృతి సిద్ధమైన మానవ నిర్మిత సరస్సులు తెలంగాణ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి వాటిలో ముఖ్యమైనది లక్నవరం సరస్సు పాకాల సరస్సు కడెం ప్రాజెక్టు నిజాంసాగర్ అలీ సాగర్ సరస్సుల ముఖ్యమైనవి తెలంగాణలో విస్తరించిన దట్టమైన అటవీ ప్రాంతంలో జంతు సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి వాటిలో అలీ సాగర్ జింకల పార్క్ జంతు సంరక్షణ కేంద్రం ఏటూరు నాగారంలోని ఉంది కవ్వాల్ అటవీ సంరక్షణ కేంద్రం జన్నారం అదిలాబాదులో ఉంది హరిని వనస్థలి హయత్ నగర్ మండల్ లోని రంగారెడ్డి జిల్లాలో ఉంది ఇది హైదరాబాదుకు అతి సభ్యపంలోని వనస్థలిపురం దగ్గరలో ఉంది మెదక్ జిల్లాలోని సంగారెడ్డి సమీపంలో మంజీరా పక్షుల కేంద్రం వరంగల్ జిల్లాలోని పాకాల జంతు సంరక్షణ కేంద్రం మెదక్ జిల్లాలోని పోచారం జింకల పార్కు ప్రాణహిత జంతు సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి శివరాం జంతు సంరక్షణ కేంద్రం అదిలాబాద్ జిల్లాలో ఉండగా షామీర్పేట జింకల పార్కు రంగారెడ్డి జిల్లాలో ఉంది. తెలంగాణలోని అనేక ప్రాచీన దేవాలయాలు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా చారిత్రక ప్రాముఖ్యత కలిగినవి దక్షిణ కాశీగా పేరు పొందిన వేములవాడ రాజా రాజేశ్వరి దేవాలయం చాళుక్య రాజులు నిర్మించారు. నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి కొండగట్టు అంజనేయ స్వామి ధర్మపురి నరసింహస్వామి కాళేశ్వరం శివాలయం బిర్లా కుటుంబీకులు పాలరాతతో నిర్మించిన బిర్లా వెంకటశ్వర స్వామి దేవాలయం చిలుకూరి బాలాజీ దేవాలయం హైదరాబాదుకు 25 కిలోమీటర్ల దూరంలో ఉంది హైదరాబాదులోని మక్కా మసీదు ఆసియా ఖండంలోని అతిపెద్దవి మెదక్ చర్చి దక్షిణ భారతదేశంలోని పెద్దవి వీటితోపాటు అనేక చర్చులు క్రైస్తవ ప్రార్థన మందిరాలు ఉన్నాయి దేవాలయాలలో అతి ప్రాచీనమైనది ప్రాధాన్యత సమితి నుంచి కున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం గోదావరి నదిలో సేవలు అందుకుంటుంది భద్రాచలంలోని ఈ దేవాలయం తో పాటు గోదావరి నది ప్రయాణం పాపికొండలు సీతమ్మ వారి పర్ణశాల పేరంటాలపల్లి మొదలైన పర్యాటకశాఖ వారి ప్యాకేజీ లో భాగంగా ఉన్నాయి ముఖ్యమైన దర్శనీయ స్థలం .ఎత్తైన కొండల్లో సన్నని పాయలాంటి జలపాతాలు పాపికొండలు దర్శనమిస్తాయి అదిలాబాద్ జిల్లాలోని జ్ఞాన సరస్వతి దేవాలయం దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధి పొందిన సరస్వతి దేవాలయం నల్గొండ జిల్లాలోని భువనగిరి పట్టణ వద్ద యాదగిరిగుట్ట ప్రస్తుతం యాదాద్రి అత్యంత ప్రాధాన్యత కలిగిన సంతరించుకుంది రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో యాదాద్రిని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించి సుందరంగా నిర్మించింది. పుణ్యక్షేత్రాలు తెలంగాణ చుట్టూ మణిహారం లాగా ఉండగా హస్తకళలు చేతివృత్తులు నగరశీకులకు తెలంగాణ పుట్టినిల్లు అగ్గిపెట్టెలో చీరలు ఇమిడించ వచ్చును నిరూపించిన సిరిసిల్ల చేనేత కేంద్రాలు పోచంపల్లి గద్వాల్ సిల్క్ చీరలకు ప్రసిద్ధి ఇక చీరలు అద్దకాలు వివిధ రంగులు డిజైన్ల కోసం ఈ కేంద్రాలు సందర్శించి పర్యాటకులతో రద్దీగా ఉంటాయి గోదావరి నది పరవాక ప్రాంతంలో నెలకొన్న సింగరేణి బొగ్గు గనులు ఎన్టిపిసి రామగుండం థర్మల్ పవర్ స్టేషన్లను పారిశ్రామిక పర్యాటక కేంద్రాలుగా విలాసిల్లుసున్నాయి చేర్యాల పెంబర్తి నిర్మల్ అదిలాబాద్ జిల్లాలోని నగిసి వెండి ఇత్తడి కొయ్యబొమ్మలపై పెయింటింగ్ వరకు కూడా పర్యాటకులను ఆకర్షిస్తుంది మతసామరస్యానికి లఘుక తత్వానికి ప్రతీక అయిన పీరీల పండుగలు బోనాలు బతుకమ్మ సమ్మక్క సారక్క జాతరలు కూడా పర్యాటక రంగాన్ని ఆకర్షిస్తున్నాయి విదేశాల్లో సైతం బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలని పర్యాటకశాఖ వీటిని అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణలో పెరుగుతున్న రద్దీని పర్యాటకులను మరింత నాణ్యమైన సేవలను అందించడానికి పర్యాటకశాఖ విశేషమైన కృషి చేస్తుంది.

**తెలంగాణలోని పర్యాటక కేంద్రాలు....**

చార్మినార్: హైదరాబాద్ను నిర్మించిన కూలీ కుద్బిష క్రీస్తుశకం 1591లో చార్మినార్ నగరం నడి బొడ్డున నిర్మించాడు. భూమి నుండి 48 మీటర్ల ఎత్తులో నాలుగు మినారాలను నిర్మించాడు. లోపల నుంచి ఉన్న మెట్ల ద్వారా పైకి వెళ్లి 40 నగర అందాలను విక్షించడానికి పర్యాటకులు ఉత్సాహాన్ని చూపుతారు.

**గోల్కొండ కోట:** భారతదేశంలోని కోటలోని అతి ప్రాచీనమైనది దీనిని 13వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారు తర్వాత కూలీ కుదిభిషాల పాలనలో ఈ కోటను ఏడు కిలోమీటర్ల విస్తీర్ణంతో పరిసరాలను విస్తరించారు.

**మక్కా మసీదు:** చార్మినార్ కు 200 గజాల దూరంలో దక్షిణ పడమర భాగంలో దీని మక్కా నుంచి తీసుకువచ్చిన ఇటుకలతో మధ్యభాగాన్ని నిర్మించడం వల్ల మక్కా మసీదు అనే పేరు వచ్చింది. కుదుభిషాకాలంలో ఇది మొదలైనప్పటికీ మసీద్ గోపురం మాత్రం ఔరంగాజేబు 1694లో పూర్తి చేశాడు. భారతదేశంలో అతిపెద్ద మసీదులో ఇది రెండవది ఇందులో ఒకేసారి 10000 మంది నమోదు చేసుకునే వీలుంది.

**యాదగిరిగుట్ట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీనిని యాదాద్రిగా ఇటీవల నామకరణ చేసి 100 కోట్లు కేటాయించి ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేసింది హైదరాబాద్ నుండి 70 కిలోమీటర్లు భువనగిరి పట్టణం నుండి 13 కిలోమీటర్ల దూరం ఉన్న యాదగిరిగుట్ట పవిత్రమైన దేవాలయం సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఇక్కడ రాయగిరి కొండపై అత్యద్భుతంగా వెలిసింది. విష్ణు భక్తుడు యాదవరాజు అనే ఈ గుట్టపై తపస్సు చేయడం వల్ల యాదగిరి అనే పేరు వచ్చినట్టు చెప్తారు గర్భగుడి చుట్టూ అడుగు బాగాన గుహలో ఉంది. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో 100 కోట్లు ఈ దేవాలయం అభివృద్ధికి కేటాయించింది చుట్టుపక్కల ప్రాంతం అభివృద్ధి చెందడం పాటు యాదగిరిగుట్టను యాదాద్రిగా మార్చారు రాష్ట్రంలోని ముఖ్యమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందింది.

**5. నాగార్జునసాగర్**: హైదరాబాదు నుండి 150 కిలోమీటర్ల దూరంలో ఉంది నాగార్జునసాగర్ ప్రపంచంలోని అతిపెద్ద కట్టడం దీని కింద పది లక్షల ఎకరాలు సాగుతుంది మానవ నిర్మిత నిర్మిత సరస్సులతోపాటు నగరం సాగరం మధ్యలో ఆకర్షణీయమైన నాగార్జునకొండ దీపం ఉంది ఇక్కడ ఉన్న మ్యూజియంలో వెలకట్టలేని బుద్ధుడు కాలనాటి స్మారక చిహ్నాలు కట్టడాలు అనేకం ఉన్నాయి. ఈ ఆనకట్ట నిర్మాణ సమయంలోకు వచ్చిన అనేక ఆనవాళ్లు చిహ్నాలు కూడా భద్రపరిచారు నాగార్జునసాగర్ రిజర్వాయర్ ఒడ్డున బుద్ధుడు కాలనీ గ్రామం నిర్మించబడింది పవిత్రమైన స్థూపాలు విహారాలు సన్యాసి మటాలు విశ్వవిద్యాలయం బలిపీఠం ఇక్కడ చూడవచ్చు విజయపురి పట్టణానికి 20 కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది.



**భువనగిరి కోట**: భువనగిరి కోట హైదరాబాదు నుండి 51 కిలోమీటర్ దూరంలో ఉంది 500 అడుగుల ఎత్తున ఉన్న 40 ఎకరాల విస్తీర్ణంలో అవేధ్యమైన ఈ కోటను 12వ శతాబ్దంలో పశ్చిమ చాళుక్య పరిపాలికుడు త్రిభువనమల్ల విక్రమాదిత్య నిర్మించాడు. విలక్షణమైన కోడిగుడ్డు ఆకారంలో ఉండే ఈ నిర్మాణం రెండు ప్రవేశ మార్గాల్లో ఉంటుంది వాటి వద్ద అనేక శిలలతో కాపలా ఏర్పాటు ఉంది కూడా చుట్టూ కందకం నేల తలుపులు ఆయుధ బండారం అశ్వశాలలు చెరువులు, బావులు మొదలవుతున్నాయి ఈ కూడను ప్రభుత్వం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసింది.

**నందికొండ:** కృష్ణానది ఒడ్డున ఉన్న నాగార్జునసాగర్ డ్యాం వద్ద ఉన్న ఒక చిన్న గ్రామం ఇక్కడ తవ్వకాలలో బయటపడ్డ స్థూపాలు బుద్ధుని కాలంలోని కట్టడాలు ఉన్నాయి వీటిని కేంద్ర ప్రథమ శాఖ మ్యూజియంలో ప్రదర్శిస్తున్నారు.

వరంగల్ కోట: అచ్చ అద్భుతమైన చారిత్రకమైన దీపం వరంగల్ కోట 13వ శతాబ్దంలో కాకతీయ చక్రవర్తి శ్రీ గణపతి దేవుని ద్వారా ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరిగింది. ఒకనాటి ప్రాచీన కట్టడం నిర్మాణశైలికి పేరుగాంచింది కట్టడం దిన నిర్మాణశయులకి పేరుగాంచింది 405 గోపురాలు నిలువెత్తు స్తంభాలు 19 కిలోమీటర్ల విస్తీర్ణం నిర్మించారు. స్వయం భూదేవ ఆలయ మధ్యభాగంలో నిర్వహించారు ఏకశిలా నగరాన్ని చుట్టూ ప్రహరీ గోడలు ఎత్తైన ద్వారాలు కమాన్లు నిర్మించారు.

**రామప్ప దేవాలయం:** రామలింగేశ్వరుని ఆలయం రామప్ప గుడిగ ప్రసిద్ధి చెందింది వరంగల్ కు 70 కిలోమీటర్ల దూరంలో పాలంపేట గ్రామంలో ఈ కోడి వెలిసింది కాకతీయ రాజులు నల్లరాతుల నిర్మించి వాస్తు శిల్పకలకు అత్యంత ప్రమాణమైంది ఈ దేవాలయం కర్ణాటకలోని కోయసల కాలంలో నిందించబడిన బేలూరు హెూలీ బిడులతో పోటీపడుతుంది ఈ దేవాలయాన్ని క్రీస్తు శకం 1213లో కాకతీయ ప్రభు గణపతి దేవుడు సేనాని చర్ల నిర్మించినట్టుగా ఇక్కడ శిరసాధనాలు తెలియజేస్తున్నాయి ఇక్కడ నాట్యమూర్తులు ప్రపంచ ప్రకృతిగాంచాయి కాకతీయుల కాలంలో ప్రతి దేవాలయం పక్కనే ఒక సరస్సు నిర్మించాలని నియమాన్ని పాటించారు. అందువల్ల గ్రామపద్యాలయానికి చేరువలో రామప్ప చెరువులు తవ్వించారు. వేయి స్తంభాల గుడి,: వేయి స్తంభాల గుడిని క్రీస్తు శకం 1663 సంవత్సరంలో రుద్రదేవుడు కాకతీయుల నైపుణ్యానికి అద్దం పడుతుంది. చాళుక్యుల కాలనాటి దేవాలయాల మాదిరిగా కట్టారు మూడు గోపురాలతో నక్షత్ర నమూనాతో శిల్పాలని తొలిచారు. ఈ దేవాలయం మహాశివుడు విష్ణువు సూర్యునికి అంకితం చేశారు. ఆరు అడుగుల ఎత్తులో నల్లటి గ్రానైట్ తో అందంగా చెక్కిన ఈ నంది ఈ ఆలయానికి అదనపు శోభ.

**భద్రాచలం:** ఖమ్మం నుండి 123 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఒకటి ఈ దేవాలయం గోదావరి నది తీరంలో ప్రకృతి సౌందర్యాల నడప ఉంది శ్రీరామ దర్శనానికి తపస్సు చేసిన భక్త శిఖామని బద్రుని ఆశీర్వదించడానికి శ్రీ మహావిష్ణువు శ్రీరామచంద్రుని అవతారంలో వైకుంఠం నుంచి వచ్చేసాడని పురాతన కథనాల వల్ల తెలుస్తుంది పునీతులను చేసి వరాల అందించడానికి భద్రాద్రి పైన శ్రీ రాముడు నివసిస్తాడని నమ్మకం బద్రుని పేరుని వెలసిన ఈ పుణ్యక్షేత్రమే భద్రాచలం శ్రీ సీతారామయ్య నాడు సీతారామ కళ్యాణం ఇక్కడ అత్యంత వైభవంగా జరుగుతుంది. నదులు స్నానం చేయడం వల్ల పుణ్యం వస్తుందని భక్తుల విశ్వాసం గోదావరి నది తీరాన పచ్చడే ప్రకృతి పంట పొలాల నడుమ ఈ ఆలయం ప్రవేశం ఎంతో రమనియంగా ఉంటుంది. ఇన్ని విశిష్టతలు ఉన్న తెలంగాణ ప్రాంతం పర్యాటక రంగంలో ఎనలేని అభివృద్ధి సాధిస్తూ తెలంగాణ పర్యాయకటకశాఖ వీటి అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణలో పెరుగుతున్న రద్దీని పర్యాటకులకు మరింత నాణ్యమైన సేవలను అందించడానికి పర్యాటకశాఖ విశేషమైన కృషి చేస్తే తెలంగాణ పర్యాటక రంగం ఒక వెలుగు వెలుగుతూ ఉందని ప్రజల భావన.


**వ్యాసకర్త: పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ బిఈడి ఎంసీజె, పిజిడిసిజే /(ఉస్మానియా యూనివర్సిటీ)**

## చందమామను వీక్షించండి

# అంధవిశ్వాసాలు విడనాడండి

### జనవిజ్ఞాన వేదిక తెలంగాణ గ్రహణాలు - అపోహలు, వాస్తవాలు అనే కరపత్రం ఆవిష్కరణ

సెప్టెంబర్ 7 రాత్రి 8.58 గం నుండి సెప్టెంబర్ 8 ఉ 2.25 గంట వరకు సంపూర్ణ చంద్రగ్రహణం (బ్లడ్ మూన్= రక్త చంద్రుడు) ఏర్పడుతుంది. ఈ గ్రహణకాలంలో చంద్రుడు వివిధ దశలలో వివిధ రూపాలలో కనువిందు చేయనున్నాడు. అయితే చంద్ర గ్రహణం రోజున, చంద్రుడిపై నేరుగా ప్రసరించే సూర్యకాంతిని మన భూమి నీడ అడ్డుకుంటుంది. భూ వాతావరణపు పొరల గుండా ప్రయాణించేటప్పుడు వడపోతకు గురియైన సూర్య కాంతిలోని ఎరుపు రంగు తప్ప , మిగిలిన రంగులన్నీ భూ వాతావరణంలోనే చెదిరిపోయి కేవలం నారింజ, ఎరుపు రంగులు మాత్రమే చంద్రుడిపై ప్రసరిస్తాయి. తిరిగి అవే నారింజ, ఎరుపు రంగులు భూమిపైకి పరావర్తనం చెందడంతో, అవే రంగులు మన కంటి వరకు చేరి, చంద్రుడు రక్త వర్ణం లో కనబడతాడు. ఈ చంద్ర ఉపగ్రహ విన్యాసాలను చూడటం ఎంతో కనువిందుగా ఉంటుంది. అలాగే ఈ సందర్భంలో గ్రహణాల పట్ల ప్రజలలో నెలకొని ఉన్న మూఢనమ్మకాలని తొలగించే దిశగా ప్రజలకు అవగాహన కలుగుతుంది. అదే క్రమంలో, 2025 సెప్టెంబరు 7న ఏర్పడే చంద్రగ్రహణం నాడు రాష్ట్ర వ్యాప్తంగా చంద్రుని మింగే రాహువు కేతువుల సొంగ (ఉమ్మి) ఈ దేవుళ్ల మీదా పడిమైలపడిపోతారని గుళ్ళు, గోపురాలు, దేవాలయాలు మూసివేస్తున్నారు. అంతేకాక ఆరోజు గర్భిణులు బయటతిరి గితే వారికి పుట్టే పిల్లలు మొర్రితో పుడతారని భయపెడు తున్నారు. మరికొందరు పట్టువిడుపు స్నానాలు ఆచరిస్తు న్నారు. ఆ సమయంలో ఏంతినకూడదు, ఏం చెయ్యకూడదని ఇప్పటికీ భయపెడుతూనే ఉన్నారు. వేల సంవత్సరాలుగా ఇదే తంతు జరుగుతుంది. అభివృద్ధి చెందిన సోషల్ మీడియాను కూడా ఇలాంటి అశాస్త్రీయ భావాలను వ్యాప్తి కొరకు వాడడం అభిలషణీయం కాదు. ఇవన్నీ మూఢనమ్మకాలు. వాటిని వదులుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. అనేక పాపులర్ సైన్స్ స్వచ్ఛంద సంస్థలు ఎన్నో సంవత్స రాలుగా నిరంతరం గ్రహణాల గురించి ప్రజల మధ్య అవగాహనా ప్రచారం సాగించినందువల్లే అనేక అంధ విశ్వాసాల నుండి పరిష్కారం సాధ్యమైనది. ఇటువంటి మూ ఢనమ్మకాలను ప్రచారం చేయడాన్ని ప్రభుత్వం ఆపాలి. ప్రతి పౌరుడు సామాజిక స్పృహ కలిగి, శాస్త్రీయ దృక్పథాన్ని పెం పొందించుకోవడం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి. మూఢ నమ్మకాల వ్యతిరేక చట్టాన్ని భారత ప్రభుత్వం తీసుకు రావా లని జనవిజ్ఞాన వేదిక డిమాండ్ చేస్తోంది. అందువల్ల ఈ గ్రహణ కాలంలో చంద్రుడిని చూసేందుకు వీలుగా యువత, విద్యార్థి, ఉపాధ్యాయ, మేధావి వర్గం కదిలి ఖగోళ జ్ఞానం కల్పించుటకు ఆకాశ దర్శనం (స్కై వాచ్) కార్యక్రమాలను నిర్వహించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే ఈ సందర్భంగా గ్రహణ వీక్షణం పట్ల ప్రజలలో నెలకొని ఉన్న భయాలను తొలగించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నాం.



జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ రూపొందించిన గ్రహణాలు- అపోహలు, వాస్తవాలు అనే కరపత్రంను రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యా సాగర్ ఆవిష్కరణ చేసి హయత్ నగర్ బస్టాండ్ సెంటర్ లో ప్రజలకు పంచి పెట్టారు. ఈసందర్భంగా గ్రహణ సమయం లో ఉన్న మూఢనమ్మకాలు, భయాలు తొలిగించుటకు గ్రహణ భోజనాలు ఏర్పాటు చేసి టీ, స్నాక్స్ సేవించారు. ఈ కార్యక్రమంలో ఎల్. బి. నగర్ డివిజన్ కమిటీ సభ్యులు..... కందాళ మల్లారెడ్డి, టేకుల శ్రీని వాస్ రెడ్డి, ఎమ్. శ్రీనివాస్ రెడ్డి, బి. విష్ణువర్ధన్, పి. సురేష్, పాల్గొన్నారు.

**విజ్ఞాన అభివందనాలతో,కనుకుంట్ల విద్యా సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు, జనవిజ్ఞాన వేదిక తెలంగాణ. 9849821212.**

### పొరపాటున కూడా ఈ టైమ్‌లో

## బీపీ చెక్ చేసుకోకండి.. ఆ రిస్క్ తప్పదు!



రక్తపోటు (బీపీ) స్థాయిలు రోజులో హెచ్చుతగ్గులకు లోనవుతాయి. శరీరంలోని సహజ చక్రాలు, శారీరక శ్రమ, వాతావరణ కారకాలు ఈ మార్పులకు కారణాలు. అందుకే ఇంట్లో బీపీ పరీక్షించుకునేవారు సరైన సమయం, పద్ధతి పాటిస్తేనే కచ్చితమైన ఫలితాలు వస్తాయి.

**సరైన సమయం ఇదే...**
రక్తపోటు పరీక్షకు ఉదయం, సాయంత్రం వేళలు మంచివి. ఉదయం అల్పాహారం, మందులు వేసుకోక ముందు పరీక్ష చేయాలి. ఇది మన సహజ రక్తపోటు స్థాయిని తెలియజేస్తుంది. అలాగే, రాత్రి పడుకోబోయే ముందు పరీక్ష చేస్తే, రోజంతా మన శరీరం ఒత్తిడిని ఎలా తట్టుకుందో తెలుస్తుంది.

**సరిగ్గా పరీక్షించే విధానం...**
**సిద్ధంగా ఉండండి:** ఏదైనా తిన్న తర్వాత, తాగి, వ్యాయామం చేసిన తర్వాత కనీసం అరగంట ఆగి పరీక్ష చేయాలి.
**శరీర స్థితి:** వెనుక భాగం ఆనుకునే కుర్చీలో కూర్చోండి. మీ పాదాలు నేలపై ఉంచి, కాళ్లు క్రాస్ చేయకండి. చేతిని గుండెకు సమానమైన ఎత్తులో టేబుల్ పై పెట్టండి.
**కఫ్:** మీ చేతికి సరిపోయే కఫ్‌ను ఎంచుకోవాలి. మోచేయికి రెండు సెంటీమీటర్ల పైన కఫ్‌ను బిగించాలి.
**రీడింగ్:** పరీక్ష చేస్తున్నప్పుడు కదలకుండా, మాట్లాడకుండా ఉండాలి. రెండు మూడు రీడింగ్స్ తీసుకుని, వాటి మధ్య ఒక నిమిషం విరామం ఇవ్వాలి. వాటిలో ఒక రీడింగ్ ఎక్కువగా ఉంటే, దానిని పక్కన పెట్టి మిగిలిన రీడింగ్స్ సగటును లెక్కించాలి.

**వైద్యుడిని ఎప్పుడు కలవాలి?**
మీ ఇంట్లో తీసిన రీడింగ్స్ పదేపదే 130/80 పైన ఉంటే, లేదా ఉదయం, సాయంత్రం రీడింగ్స్ మధ్య పెద్ద తేడా ఉంటే వెంటనే డాక్టర్‌ను కలవాలి.

### పిల్లలకి డైపర్స్ వల్ల

## ర్యాషెస్ వస్తున్నాయా.? ఈ టిప్స్‌తో మాయం



పిల్లల చర్మం ఎంతో సున్నితంగా ఉంటుంది. పుట్టిన దగ్గర నుంచి ఐదు సంవత్సరాల వయసు వరకు పిల్లల్ని ఎంతో జాగ్రత్తగా కాపాడుతూ ఉండాలి. కొద్ది పాటి వాతావరణ మార్పులు అయినా..పిల్లల్లో అనారోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. అలాగే బయటకు వెళ్లినప్పుడు.. రాత్రి సమయంలో.. పిల్లలకు డైపర్స్ వేస్తూ ఉంటారు. ఈ డైపర్స్ కారణంగా కొందరి పిల్లలో ర్యాషెస్ అనేవి వస్తూ ఉంటాయి. ఈ డైపర్స్ అందరికీ పడవు. కొందరిలో ర్యాషెస్, దద్దుర్లు వంటివి వస్తాయి. దీంతో కంగారు పడి వెంటనే ఆస్పత్రులకు తీసుకెళ్తారు. కానీ ఈ టిప్స్‌తో డైపర్ ర్యాషెస్ తగ్గించవచ్చు. డైపర్ ర్యాషెస్, దద్దుర్లను తగ్గించడంలో తల్లిపాలు ఎంతో చక్కగా పని చేస్తాయి. తల్లి పాలలో ఎన్నో పోషకాలు ఉన్నాయి. తల్లి పాలను దద్దుర్లు, ర్యాషెస్ ఉన్న చోట రాయడం వల్ల ఈ ర్యాషెస్ తగ్గుతాయి. కొబ్బరి నూనెతో కూడా డైపర్ ర్యాషెస్, దద్దుర్లను తగ్గించవచ్చు. కొబ్బరి నూనెలో కూడా మంచి పోషకాలు ఉంటాయి. డైపర్ వేసే ముందే కొబ్బరి నూనె రాసి వేయడం వల్ల మంట, దురద, అసౌకర్యం తగ్గుతాయి. వాజెలీన్‌తో సహాయంతో కూడా డైపర్ వేయడం వల్ల వచ్చే దద్దుర్లు, మంట, దురద, ర్యాషెస్‌ను తగ్గించుకోవచ్చు. వాజెలీన్ చర్మాన్ని మెత్తబరచి.. సమస్య తగ్గేలా చేస్తుంది. ఇవన్నీ పాటిస్తే ఎలాంటి సమస్యలు ఉండవని అంటున్నారు నిపుణులు.

### అమ్మాయిలు.. జడ కేశాలంకరణ మాత్రమే కాదు..

## మీ కురులకు కొండంత అండ..


**జడ జుట్టు తేమను లాక్ చేస్తుంది:** అల్లిక మీ జుట్టు సహజ తేమను కాపాడటానికి సహాయపడుతుంది. తద్వారా కేశాలు వాతావరణా మార్పులకు గురికాకుండా ఉంటాయి. మీ జుట్టును ప్రతిరోజూ స్టైలింగ్ చేసే అలవాటు కలిగి ఉంటే, జడ మీ జుట్టును రక్షించుకోవడానికి గొప్ప మార్గం. మీ జుట్టును మూలకాల నుంచి రక్షించడంలో సహాయపడే సులభమైన శైలి జుట్టు అల్లిక మాత్రమే.

**నెత్తిమీద చర్మం రక్షణ:**
ఆరోగ్యకరమైన జుట్టుకు తలపై చర్మం కీలకం. నెత్తిమీద చర్మం పొడిగా, పొలుసులుగా మారకుండా ఉండాలంటే జడ మాత్రమే బెస్ట్ ఆప్షన్. ఇది నెత్తిమీద ఫంగస్ సమస్యను దూరం చేస్తుంది. దీని వల్ల చుండ్రు సమస్య ఉండదు.

**జుట్టు చివర్లు చీలిపో వడాన్ని తగ్గిస్తుంది:**
రోజువారీ కాలుష్యం, ఎండతో సహా వేడికి ఎక్కువగా గురికావడం వల్ల జుట్టు గరుకుగా మారుతుంది. దీంతో జుట్టు చివర్లు చీలిపోతాయి. బహుళ హెయిర్ స్టైలింగ్ రొటీన్‌లు కూడా చివర్లు దెబ్బతినడానికి దారితీయవచ్చు. కాబట్టి జడ వేసుకోవడం వాళ్ళ జుట్టు పోషణ లభించి చివర్లు చీలిపోవడం దూరం అవుతుంది.

**జుట్టు పెరుగుదలలో సహాయపడుతుంది:**
జడ ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి, మీ జుట్టును పెంచడానికి సహాయపడుతుంది. ప్రతిరోజూ జుట్టుకు జడ వేసుకోవడం వల్ల హెయిర్ పెరుగుతుంది. అయితే చాలా గట్టిగా ఉన్న జడ జుట్టును వదులుగా ఉంచడం కంటే ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి.

# నీరు ఇలా తాగితే...



## ఎన్నో ఆరోగ్య సమస్యలు.. ఎప్పుడు?

**మన పెద్దలు నిలబడి నీరు త్రాగకూడదని చెప్పారు. ఎందుకంటే ఇలా నీరు తాగడం వలన మోకాళ్ల నొప్పి వస్తుందని చెబుతారు. ఈ విషయంపై మన సమాజంలో ఒక నమ్మకం ఉంది.అయితే ఇదే విషయంపై ఆరోగ్య నిపుణులు స్పందిస్తూ.. నిలబడి నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంపై నిజంగా చెడు ప్రభావం చూపుతుందా? లేదో చెప్పారు. ఈ నమ్మకం వెనుక ఎటువంటి శాస్త్రీయ ఆధారం లేదని చెప్పారు.**

నిలబడి లేదా కూర్చుని నీరు తాగితే మీ మోకాళ్ల ఆరోగ్యంపై ప్రభావం చూపదని పోషకాహార నిపుణులు చెప్పారు. పరిగెడుతూ కూడా నీరు త్రాగే అథ్లెట్లకు ఎలాంటి సమస్యలు లేవని చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం మన శరీరంలో నీటిని పీల్చుకోవడం అనేది మోకాళ్లకు కాదు.. జీర్ణవ్యవస్థకు నేరుగా అనుసంధానించబడిన శాస్త్రీయ ప్రక్రియ. మనం నీరు త్రాగినప్పుడు ఈ నీరు నేరుగా జీర్ణవ్యవస్థలోకి వెళుతుంది. ఆ నీటిని శరీరం గ్రహిస్తుంది. కీళ్లలో మృదులాస్థి అరిగిపోవడం, కాల్షియం లోపం లేదా ఆర్థరైటిస్ వంటి సమస్యల వల్ల తరచుగా మోకాళ్ల నొప్పులు వస్తాయి, దీనికి నీరు త్రాగే విధానంతో సంబంధం లేదు. అయితే కొంత మందని పడుకుని నీరు తాగే అలవాటు ఉంటుంది. ఇలా పడుకున్నప్పుడు నీరు త్రాగడం హానికరం పోషకాహార నిపుణుడు చెప్పారు. ఎవరైనా పడుకుని నీరు తాగితే.. ఆ నీరు అన్నవాహిక నుంచి నేరుగా కడుపులోకి వెళుతుంది. ఇది ఆహార పైపులో అడ్డంకిని కలిగిస్తుంది. ఇది కొన్నిసార్లు శరీరంలో తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. అందువల్ల పడుకున్నప్పుడు ఎప్పుడూ నీరు త్రాగకూడదు. సరైన మొత్తంలో నీరు త్రాగడం ముఖ్యం.. నీరు త్రాగే విధానం కంటే నీటి పరిమాణం చాలా ముఖ్యం. ఏ వ్యక్తి అయినా రోజుకు కనీసం 2 నుంచి 3 లీటర్ల నీరు త్రాగాలి. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు, మలబద్ధకం , అలసట వంటి అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. నిలబడి నీరు తాగే బదులు.. కూర్చుని నెమ్మదిగా, తగినంత పరిమాణంలో నీరు తాగాలి. ఒకేసారి ఎక్కువగా నీరు తాగడం కంటే.. కొద్దికొద్దిగా నీరు తాగడం మంచిది. అంతేకాదు కూర్చుని నీరు తాగడం వల్ల కిడ్నీలపై భారం తగ్గుతుంది, నీరు సమతుల్యంగా శరీరానికి చేరుతుంది. కనుక వీలైనంత వరకూ కూర్చుని నీరు తాగడం మంచిదని సూచిస్తున్నారు.

## ఫేస్‌కి తేనె పూస్తే ఏమవుతుంది



తేనె రుచిలో టేస్టీగా ఉండటమే కాకుండా.. మన ఆరోగ్యానికి ఎన్నో విధాలుగా ఉపయోగ పడుతుంది. తేనెను ఉపయోగించి మనం జలుబు నుంచి గొంతు నొప్పి వరకు ఎన్నో సమ స్యలను నయం చేసుకోవచ్చు. తేనె గాయాలను కూడా ఈజీగా నయం చేస్తుంది. అలాగే జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రాత్రిపూట బాగా నిద్రపట్టేలా చేస్తుంది. అంతేకాదు..తేనె కేవలం మన ఆరోగ్యానికి మాత్రమే కాదు.. చర్మానికి కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. తేనెను ఎన్నో రకాల ఫేస్ మాస్క్‌ల్లో ఉపయోగిస్తారు. తేనెకున్న ప్రత్యేకత ఏంటంటే.. దీన్ని రోజూ చర్మానికి ఉపయోగించొచ్చు. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీరాడికల్ డ్యామేజ్ నుంచి కాపాడుతాయి. ఇది చర్మాన్ని టైట్‌గా, యవ్వనంగా ఉంచుతుంది. అలాగే వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది. అలాగే ముఖాన్ని కాంతివంతంగా చేస్తుంది. తేనెలో యాంటీ ఆక్సిడెంట్స్ మెండుగా ఉంటాయి. ఇది చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. తేనె ముఖానికి, మొత్తం చర్మానికి అప్లై చేయడం వల్ల డ్రై స్కిన్ సమస్య తొలగిపోతుంది. చర్మం నీరసంగా మారదు. అలాగే చర్మంలోని మృతక ణాలు తొలగిపోతాయి. లోపల ఉన్న కొత్త కణా లు బయటకు వచ్చి మీ చర్మం మెరిసెలా చేస్తుం ది. తేనెలో ఉండే కొన్ని ఎంజైములు దీనిని నేచురల్ ఎక్స్‌ఫోలియేటర్‌గా చేస్తాయి. తేనె మన చర్మంపై ఉండే బ్యాక్టీరియాను చాలా వరకు తగ్గిస్తుంది. దీంతో మొఖంపై మొటిమలు ఏర్పడే ప్రమాదం తగ్గుతుంది. మొటిమలతో బాధపడు తున్న వారికి తేనె మంచి మందులా పనిచేస్తుంది. మొటిమలకు తేనెను అప్లై చేయడం వల్ల మీ ముఖంపై ఉన్న దుమ్ము, దూళి తొలగిపోతాయి. దీంతో బ్యాక్టీరియా నుంచి మీ ముఖం రక్షణ పొందుతుంది. తేనె మొటిమలకు యాంటిసెప్టిక్ గా పనిచేస్తుంది.

# నినాదం మార్కెట్

### మీరు ధనవంతులో కాదో

## ఈ చిన్న లెక్క చెప్పేస్తోంది!

### మీకు మీరే తెలుసుకోవచ్చు..



మీరు నిజంగా ఎంత ధనవంతులో ఎప్పుడైనా ఆలోచించారా? తరచుగా మనం సంపదను బ్యాంక్ బ్యాలెన్స్, ఇల్లు, కారు లేదా ఆభరణాలతో మాత్రమే కొలుస్తాం. కానీ ఈ రోజు మనం ఇంట్లో కూర్చొని సాధారణ లెక్కల ద్వారా మీ నికర విలువను లెక్కించగల ఒక సూత్రం ఒకటి ఉంది. ఈ సూత్రం సహాయంతో మీరు ఎంత ధనవంతులో మీరే తెలుసుకోవచ్చు. దీన్ని అర్థం చేసుకోవడానికి ఒక సాధారణ సూత్రం ఉంది, దీనిని నికర విలువ నియమం అంటారు.

**సంపద కొలిచే సూత్రం**
నికర విలువ నియమం ప్రకారం.. మొదట మీరు మీ వయస్సును, ఇప్పటివరకు మీ మొత్తం ఆదాయాన్ని అంటే స్థూల ఆదాయాన్ని గుణించాలి. ఆ తర్వాత ఆ మొత్తాన్ని 20తో భాగించాలి. బయటకు వచ్చే సంఖ్య మీ నికర విలువ. మీ మొత్తం ఆస్తులు ఆ మొత్తానికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువ ఉంటే మీరు మిమ్మల్ని ధనవంతులుగా పరిగణించవచ్చు. కానీ మీ ఆస్తులు దీని కంటే తక్కువగా ఉంటే, ఇప్పుడు మీరు మీ ఆర్థిక ప్రణాళిక, పొదుపులపై ఎక్కువ శ్రద్ధ వహించాలి. ఉదాహరణకి.. మీ వయస్సు 30 సంవత్సరాలు, మీ మొత్తం ఆదాయం రూ.12 లక్షలు అనుకుందాం. అటువంటి పరిస్థితిలో నికర విలువ సూత్రం ప్రకారం 30ని 12 లక్షలతో గుణించాలి.

ముందుగా వయస్సు (30)ను మొత్తం ఆదాయం (12,00,000)తో గుణించండి. అంటే 30 x 12,00,000 = 3,60,00,000 ఇప్పుడు ఈ మొత్తాన్ని 20 భాగించాలి. అంటే.. 3,60,00,000 20 = 18,00,000. అంటే రూ.18 లక్షలు మీ నికర ఆస్తి ఉండాలి. అంతకంటే ఎక్కువ కూడా ఉండొచ్చు. మీ ఆస్తుల విలువ రూ.18 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే, మీరు ధనవంతులుగా పరిగణించబడతారు. కానీ మీ ఆస్తులు ఈ సంఖ్య కంటే తక్కువగా ఉంటే, మీరు పెట్టుబడులు, పొదుపులపై దృష్టి పెట్టాలి. ఈ పద్ధతి మనం ధనవంతులమో కాదో చెప్పడమే కాకుండా, మన ఆర్థిక ఆరోగ్యం ఎలా ఉందో కూడా చూపిస్తుంది. ఇప్పటివరకు మనం చేసిన కృషి, సంపాదనతో పోల్చితే మనం ఎంత ఆదా చేయగలిగామో, పెట్టుబడి పెట్టగలిగామో అర్థం చేసుకోవడానికి కూడా ఇది సహాయపడుతుంది.

### కస్టమర్లకు గుడ్ న్యూస్..

## 24 గంటల్లో రూ.10 లక్షల వరకు లావాదేవీలు..!

డిజిటల్ చెల్లింపులను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, వేగవంతం చేయడానికి, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్పు మూలధన మార్కెట్ పెట్టుబడులు, బీమా ప్రీమియంలు, క్రెడిట్ కార్డ్ బిల్లులు, ప్రయాణం, ప్రభుత్వ చెల్లింపులు వంటి ఎంపిక చేసిన వ్యాపారి వర్గాలకు వర్తిస్తుంది. ప్రతి వర్గానికి వర్తించే విధంగా వివిధ పరిమితులలో నెలవారీ పరిమితి క్యాలెండర్ నెలలో నెలవారీ ప్రాతిపదికన లెక్కించడం జరుగుతుంది. అలాగే (వ్యక్తి నుండి వ్యక్తికి) బదిలీలు రోజుకు రూ.1 లక్ష వద్ద యథావిధిగా ఉంటాయి. ఇక నుంచి ద్వారా 24 గంటల్లో రూ. 10 లక్షల వరకు లావాదేవీలు చేయవచ్చు. ముఖ్యంగా పన్ను చెల్లింపు, ఇతర ఆర్థిక సేవలకు సంబంధించిన వర్గాల కోసం ఈ మార్పు చేసింది. ఈ కొత్త వ్యవస్థ 15 సెప్టెంబర్ 2025 నుండి అమల్లోకి వస్తుంది. ఆదాయ పు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి చివరి తేదీని దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకుంది. తద్వారా పన్ను సంబంధిత చెల్లింపులు మరింత సులభంగా, వేగంగా చేయవచ్చు. ఈ మార్పుతో, బ్యాంకులకు వారి విధానాలు, భద్రతా ప్రమాణాల ప్రకారం అంతర్గత లావాదేవీ పరిమితులను నిర్ణయించుకునే స్వేచ్ఛను కూడా ఇచ్చింది. అయితే, 24 గంటల గరిష్ట పరిమితి రూ. 10 లక్షలకు మించ కుండా చూసుకోవాలి. ఇది బ్యాంకులు కస్టమర్ సౌలభ్యంతో పాటు భద్రతపై దృష్టి పెట్టడా నికి అవకాశాన్ని ఇస్తుంది. ధృవీకరించిన వ్యాపారులు, సంస్థలతో లావాదేవీలపై మాత్రమే ఈ సౌకర్యం వర్తిస్తుంది. అంటే, ఈ పరిమితి వ్యక్తి నుండి వ్యాపారికి జరిగే లావాదేవీలకు మాత్రమే పెంచ డం జరిగింది. లావాదేవీకి పరిమితిని రూ. 5 లక్షలకు పెంచారు. 24 గంటల్లో మొత్తం పరిమితిని రూ. 10 లక్షలకు పెంచారు.

### భారత్-పాక్ సహా పలు ఆసియా దేశాల్లో

## ఇంటర్నెట్ సేవలకు అంతరాయం



ఎర్ర సముద్రంలో సముద్రగర్భ కేబుల్ తెగిపోవడం వల్ల భారతదేశం, పశ్చిమ తూర్పు సహా ఆసియాలోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం (సెప్టెంబర్ 7) ఇంటర్నెట్ సదుపాయం అంత రాయం ఏర్పడింది. అయితే ఈ సంఘటనకు కారణమేమిటో వెంటనే స్పష్టంగా తెలియలేదు. ఎర్ర సముద్రంలో నీటి అడుగున ఆప్టిక్ కేబుల్స్ తెగిపోతున్నట్లు వస్తున్నాయి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇంటర్నెట్ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఇది మైక్రోసాఫ్ట్ అజూర్‌పై కూడా పెద్ద ప్రభావాన్ని చూపింది. ఎర్ర సముద్రంలో వేసిన కేబుల్ ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నెట్ యాక్సెస్ లో కీలక పాత్ర పోషిస్తోంది. యూరప్-ఆసియా మధ్య నడిచే ఇంటర్నెట్‌లో ఎక్కువ భాగం ఈ వైర్లకు అను సంధానించబడి ఉంటుంది. ఈ సమయంలో ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో 17% అంతరాయం కలిగించడానికి ఇదే కారణం. దెబ్బతిన్న కేబుల్స్‌లో SEACOM/ TGN-EA, AAE-1, EIG వంటి ప్రధాన వ్యవస్థలు ఉన్నాయి. ఇవి ఖండాల మధ్య డేటా ప్రవాహంలో ఎక్కువ భాగాన్ని అంతరాయం కలిగించాయని నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్నెట్ కేబుల్ విచ్ఛిన్నం మైక్రోసాఫ్ట్ వారి అజూర్‌పై పెద్ద ప్రభావాన్ని చూపింది. మైక్రోసాఫ్ట్ అజూర్ వినియోగదారులు ట్రాఫిక్‌లో, ముఖ్యంగా ఆసియా-యూరప్ మధ్య సమస్యలను ఎదుర్కోవచ్చని తెలిపింది. కంపెనీ ప్రకారం, ఈ వైర్లను రిపేర్ చేయడానికి సమయం పట్టవచ్చు. కాబట్టి ప్రస్తుతం ఇతర మార్గాల ద్వారా డేటాను పంపుతున్నారు. వినియోగదారులపై ఈ సమస్య ప్రభావాన్ని తగ్గించడానికి టెక్నికల్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

కేబుల్ తెగిపోవడానికి కారణం ఏమిటి?
అయితే, కేబుల్స్ ఎలా తెగిపోయాయో అధికారులు ఇంకా కనుగొనలేకపోయారు. ఎర్ర సముద్రంలో జరిగిన మునుపటి సంఘటనలు తరచుగా వాణిజ్య నౌకలు వేసిన యాంకర్లు కారణంగా జరుగుతాయని చెబుతున్నారు. కానీ కొన్ని సందర్భాల్లో ఉద్దేశపూర్వక విధ్వంసం సరికి ఉండవచ్చని అంటున్నారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న వివాదం కార ణంగా, ముఖ్యమైన డిజిటల్ మౌలిక సదుపా యాలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని, ప్రపంచ కనెక్టివిటీని ప్రభావితం చేస్తాయని నిపుణులు అనుమానిస్తున్నారు. దీంతో పాటు, యెమెన్ హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలోని ఇంటర్నెట్ కేబుల్‌లను దెబ్బతీసే అవకాశం ఉందని ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. గాజా యుద్ధాన్ని ముగించడానికి ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తీసుకురావడానికి ఈ చర్య తీసుకున్నారని వారు అంటున్నారు. అయితే, హౌతీ తిరుగుబాటుదారులు దీని గురించి ఏమీ స్పందించలేదు. ఇంటర్నెట్ యాక్సెస్‌ను పర్యవేక్షించే కంపెనీ నెట్‌బ్లాక్స్, ఎర్ర సముద్రం కింద ఏర్పాటు చేసిన అనేక కేబుల్‌లలో సమస్యల కారణంగా, అనేక దేశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ నెమ్మదిగా మారిందని తెలిపింది. ఇందులో భారతదేశం-పాకిస్తాన్ కూడా ఉన్నాయి. సౌదీ అరేబియాలోని జెడ్డా సమీపంలోని కేబుల్ వ్యవస్థలో లోపం దీనికి కారణమని కంపెనీ తెలిపింది.

### రికార్డు స్థాయికి చేరుకున్న


## బంగారం ధర..!



బంగారం ధర గత ఒక నెలలో దాదాపు రూ.6,500 పెరిగి శుక్రవారం మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో 10 గ్రాములకు రూ.1,07,807 రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. ప్రపంచ అనిశ్చితులు, కేంద్ర బ్యాంకు డిమాండ్ బంగారం ధర పెరుగుదలకు కారణం. డాలర్ ఇండెక్స్ 98 మార్కు పైన కొనసాగుతున్నప్పటికీ, వాణిజ్య సుంకాలు, స్థిరమైన కేంద్ర బ్యాంకు కొనుగోళ్ల నుండి ఉత్పన్నమయ్యే ప్రపంచ అనిశ్చితులు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. రాబోయే సమావేశంలో ఫెడరల్ రిజర్వ్ రేటు తగ్గింపులు కూడా బుల్లిష్ సెంటిమెంట్‌ను పెంచాయి, ఎందుకంటే తక్కువ వడ్డీ రేట్లు బంగారం వంటి రాబడి లేని ఆస్తులను మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. సెక్యూరిటీస్, కమోడిటీ అండ్ కరెన్సీ, రీసెర్చ్ అనలిస్ట్ జతీన్ త్రివేది మాట్లాడుతూ.. "రేటు కోతలు ఆశించబడే ఫెడ్ సెప్టెంబర్ సమావేశంపై పెట్టుబడిదారులు దృష్టి సారించారు, అయితే కొనసాగుతున్న సుంకాల అనిశ్చితులు సురక్షితమైన స్వర్గపు డిమాండ్‌కు ఆజ్యం పోస్తున్నాయి. ఈ అంశాలు కలిసి బులియన్‌ను బుల్లిష్ నిర్మాణంలో ఉంచుతూనే ఉన్నాయి." ధరలు రూ.1,06,450 పైన కొనసాగితే బంగారం కోసం విస్తృత సెటప్ ఇప్పటికీ సానుకూలంగా ఉంటుందని, రూ.1,07,260 దగ్గర నిరోధం వైపు విస్తరించే అవకాశం ఉందని ఆయన విశ్వసిస్తున్నారు. దీనికి పైన నిర్ణయాత్మక బ్రేక్ ఉంటే లాభాలకు మార్గం తెరుస్తుంది, అయితే రూ. 1,06,150 కంటే తక్కువ పతనం మాత్రమే బలహీనతను సూచిస్తుంది అని ఆయన అన్నారు.

## బాబోయ్.. 6 నెలల్లో మల్టీబ్యాగర్‌కే మెంటలెక్కించిన పెన్నీ స్టాక్

**లక్ష పెట్టుబడితో చేతికి రూ. 3.10 లక్షలు**




భారత స్టాక్ మార్కెట్లు వరుస లాభాల తర్వాత శుక్రవారం మధ్యాహ్నం యూటర్న్ తీసుకున్నాయి. గతవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల నేపథ్యంలో ఒడిదుడుకులు ఎదుర్కున్నాయి. ఆ తర్వాత జీఎస్టీ సంస్కరణలతో భారీగా లాభాలు అందుకున్నాయి. ఇక చివరకు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపగా.. షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొంది. దీంతో చివరకు నష్టాల్లోనే ముగిశాయి. మార్కెట్ల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ విపరీతంగా ఆకట్టుకుటోంది. రోజురోజుకూ అప్పర్ సర్క్యూట్ చేరుతూ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. అదే అవాన్స్ టెక్నాలజీస్ లిమిటెడ్. ఈ మల్టీబ్యాగర్ పెన్నీ స్టాక్ ఏకంగా 39వ సెషన్‌లోనూ అప్పర్ సర్క్యూట్ తాకింది. ఈ క్రమంలో ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర (రూ. 1.98) చేరడం గమనార్హం. కాగా, 52 వారాల కనిష్ట ధర రూ. 0.52 వద్ద ఉంది. ఇక మార్కెట్ విలువ రూ. 386.38 కోట్లుగా ఉంది. భారత స్టాక్ మార్కెట్‌లో అవాన్స్ టెక్నాలజీస్ షేర్ ధర అసాధారణమైన పెరుగుదలను నమోదు చేస్తోంది. ఇది వరుసగా 39 ట్రేడింగ్ సెషన్ల పాటు అప్పర్ సర్క్యూట్‌ను తాకి, పెట్టుబడిదారులకు కాసుల వర్షం కురిపించింది. ఈ షేర్ కేవలం ఆరు నెలల కాలంలోనే లక్ష రూపాయలను రూ. 3.10 లక్షలుగా మార్చింది. అంటే, గత 6 నెలల కాలంలో ఏకంగా 209 శాతం పెరిగింది. గత 5 ఏళ్ల వ్యవధిలో ఏకంగా 3800 శాతానికిపైగా పెరిగింది. అంటే రూ. 1 లక్ష పెట్టిన వారికి రూ. 39 లక్షల లాభం తెచ్చిపెట్టింది. ఈ అద్భుతమైన వృద్ధి వెనుక ఉన్న కారణాలు, సంస్థ భవిష్యత్తుపై విశ్లేషణ ఇక్కడ తెలుసుకుందాం.

సాధారణంగా ఒక పెన్నీ స్టాక్ (తక్కువ ధర గల షేర్) ఇలాంటి అద్భుతమైన ప్రదర్శన కనబరచడం అరుదు. అవాన్స్ టెక్నాలజీస్ షేర్ ధర ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం, సంస్థ చేపట్టిన వ్యూహాత్మక చర్యలు. ముఖ్యంగా, 'ఎక్సెస్2సెల్.కామ్' అనే బి2బి ఇన్వెంటరీ లిక్విడేషన్ మార్కెట్‌ప్లేస్‌ను కొనుగోలు చేసేందుకు సంకేతాలు ఇవ్వడమే ఈ ర్యాలీకి ఊతమిచ్చింది. ఈ ప్రకటన కంపెనీ వ్యాపారంలో కొత్త వృద్ధి అవకాశాలను తెరిచింది. ఎక్సెస్2సెల్.కామ్ కొనుగోలు: ఎక్సెస్2సెల్.కామ్ అనేది మిగిలిపోయిన స్టాక్‌ను విక్రయించే ఒక టెక్నాలజీ ఆధారిత మార్కెట్‌ప్లేస్. ఈ రంగం ఇంకా పూర్తిగా వృద్ధి చెందలేదు. ఈ అక్విజిషన్ ద్వారా అవాన్స్ టెక్నాలజీస్ ఈ రంగంలోకి అడుగుపెట్టి, మార్కెట్లో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవాలని చూస్తోంది. సానుకూల ఆర్థిక ఫలితాలు: ఇటీవలి త్రైమాసిక ఫలితాలలో కంపెనీ సానుకూల వృద్ధిని కనబరిచింది. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో మొత్తం ఆదాయం, లాభాలు గణనీయంగా పెరిగాయి. ఇది పెట్టుబడిదారులలో కంపెనీపై విశ్వాసాన్ని పెంచింది. సాంకేతిక నైపుణ్యాలు: అవాన్స్ టెక్నాలజీస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లాక్‌చెయిన్, క్లౌడ్ సర్వీసెస్ వంటి పలు ఆధునిక సాంకేతిక రంగాలలో సేవలు అందిస్తోంది. ఈ రంగాలు భవిష్యత్తులో మరింత వృద్ధి చెందే అవకాశం ఉండటం కూడా షేర్ ధర పెరుగుదలకు ఒక కారణం.

**పెట్టుబడిదారులకు గమనిక:** అవాన్స్ టెక్నాలజీస్ షేర్ అద్భుతమైన వృద్ధిని సాధించినప్పటికీ, ఇది ఒక పెన్నీ స్టాక్ అని గమనించాలి. ఈ రకమైన షేర్లు అధిక రిస్క్ కలిగి ఉంటాయి. వాటి ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, అస్థిరత చాలా ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ పరిస్థితులు లేదా కంపెనీకి సంబంధించిన ఏదైనా ప్రతికూల వార్త షేర్ ధరపై తీవ్ర ప్రభావాన్ని చూపవచ్చు. అందువల్ల, ఈ షేర్‌లో పెట్టుబడి పెట్టాలనుకునేవారు కేవలం దాని అప్పర్ సర్క్యూట్ ర్యాలీని చూసి కాకుండా, కంపెనీ ఆర్థిక స్థితి, భవిష్యత్ ప్రణాళికలు, మార్కెట్ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో..

# గణనాథుని శోభాయాత్ర



**పఠాన్‌చెరు, సెప్టెంబర్. 7(నినాదం):** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ ఎక్స్ రోడ్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని సేవించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అనంతరం గణనాథుని పూజలో ఉంచిన వెండి నాణేలను లడ్డును వేలంపాట నిర్వహించారు. భక్తుల కోలాహలంతో పండుగవాతావరణాన్ని సంతరించుకుంది. గణపతి పప్పా మోరియా నినాదంతో మారు మోగింది. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలంపాటలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ నాలుగు లక్షల యాభై ఆరు వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. అంతేకాక స్వామివారి పాదాల వద్ద ఉంచిన ఐదు వెండి నాణాల వేలంపాట కూడా ఉత్కంఠభరితంగా సాగింది. పల్లపు కొండల్, పెద్ద లక్ష్మణ్ చెరో యాభై ఒకటి వేల రూపాయలకు నాణాలు దక్కించుకోగా, సుజై అరవై వేలకే నాణెం సొంతం చేసుకున్నాడు. సాయి ఎనభై వేల రూపాయలకు నాలుగో నాణెం గెలుచుకోగా, ప్రవీణ్ లక్ష ఏడు వేల రూపాయలతో ఐదో నాణెం దక్కించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా సాగిన శోభాయాత్ర అనంతరం గణనాథుని విగ్రహాన్ని బీరంగూడ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ అధ్యక్షులు బైంసా సుధాకర్ మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా వినాయక నవరాత్రులు అంగరంగ వైభవంగా భక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించామని తెలిపారు. భక్తులు సైతం అధిక సంఖ్యలో పాల్గొని నవరాత్రులలో ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు పోలీస్ శాఖ వారు గణేశ శోభాయాత్రకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రామ్ రెడ్డి, దండు రమేష్ యాదవ్, మల్లేష్, కుమారి శ్రీనివాస్తో పాటు నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి లక్ష్యం

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ 127 డివిజన్ గిరి నగర్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు పనులను మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల సంపూర్ణ అభివృద్ధి సాధించుటకు కంకణబద్ధులమై ఉన్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్తీక్ గౌడ్, సంక్షేమ సంఘం నాయకులు ఉదయ్ గంజి, జనార్ధన్, మోహన్, అంజి, యశ్వంత్, వసంత్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ సీసీ కెమెరాలతో మరింత భద్రత

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పఠాన్‌చెరు, సెప్టెంబర్. 7(నినాదం):** రెండు లక్షల రూపాయల సొంత నిధులతో సాయి భగవాన్ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు.. ప్రారంభం..త్వరలో అందుబాటులోకి మినీ ఫంక్షన్ హాల్, పార్కు అమీన్పూర్‌పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న నూతన కాలనీలలో భద్రతను పెంచడంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని న్యూ సాయి భగవాన్ కాలనీలో రెండు లక్షల రూపాయల సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణతో పాటు నేరగాళ్లను గుర్తించటంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలకంగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా నిరంతర నిఘాకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రధాన కేసుల చేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర





పోషిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి సీసీ కెమెరాను అనుసంధానం చేసి భద్రతాపరమైన సమస్యలు తలెత్తినప్పుడు క్షణాల్లో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలా నూతన అమలులోకి తీసుకొని వచ్చిందని తెలిపారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్లలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీ ప్రజల కోసం అతి త్వరలో మినీ ఫంక్షన్ హాల్, పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సిఐ నరేష్, సీనియర్ నాయకులు మల్లేష్, బాలరాజు, ప్రమోద్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, కృష్ణ, జగదీష్, దాసు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్లు వెంటనే పెంచాలి





చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభలో మంద కృష్ణ మాదిగ

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో చెప్పిన విధంగా వికలాంగులకు పెన్షన్ రూ 6 వేలకు పెంచాలని, వృద్దులు, వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మొత్తం చేయూత పెన్షన్లన్నీ నాలుగువేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ షాపూర్ నగర్ ఎం జె గార్డెన్స్ లో చేయూత పెన్షన్ దార్ల సన్నాహక సభను నిర్వహించారు. ఈ సమావేశానికి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సభలో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ " అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి 20 మాసాలు గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా దారుణంగా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చేయూత పెన్షన్ పెంచకుండా ద్రోహం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు కనీసం మాట్లాడకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంగ్లాలో పుట్టి పెరిగిన నాయకుడు , ప్రతిపక్ష నేత కేసిఆర్ గడీల నుండి వచ్చిన నాయకుడు , అందుకే పెన్షన్ దారుల పక్షాన వాళ్లు నిలబడడం లేదని ప్రభుత్వ, ప్రతిపక్ష నేతల విధానాన్ని తప్పుపట్టారు. తాను గుడిసెలో పుట్టిన బిడ్డగా పెన్షన్ దారుల పక్షాన పోరాటం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు. చేయూత పెన్షన్లు పొందే వారికి పెన్షన్ లు పెరిగేంత వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. వచ్చే నెల అక్టోబర్ లో హైదరాబాద్ లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ, కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ , జాతీయ నాయకులూ కేశాపగా రాంచందర్ మాదిగ , జిల్లా కో ఇంచార్జ్ ముంద్రాతి అరుణ్ మాదిగ కుత్బుల్లాపూర్ సీనియర్ నాయకులూ సిల్వేరు శ్రీనివాస్ మాదిగ , రసమల్ల యాదగిరి ,ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ , మహిళ అధ్యక్షురాలు నడిమిదొడ్డి సలోమి వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్, ఎంజే ఎఫ్ నాయకులు డప్పు రామస్వామి వెంకటస్వామి ,రమేష్ బాబు బాలాజీ , వెంకట్, బాబు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం నిర్వహించడం

# అభినందనీయం

గుమ్మడిదలలో మిలాద్ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం సెప్టెంబర్ 7 (నినాదం):** ఐదు సంవత్సరాలుగా మిలాద్ ఉన్ నబీ పర్వదినం పురస్కరించుకొని వాయిస్ ఆఫ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిలో రక్తదానంపై చైతన్యం పెంపొందించడం అభినందనీయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మిలాద్ ఉన్ నబి పర్వదినం పురస్కరించుకొని.. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో ప్రైవేటు ఫంక్షన్ హాలులో వాయిస్ ఆఫ్ ముస్లిం యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మిలాద్ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును ఆదివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అన్ని దానాలలో కన్నా రక్తదానం మహా గొప్పదని అన్నారు. ఐదు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ రక్తదానం విశిష్టతను ప్రచారం చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, సిఐ నయీముద్దీన్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలోని జీవో 99ని సవరించాలి

**వికారాబాద్, సెప్టెంబర్ 7 (నినాదం):** ఎస్సీ వర్గీకరణ లోని జీవో నెంబర్ 99ని సవరించాలని కోరుతూ జాతీయ మాల మహానాడు ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం వికారాబాద్ జిల్లా పరిధిలోని కుల్కచర్ల లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె అనంతరాములు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో భాగంగా గ్రూప్ 3 లో ఉన్న మాల. మరియు 26 అనుబంధ కులాలకు రోస్టర్ విధానంలో మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్గీకరణ విషయం లో చూపిన జీవో నెంబర్ 99 సవరించాలని కోరారు. ఈ నేపథ్యంలో వికారాబాద్, పరిగి, కొడంగల్,తాండూర్ ఎమ్మెల్యే కార్యాలయల వద్ద నిరసన తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చౌడాపూర్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కడుమూరు రాజు జిల్లా అధికార ప్రతినిధి ఆర్ రాములు, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జీ శ్రీనివాస్, పరిగి నియోజకవర్గ మాల మానాడు నాయకులు యాదయ్య శీను, పూల శీను కొత్తపల్లి కావాలి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిఒక్కరి జీవితంలో క్రమశిక్షణ ఎంతో అవసరం





నీలం మధు ముదిరాజ్

**పఠాన్‌చెరు, సెప్టెంబర్7(నినాదం):** స్వీయ క్రమశిక్షణ, సెల్ఫ్ డిఫెన్స్‌కు కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుంది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ మోకీల పరిధిలోని పిఆర్ఆర్ గార్డెన్స్ లో ముఖ్య నిర్వాహకుడు టీ కుమార్ మరియు స్పాన్సర్ మన్నె వెంకటేష్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే చాంపియన్ షిప్-2025 పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం ఉపయోగపడే కరాటే విద్య వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ ఆత్మరక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని ఆయన సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ మరియు ఎంతోమంది కరాటే సాధకులకు పోటీలు నిర్వహిస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులు కుమార్, స్పాన్సర్ వెంకటేష్ గార్లను ఆయన అభినందించారు. రానున్న కాలంలో కరాటే సాధకులకు తన సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన వినాయక శోభాయాత్ర

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** జిల్లా వ్యాప్తంగా ప్రశాంతమైన వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య వినాయక శోభయాత్ర నిమజ్జనం కార్యక్రమం ముగిసినట్లు తెలిపారు జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంతో సంతోషంగా, ఆనందోత్సాహాల నడుమ కుల మతాలకు అతీతంగా జరిగాయని, 11 రోజులపాటు పూర్తి నిబద్ధతో విధులు నిర్వర్తించి, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేసినందుకు జిల్లా పోలీసు యంత్రాంగానికి, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి అభినందించారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ గారు అన్నారు. గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే వినాయక ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు సిబ్బంది వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బందిని వినాయక మండపాల ఆర్గనైజర్లు, కార్యవర్గ సభ్యులు వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులను అభినందించారు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, గణపతి ఉత్సవాలను పూర్తి చేయడానికి సహకరించిన వినాయక మండపాల ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మెంబర్లు హిందూ సంఘాల నాయకులకు, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు పోలీస్ కమిషనర్

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని..

# కుట్ర చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలి

గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ ధర్మనాయక్ డిమాండ్



**మహేశ్వరం, సెప్టెంబర్ 7 (నినాదం):** హైదరాబాద్ జిల్లా సంతోష్ నగర్ గిరిజన సంఘం కార్యకర్తల సమావేశం స్థానిక సంతోష్ నగర్ డివిజన్‌లో సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ ధర్మ నాయక్, జిల్లా అధ్యక్షులు వి. రామ్ కుమార్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాలు నాయక్ పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రాజకీయ నిరుద్యోగులు పదవుల కోసం హడావిడి చేస్తూ లంబాడీల మీద విషం కుక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఆర్టికల్ 342 ను సరిగా అర్థం చేసుకోకుండా కోర్టులను సైతం తప్పుదోవ పట్టించే కొంతమంది దళారులు తమ అవసరాల కోసం గిరిజన తెగలనువాడుకుంటున్నారని వారు అన్నారు. లంబాడీలు వలస వచ్చారనే పేరుతో లంబాడి తెగల మీద దాడికి దిగుతున్నారు. 1931 నిజాం పాలనలో లంబాడీలు ఎస్టీ జాబితాలో నాలుగవ సీరియల్ లో ఉన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వందల మంది లంబాడీలు స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించారు. తెలంగాణ రాష్ట్రంలో లంబాడి రిజర్వేషన్ విషయంలో రాజకీయ పార్టీల వైఖరి ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపి పార్టీల వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో కోయ, గోండు,లంబాడి తెగల మధ్య ఘర్షణ వాతావరణానికి రాజకీయ పార్టీల వైఖరి ప్రధాన కారణమని విమర్శించారు... ఇప్పటికైనా రాజకీయ పార్టీలు తమ పద్ధతిని మార్చుకోవాలని రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన రాజకీయ పార్టీలు ద్వంద వైఖరితో తెగల మధ్య ఘర్షణలను సృష్టిస్తున్నారని ఇటువంటి వైఖరి మార్చుకోకపోతే గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు... పాలకవర్గాలు తమ ప్రయోజనాల కోసం తెగల మధ్యల గొడవలు సృష్టిస్తారని గిరిజన తెగలు అన్ని ఆలోచించి సమన్వయంతో ముందుకు వెళ్లాలని పాలకవర్గాలు చేసే కుట్రలను ఎక్కడికి అక్కడ ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పంతు నాయక్, భీమా నాయక్, శంకర్ నాయక్, మోతిలాల్, రాజేష్, లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం గణేష్ ఉత్సవ కమిటీ లడ్డుకు రూ.15 లక్షల రికార్డు ధర

లడ్డూ సొంతం చేసుకున్న జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పులగుర్ల లక్ష్మారెడ్డి

మున్సిపల్ వీధుల్లో అంగరంగ వైభవంగా నిమర్జన శోభాయాత్ర

**జిన్నారం సెప్టెంబర్ 7 (నినాదం):** బొల్లారం మున్సిపల్ పరిధిలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక హనుమాన్ ఆలయ సమీపంలోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని నిమజ్జనం మహోత్సవాన్ని కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన లడ్డు వేలంపాటలో ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి 15 లక్షల తో లడ్డూని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా గణపతి కరెన్సీ మాలను స్థానికులు ఆదికేశవరెడ్డి ఆరు లక్షల రూపాయలతో సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారికి లడ్డూలు అందజేసి ఘనంగా సన్మానించారు. కాగా గణేష్ ఉత్సవ కమిటీ గ తేడాది లడ్డు ఎల్లారెడ్డి 12.10 లక్షలకు ధరకు దక్కించుకోగా, ఈసారి 15 లక్షల రికార్డు ధర పలికింది. నిమజ్జన సందర్భంగా గ తేడాది లడ్డు సొంతం చేసుకున్న ఎల్లారెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. విశేష పూజలు అందుకున్న గణపతి లడ్డూను వేలంపాటలో దక్కించుకోవడంపై లక్ష్మారెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆది దేవుని కృపాకటాక్షాలతోనే లడ్డు సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు బొల్లారం మున్సిపల్ వీధిలగుండా భారీ శోభాయాత్ర ఆటపాటలతో డీజే స్టెప్పులతో నిర్వహించి స్థానిక చెరువులో భక్తిశ్రద్ధలతో ఘనపయ్యను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాకులు, యువకులు మున్సిపల్ ప్రజలు పాల్గొన్నారు.



## డాక్టర్ నార్ల సురేష్‌ను సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ

**అల్వాల్, సెప్టెంబర్ 7( నినాదం):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అల్వాల్ సర్కిల్ కొత్తచెరువు సమీపమున ఏర్పాటు చేసిన స్వాగతం వేదిక కన్నుల పండుగగా సాగింది. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ నర్ల సురేష్ సన్మానించారు. ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవ సమితి వారు ఏర్పాటుచేసిన ఈ స్వాగత వేదిక ఐకమత్యానికి దిక్సూచి అని అన్నారు. వినాయక చవితి పండుగను మొదలుపెట్టిన మహనీయులను స్మరించుకుంటూ జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ ప్రాంతమంతా గణనాధుని నామస్మరణతో మార్మోగింది. ప్రజలందరూ ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుంటే ఆ మార్గం ధర్మం వైపు తీసుకెళ్తుంది తద్వారా ప్రజలు సుఖశాంతులతో విరాజిల్లుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ గౌడ్, అజయ్ రెడ్డి, వినయ్ ,ప్రదీప్, రాజిరెడ్డి, అనిల్, సాయి, ఉదయ్, ధనరాజ్, పాల్గొన్నారు.



## డ్రగ్స్ మాఫియా ముఠాపై కఠినచర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట ప్రతినిధి(నినాదం):** డ్రగ్స్ మాఫియాపై కఠినచర్యలు తీసుకోవాలని డి వై ఎఫ్ ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది అన్నారు. డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ జిల్లా కార్యాలయంలో దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ ఏరులై పారుతుంది దీనిపై ప్రభుత్వాలు అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. రెండు రోజుల క్రితం చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలో డ్రగ్స్ ముఠా బయటపడింది దాదాపు 12 వేల కోట్ల విలువగల ప్రమాదకరమైన డ్రగ్స్ ను స్వాధీనం చేసుకొని 13 మందిపై కేసు నమోదు చేశారు, ఈ డ్రగ్స్ రాకెట్ కు సంబంధించిన నిందితులందరినీ పట్టుకొని కఠినంగా శిక్షించాలని తెలిపారు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మద్యానికి గంజాయి కి బానిసలు కావద్దని కోరారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే క్యాంపియన్ చేసి ప్రజలను చైతన్యం చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండె పవన్ కళ్యాణ్, సంతోష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



# కలెక్టర్‌కు కాంగ్రెస్ అంటే నచ్చదు..!

**మాజీ మంత్రి జీవన్ సంచలన వ్యాఖ్య లు**

**మంత్రి అడ్లూరి ముందు నిరసన..!**

**జగిత్యాల ప్రతినిధి, 7(నినాదం) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ కు కాంగ్రెస్ పార్టీ అంటే నచ్చదని కాంగ్రెస్ లీడర్ అంటే లెక్క లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఇందిరా నివాసంలో మంత్రి అడ్లూరి లక్ష్మీ కుమార్ ముందు కలెక్టర్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. నూక పెల్లి హౌసింగ్ కాలనీ లో లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్ని వివరాలతో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ముందు పెడితే పట్టనట్టు వ్యవహరించి బయలు పక్కన పెట్టారని ఆరోపిం చారు. ఇందిరమ్మ హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్థలాలు నష్టపోయి నా బాధితులకు న్యాయం జరగడం లేదన్నారు 4500 డబుల్ బెడ్ రూమ్లో కేటాయింపులు అనర్హులకు కేటాయించి లబ్ధిదారులకు పక్కన పెట్టడం సరి అయింది కాదని మంత్రికి వివరాలతో సహా వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు డబుల్ బెడ్ రూ మ్లో కింద స్థలాలు కోల్పోగా వారికి ఇప్పటివరకు డబుల్



బెడ్ రూమ్ కేటాయించలేదని కలెక్టర్ ఏకపక్ష నిర్ణయాలతో బాధితులకు అన్యాయం జరిగిందన్నారు. 45 డబుల్ బెడ్రూంలో కేటాయింపులు ఇప్పటివరకు వంద కుటుంబాలు మాత్రమే నివాసము టున్న రని అన్నారు.. మిగతా కుటుంబాలు తాళాలు వేసుకొని సంవత్సర కాలం నుంచి అటువైపు తొంగి చూడలేదని అన్నారు నిజమైన లబ్ధి దారులకు న్యాయం జరగకపోగా ఇప్పుడున్న ఇందిరమ్మ పథకంలో కూడా అర్హత పొందలేకపోయారన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మనమందరము కాంగ్రెస్ నాయకుల అన్నా రు కలెక్టర్ ముందు కూర్చుని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకుం దామని అన్నారు సమావేశానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కూడా ఆహ్వానించారు. కలెక్టర్ సత్యప్రసాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్ల ఇలా వ్యవహరించడం సరి అయింది కాదని ఇది అధిష్టానం ముందు ఉంచుతానని జీవన్ రెడ్డికి హామీ ఇచ్చారు. అలాగే జగి త్యాల టౌన్ సిఐ కాంగ్రెస్ కార్యకర్తపై అక్రమంగా కేసు పెట్టడమే కాకుండా దాడి చేశారని కార్యకర్తలు మంత్రి అడ్లూర్ లక్ష్మణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. వీటిపై కూడా మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ముఖ్యమంత్రి 52 కోట్లు మంజూరు చేస్తే ఇందిరమ్మ హౌసింగ్ బోర్డ్ కాలనీ పూర్తి చేద్దామని దీనికి మంత్రిగా మీ సహకారం అవసరమని మంత్రి అడ్లలూరు లక్ష్మణ్ కుమార్. కోరారు .ఆయన వెంట ధర్మపురి కాంగ్రెస్ నాయకులు సంఘనపట్ల దినేష్ జగిత్యాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి భరోసాగా నిలిచిన బల్మూరి వెంకట్



**జమ్మికుంట, సెప్టెంబర్ 7 (నినాదం) :** హుజూరాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కన్న ప్రతాప్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా స్థానిక హుజూరాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ మృతుడి కుటుంబానికి అరవింద్ ద్వారా ఆర్థిక సహాయాన్ని పంపించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అరవింద గౌడ్ మాట్లాడుతూ, మానవత్వం కలిగిన ఎమ్మెల్సీ వెంకట్ మృతుడి కుటుంబానికి ఏళ్ల వేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల అరవింద్ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్ హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి సందీప్ కట్రపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ భిక్షపతి యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు నాగరాజు సురేందర్ అమర్ కాంగ్రెస్ నాయకులు ఓదేలు పాల్గొన్నారు.

## మానవ సేవే.. మాధవ సేవ..

**నిస్వార్ధంగా సేవ చేయడమే వాసవి క్లబ్ లక్ష్యం**

**సత్యసాయి వికలాంగుల పాఠశాలలో పండ్లు బ్రెడ్ పంపిణీ**




**జమ్మికుంట, సెప్టెంబర్ 7 (నినాదం) :** మానవ సేవ చేయడం అంటే మాధవ సేవ చేయడంతో సమానమని నిస్వార్ధంగా సేవ చేయడమే వాసవి క్లబ్ లక్ష్యమని వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయిత రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు తెలిపారు. వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసి గుప్తా జయంతిని సెప్టెంబర్ మొదటి వారంలో వాసవి వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. అందులో భాగంగానే సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి 7వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలను చేయడం జరిగిందని ఆదివారం పట్టణంలోని శ్రీ సత్యసాయి వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు బ్రెడ్ అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో ఎక్కడ ఏ సమస్య ఉత్పన్నమైన నిస్వార్ధంగా సేవ చేసేది ఆర్యవైశ్యులు అని తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరి మంచి కోరేది ఆర్యవైశ్యులు అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి రేణిగుంట రాజు జిల్లా బాధ్యులు ఆకినపల్లి శ్రీనివాస్ రావికంటి నీలకంఠం వాసవి క్లబ్ సభ్యులు చిదురాల శ్రీనివాస్ రైతు శ్రీనివాస్ కొండ్లె నాగేష్ గౌరిశెట్టి సతీష్ పబ్బతి రాజగోపాల్ దేవుని దయాకర్ అల్లాడి వీరన్న పాల్గొన్నారు.

## అందరి కృషి వల్ల గణపతి నవరాత్రులు, నిమజ్జనం ప్రశాంతం

**మిలాద్ ఉన్ నబీ వేడుకలు విజయవంతం చేద్దాం**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 7(నినాదం) :** గణపతి నవ రాత్రి ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలు బ్రహ్మాం డంగా జరిగాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే,లక్ష్మి కిరణ్,సంభంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చూసుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా పరిపాలన ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం జరిగే మిలాద్ ఉన్ నబీ వేడుకలు కూడా విజయవంతం చేయాలని అధికారులను నరేందర్ రెడ్డి కోరారు.ఈ విలేకరుల సమావేశంలో సమద్ నవాబ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్,దండి రవీందర్,బొబ్బిలి విక్టర్,అస్థాపురం రమేష్,కుర్ర పోచయ్య,మాసుం ఖాన్, మహమ్మద్ భారీ, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు, కలషం వేలంలో రికార్డు ధర



**హుస్నాబాద్ / కోహెడ,సెప్టెంబరు 7(నినాదం):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండ లం సముద్రాల గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం రోజున లడ్డు, కలషం వేలం పాట నిర్వహించగా ఈ సారి రికార్డు ధర పలికినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. నిర్వహించిన వేలంలో లడ్డూకు రూ 90వేలకు గ్రామానికి చెందిన సుంకరి సంపత్ అనే వ్యక్తి కైవసం చేసు కోగా, కలషంను ఆ గ్రామ మాజీ సర్పంచ్ పిల్లి మాధవి రాజ య్యలు 1లక్షా 1వేయి 116 రూపాయలు వలికి కైవసం చేసుకున్నారు. అయితే సముద్రాల గ్రామంలో ఇన్నేళ్లు నిర్వహించిన లడ్డూ, కలషం వేలంలో ఇంత ధర పలకడం మొదటి సారి అంటున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం




**వెల్గటూర్,ఆగస్ట్07 (నినాదం) :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయం కలెక్టరేట్ జగిత్యాలలో ఏర్పాటు చేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు 2025 లో భాగంగా వెల్గటూర్ మండలం పాశిగామా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా వారిని మంత్రి మరిన్ని విజయాలు సాధించాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత గారు జిల్లా విద్యాధికారి రాము గారు, సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ, రాజేష్, మహేష్ డిటిఎఫ్ జిల్లా నాయకులు రామ్ రెడ్డి, నరేందర్, గంగరాజు, సంతోష్,సాగర్ , హరికృష్ణ పాల్గొన్నారు.

## దీపిక హాస్పిటల్‌లో అమానుషం

**చికిత్స కోసం వచ్చిన దళిత యువతి పై కంపోండర్ అరాచకం**

**దీపిక హాస్పిటల్ గుర్తింపు రద్దు చెయ్యాలి**

**కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**



**కరీంనగర్, సెప్టెంబర్ 7(నినాదం) :** కరీంనగర్ కేంద్రం లో ఉన్నటువంటి దీపిక హాస్పిటల్ చికిత్స కోసం జగి త్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువతి అనారోగ్యంతో దీపిక ఆసుపత్రిలో చికిత్స కోసం జాయిన్ అయ్యింది. సరైన చికిత్సను అందించాల్సిన వైద్యుల నిర్లక్ష్యం కారణం గా అర్ధరాత్రి సమయంలో ఆసుపత్రిలో పనిచేసే కాంపాం డర్ యువతికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి చేసి నట్లు మీడియా లో వార్తలు రావడం జరిగింది చికిత్స కోసం వచ్చిన యువతి అఘాయిత్యానికి గురికావడంతో దీపిక హాస్పిటల్ యాజమాన్యం పేషెంట్ల పట్ల ఎంతా నిం ర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థం అవుతుంది ఈ సంఘటన కు పాల్పడిన వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకో వాలని అదే విధంగా దీపిక హాస్పిటల్ గుర్తింపును రద్దు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్పిటల్ యాజమాన్యం పైన కూడా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని కుల సంఘాల ఐక్యవేదిక గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## శ్రీ బాలాజీ పురుషుల పొదుపు సంఘం నూతన అధ్యక్షులు గోపు సత్తిరెడ్డి



**హుస్నాబాద్ సెప్టెంబర్ 7 (నినాదం) :** హుస్నాబాద్ 4వ వార్డు లోని శ్రీ బాలాజీ పురుషుల పొదుపు సంఘము నూతన కార్యవర్గాన్ని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎన్నుకున్నారు. అధ్యక్షులు గోపు సత్తిరెడ్డి,ప్రధాన కార్యదర్శి ముక్కెర శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి వేముగంటి నాగరాజు,ఉపాధ్యక్షులు బొమ్మగాని బాలకృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శి లావుడియా భీక్య నాయక్, ప్రచార కార్యదర్శి ముక్కెర రాజు యాదవ్,గౌరవ సలహాదారులు ముక్కెర చంద్రయ్య యాదవ్,నేతి రవీందర్ ముదిరాజ్ ,కార్యవర్గ సభ్యులు మెతుకు లక్ష్మణ్, భాష బత్తిని ప్రకాష్, ముక్కెర జంపయ్య, ముక్కెర రమేష్, గాజుల వేణు లనుసభ్యులందరి సమక్షంలో ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గోపు సత్తిరెడ్డి మాట్లాడుతూ 2018లో ఈ సం ఘాన్ని ఏర్పాటు చేసుకున్నామని, 8 సంవత్సరాలుగా పొదుపు సంఘాన్ని బలోపేతం చేస్తూ సభ్యుల అవసరాల మేంకు రుణాన్ని అందిస్తున్నామనిఅన్నారు.అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంచి నీటి సరఫరాలో ఇబ్బందులను తొలగించిన మాజీ మేయర్



**కరీంనగర్, సెప్టెంబర్ 7(నినాదం) :** మంచి నీటి పైపులైన్ వాల్ లీకేజీ మరమ్మతు పనులను పూర్తి చేయించి. ప్రజలకు మంచి నీటి సరఫరా ఇబ్బందులను తొలగించామని నగర మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా లో భాగంగా ఆదివారం రోజు భగత్ నగర్ క్రేజీ కార్నర్ సమీపంలో వాల్ లీకేజీ మరమ్మతు పనులను తనిఖీ చేసి పరిశీలించారు. గత కొద్ది రోజులుగా సబంధిత ప్రాంతంలో వాల్ లీకేజీతో భగత్ నగర్ ప్రాంతంలోని మూడు డివిజన్ల పరిదిలో ప్రజలకు మంచి నీటి సరఫరా ఇబ్బందులు తలెత్తాయి. దీంతో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందితో మాట్లాడి స్థానికంగా ఉండి కొత్త వాల్ వేయించి మరమ్మతు పనులను పూర్తి చేసి మంచి నీటి సరఫరా సమస్యను పరిష్కరించారు. ఈ సంధర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ., గత కొంత కాలంగా భగత్ నగర్ క్రేజీ కార్నర్ వద్ద తరుచు వాల్ లీకేజీతో సమీప డివిజన్లకు మంచి నీటి సరఫరా లో చాలా ఇబ్బందులు తలెత్తయని తెలిపారు. వాల్ లీకేజీ పై అధికారులు, సిబ్బంది తో మాట్లాడి మరమ్మతు పనులు చేపట్టామని తెలిపారు. పాత వాల్ స్థానంలో కొత్త వాల్ వేయించి మరమ్మతు పనులను పూర్తి చేయించి స్థానిక ప్రజల నీటి సరఫరా సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. నగరపాలక సంస్థ సంస్థ అధికారుల ననగర ప్రజల మంచి నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీస్కోవాలన్నారు. నగర వ్యాప్తంగా ఎక్కడ మంచి నీటి పైపులైన్లలో వాల్ లీకేజీలు ఉన్న పర్యవేక్షించి... వాటిని వెంట వెంటనే మరమ్మతులు చేయించాలని అన్నారు. లీకేజీ సమస్యలతో మంచి నీటి సరఫరా లో ప్రెషర్ సమస్య ఏర్పడటంతో పాటు నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని వాటి పై ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు తీస్కోవాలని తెలిపారు. ప్రజలకు సమయం ప్రకారం ప్రతి రోజు మంచి నీటిని సరఫరా చేసేలా చర్యలు తీస్కోవాలని మంచి నీటి సరఫరా అధికారులను కోరారు.

## టాటా ఏసీ ట్రాలీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**జమ్మికుంట, సెప్టెంబర్ 7 (నినాదం) :** జమ్మికుంట మండల టాటా ఏసీ ట్రాలీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య ని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా అప్పాల బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా గిరవైన శంకర్ ఉపాధ్యక్షులుగా పూదరి శ్రీధర్, పసరకొండ మీనయ్య కార్యదర్శిగా కటికర కుమారస్వామి, కోశాధికారిగా జగన్నాథం రమేష్, ముఖ్య సలహాదారుడి గా వలిపిరెడ్డి సంపత్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా బరిగి రవి నీ ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులు వనరాస్ రాజు, పిట్టల సత్యానంద్, ఆముదాపురం శ్యామ్ రావు,చిన్నలేన రాజు,గుడికందుల అశోక్, పుట్ట కొక్కుల మల్లేష్, పొనగంటి రవి, రేకిందర్ ప్రశాంత్ లు సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ జమ్మికుంట మండల టాటా ఎస్ ట్రాలీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కి ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు అందిస్తానని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల సాధనే మా లక్ష్యం

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి**

**ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా మ్యాక వీరయ్య**

**జమ్మికుంట, సెప్టెంబర్ 7 (నినాదం):** వీణవంక మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుని గా మ్యాక వీరయ్యను నియమించడం జరి గిందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, వీణవంక మండలం లోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి కాంగ్రెస్ ఇచ్చిన హామీల కొరకు ఉద్యమకారుల కలుపుకొని మండలంలో తెలం గాణ ఉద్యమకారుల ఫోరం ను బలోపేతం చేయాలని వారికి సూచిం చారు. ఫోరం అభివృద్ధి కొరకు కృషి చేయాలని తెలంగాణ ఉద్యమ సమయంలో కష్టపడ్డ వారికి సరైన గుర్తింపు వచ్చేవరకు సంఘం తన పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లాలని వారికి తెలిపారు. స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణా లను సైతం పక్కనపెట్టి పోలీసు లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లిన ఉద్యమకారులను



ప్రభుత్వం గుర్తించి వారి న్యాయమైన డిమా ండ్లను నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హుజరాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి పాకాల మల్లారెడ్డి దిలీప్ దొడ్డే అనిల్ చామంతుల మల్లేశం భామండ్లపల్లి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం ఉన్న పిల్లల నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**మండల విద్యాధికారి మంతెన హేమలత**

**జమ్మికుంట, సెప్టెంబర్ 7 (నినాదం) :** అంగవైకల్యం ఉన్న పిల్లలను గుర్తించి వారికి ఉపకరణాలను అందించే ఉచిత నిర్ధారణ శిబిరాన్ని నేడు హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని అంగవైకల్యం ఉన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మండల విద్యాధికారి మంతెన హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ అంగవైకల్యం ఉండి ప్రత్యేక అవసరాల అవసరం ఉన్న 18 సంవత్సరాల లోపు బాల బాలికల కోసం ప్రత్యేక ఉచిత గుర్తింపు శిబిరాన్ని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల హుజురాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని అర్హత కలిగిన జమ్మికుంట ప్రాంతానికి చెందిన దివ్యాంగులు ఎవరైనా సరే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ హేమలత తెలిపారు.

## కోర్టు తీర్పును ధిక్కరిస్తున్న ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు..?


**అసంపూర్తిగా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధుల సమావేశం...**

**ఆర్యవైశ్యుల ఐక్యతను దెబ్బ తీస్తున్నది ఎవరు.?**

**వైశ్య సంఘం అభివృద్ధి కొరకు పని చేసిన నేతలకు మొండి చెయ్యి..?**

**ఆర్యవైశ్యుల్లో 'అమరవాది' పై పెరుగుతున్న వ్యతిరేకత..?**

**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం) :** కరీంనగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం జరిగిన ఉత్తర తెలంగాణ ఆర్యవైశ్య ప్రతినిధుల సమావేశం అసంపూర్తిగా ముగిసింది. కేవలం 50 నుండి 60 మంది మాత్రమే ఆర్యవైశ్య ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో అధిక భాగం కరీంనగర్ పట్టణానికి చెందిన కొంతమంది మాత్రమే పాల్గొన్నారు సమావేశానికి హాజరైన ఆర్యవైశ్యులు తెలిపారు. ఉత్తర తెలంగాణకు సంబంధించిన ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధుల కొరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి దక్షిణ తెలంగాణ ప్రాంతానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులను ఆహ్వానించడం వెనుక అంతర్యం ఏమిటని సభ స్థలంలో రాష్ట్ర అధ్యక్షుడిని నిలదీసిన పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు. ప్రస్తుతం ఉన్న ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ పదవి పై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఆయనే మళ్లీ అధ్యక్షుడిగా ఉండాలంటూ కరీంనగర్ లో నిర్వహించిన సమావేశంలో కొంతమంది ప్రతిపాదించగా ఎన్నికలు నిర్వహించి అధ్యక్షుడిని ఎన్నుకోవాలని ఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు తీసుకుంటే సహకరించేది లేదని ఉత్తర తెలంగాణ నాయకులు తెలిపినట్లు సమాచారం.? గత కొన్ని సంవత్సరాలుగా ఏకపక్షంగా అధికారం చేపడుతూ ఎన్నికలు నిర్వహించకుండా ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని గతంలోనే ఈ



విషయంపై వివిధ కోర్టుల్లో కేసులు వేసినప్పటికీ అంతా నా ఇష్టం అన్నట్టుగా ప్రస్తుతం ఉన్న రాష్ట్ర అధ్యక్షుడు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడు. సిటీ సివిల్ కోర్టు ఆర్డర్ ను సైతం పక్కనపెట్టి తానే రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటాను అనడం సరైన పద్ధతి కాదని ఎన్నికలు నిర్వహించి అందులో ఎవరు గెలిస్తే వారు అధ్యక్షుడిగా ఉండాలని అప్పటివరకు పోరాటం ఆగదని ఉత్తర తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు సమావేశంలో తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం.? ఈ సమావేశానికి కరీంనగర్ ఆర్యవైశ్య మహాసభ భవన నిర్మాణానికి సహకరించి కష్టపడి చేసిన వారికి గుర్తింపు ఇవ్వకుండా వారిని ఆహ్వానించకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అన్యాయమని ఇక్కడ బహిరంగ విమర్శలు వెల్లువెత్తాయి. అమరవాదికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వారిని సస్పెండ్ చేయాలన్న నిర్ణయాన్ని పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు వివరంగా వ్యతిరేకించారు. అమరవాది ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కానప్పుడు సస్పెండ్ చేసే అధికారం ఆయనకు ఎక్కడిదని వారు నిలదీసినట్లు సమాచారం. ఏది ఏమైనా కొంతమంది చేసే పనుల వల్ల ఆర్యవైశ్య మహాసభ పరువుకు నష్టం కలిగే విధంగా ఉందని ఆర్యవైశ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వృత్తినే దైవంగా భావించిన ఆదర్శప్రాయ**

## ఉద్యోగి చుక్కుడు రాజయ్య

**ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి**

**కరీంనగర్, సెప్టెంబర్ 7(నినాదం) :** కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో, ట్రెజరీ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్గా 40 సంవత్సరాలు విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన చిక్కుడు రాజయ్య ని ఘనంగా సన్మానించిన టిఎన్జిఓ సంఘ సభ్యులు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,చిక్కుడు రాజయ్య 40 సంవత్సరాలపాటు నిజాయితీ, క్రమశిక్షణ, సేవా భావంతో పనిచేసి వృత్తినే దైవంగా భావించిన ఆదర్శప్రాయ ఉద్యోగి. ప్రజలకు, సహోద్యోగులకు అంకితభావంతో సేవ చేసిన రాజయ్య ఉద్యోగ సంఘ కార్యకర్తగా కూడా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. జీవితంలో హోదా, అధికారం శాశ్వతం కాదు. కానీ తాను చేసిన సేవలు మాత్రం చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. రాజయ్య విలువలు, అనుభవం సమాజానికి ఇంక ఉపయోగపడతాయి. రాబోయే రోజుల్లో ఆయన ప్రశాంతంగా, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను అన్నారు. టీఎన్జీవో జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, జిల్లా డిటిఓ నాగరాజు, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేశవ రెడ్డి, మోసం అంజయ్య, డాక్టర్ అరవింద్ రెడ్డి రామ్మోహన్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, మహమ్మద్ అజ్గరుద్దీన్, శ్రీనివాస్, కోమరయ్య, నర్సయ్య, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళా హత్య కేసును ఛేదించిన పోలీసులు



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 07(నినాదం న్యూస్):** మహిళను హత్య చేసిన కేసును మరిపెడ పోలీసులు ఛేదించారు. శనివారం నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించారు. మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కృష్ణ కిషోర్ కేసు వివరాలను వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం శివారులో ఈ నెల ఒకటో తారీఖున హత్యకు గురైన మహిళా ఉల్లేపల్లి గ్రామం బంటు వెంకటమ్మ 55 సంవత్సరాలు గౌడ కులం, కూలి మేస్త్రి, నిందితుడు సాగాల వీరన్న సూర్యాపేటకు జిల్లా ఇతను కూడా కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. సంవత్సరం క్రితం మృతురాలికి నిందితుడితో పరిచయం ఏర్పడింది. కూలి పని చేసుకుంటూ ఉన్న క్రమంలో పరిచయం కాస్త చనువుగా మారడంతో మృతురాలి ఎక్కడికైనా బయటికి వెళ్లాలంటే నిందితుడు అయిన వీరన్న బైకుపై తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో నిందితుడు సాగాల వీరన్నకి డబ్బులు అవసరం ఉండి మృతురాలికి ఫోన్ చేసి అడగగా ఒకటో తారీఖున మరిపెడకు వచ్చి ఇస్తానని మృతురాలు సమాధానం ఇచ్చిందని, మరిపెడ కు వచ్చి బ్యాంకు పని ముగించుకొని సాయంత్రం నాలుగు గంటల సమయంలో నిందితుడు సాగాల వీరన్న ద్విచక్ర వాహనంపై పాతర్లపాడు మీదుగా హత్య జరిగిన ప్రదేశంలో మద్యం సేవించి, నిందితుడు డబ్బులు మూడు వేలు అడగగా, అంత లేదని మృతురాలు 2 వేలు ఇవ్వగా కోపానికి గురైన నిందితుడు బంగారం కావాలని అడగగా ఒకరికొకరు పరస్పరం గొడవ పడడంతో నిందితుడు చేతులో ఉన్న బీర్ బాటిల్ తో తలపై కొట్టి అదే బాటిల్ ను గొంతులో పొడిచి మృతి చెందిన అనంతరం బంగారు పుస్తెలతాడు, నల్లపూసల తాడు, ఇమిటేడ్ గాజులు, మొబైల్ ఫోన్ తీసుకుని మృతురాలిని పక్కనే ఒక నీటి గుంతలో పడేసి అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగిందన్నారు. గుండెపుడి గ్రామం నుండి వెళ్తూ గ్రామ శివారులో బంగారాన్ని దాచిపెట్టి, వెళ్తున్న క్రమంలో కాకరవాయి ప్రాంతంలో ద్విచక్ర వాహనం నుండి స్కిడ్ అయ్యి పడిపోవడం జరిగిందని, మరుసటి రోజు నిందితుడు హాస్పిటల్ కి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకున్నారన్నారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై సతీష్ కేసును చాకచక్యంగా ఛేదించి నిందితుడిని విచారణ చేయగా నేరాన్ని ఒప్పుకున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులతో సాహసం చేయటం, వారిని గుడ్డిగా నమ్మి వారి చేతిలో ప్రాణాలు కోల్పో వద్దన్నారు. ఏదైనా ఆపద వస్తే 100కు డయల్ చేయాలని సూచించారు. ఈ కేసు ఛేదించిన మరిపెడ పోలీసులు సిఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై సతీష్, పిసీలు రమేష్, స్వామి, వేణు, మహేష్, రమ్య, శాంత, డ్రైవర్ సందీప్ లను డీఎస్పీ కృష్ణ కిషోర్ అభినందనలు తెలియజేశారు. ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి రివార్డ్ లు కూడా అందే విధంగా చూస్తానన్నారు.

# 25% వైన్స్ షాపులను గౌడ కులస్తులకు కేటాయించాలి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 7 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రానున్న వైన్స్ షాప్ టెండర్లలో గౌడ కులస్తులకు 25% వైన్ షాపులను కేటాయించాలని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు గుండు శ్రీరాముగౌడ్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ డివిజన్ గౌడ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులకు 25% వైన్ షాపులను స్థానికులకే కేటాయించాలని ఆయన సూచించారు. గౌడ కులస్తులకు కేటాయించిన వైన్ షాపులను ఇతరులకు ఇవ్వద్దని బినామీలకు స్థానం కల్పిత వద్దని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సురకారపు ఉదయ్ కుమార్ గౌడ్, అన్నబోయిన తిరుపతయ్య గౌడ్, గుణగంటి శ్రీనివాస్ గౌడ్, కాకునూరు విజయ్ శేఖర్, పెద్ది సైదులు గౌడ్, అంబటి రాములు గౌడ్, అయితగాని సత్యం గౌడ్, డి. రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం కారాదు

**జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటిద్దాం**

**సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు**

**దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్**

**రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జర్నలిస్టు సంఘాలు అధికార పదవుల కోసం పాలక పక్షాలకు అమ్ముడు పోతున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టు సం ఘాలు జర్నలిస్టుల పక్షాన ఉండాలే తప్ప పాలక పక్షం ఉండరాదని అన్నారు. ఆది వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతుందని, ఈ వైఖరిని జర్నలిస్టులు సమిష్టిగా ప్రతి ఘటించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా నేటికి జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలి స్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలి స్టులకు అన్యాయం చేశాయని విమర్శిం చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సం ఘాలు చెప్పాలని అన్నారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడి గం చేస్తూ, జర్నలిస్టులకు అన్యాయం చేస్తు న్నారని దుయ్యబట్టారు. అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇండ్ల స్థలాల విష యంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, అందుకే నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున తమ సంఘంలో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్ధమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ , పంతాటి రవీందర్, పోలుమారి గోపాల్ సీనియర్ జర్నలిస్టు ఎండి సాదిక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామి దాస్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పర్కాల సమ్మయ్య గౌడ్, అడ్ హక్ కమిటీ కన్వీనర్ రంజిత్, కో-కన్వీనర్ మురళీ తదితరులు పాల్గొని మాట్లాడారు.

**భూపాలపల్లి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా తృతీయ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడుగా బండారి రాజు(హెచ్ ఎం టీవీ), ఉపాధ్యక్షులుగా కటకం రాజు (ఆంధ్రప్రభ), నాగుల సంతోష్ (విజయక్రాంతి), తోట చంద్రశేఖర్ (విజన్ఆంధ్ర), కార్యదర్శి మార్క మురళీకృష్ణ (మెట్రో ఈవెనింగ్), సహాయ కార్యదర్శి పిల్లి రామలింగం(సీ2 తెలంగాణ), బాసాని రాజబాబు (ఐన్యూస్), కోశాధికారి గుర్రపు రాజేందర్(మనం), కార్యవర్గ సభ్యులు మైదం మహేష్, దేవేంద్రచారి, సదాశివ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గైని రమేష్ (వార్త), పెండ్యాల రంజిత్(వీ6), నేషనల్ కౌన్సిల్ సభ్యులు పర్కాల సమ్మయ్య తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జ్‌గా రాజన్న



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ఆదేశాల మేరకు కాటారం మండలానికి చెందిన కందుగుల రాజన్నను మంథని నియోజకవర్గ ఇంచార్జీ నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ప్రకటించారు. ఈ మేరకు నియోజకవర్గం కేంద్రం లోని డా.బి.ఆర్ అంబేద్కర్ మాల మహానాడు కమ్యూనిటీ హాల్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. నూతనంగా నియోజకవర్గం ఇంచార్జ్ గా నియా మకమైన కందుగుల రాజన్న మాట్లాడుతూ ఈ నెల 8న నిర్వహించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గం, డివిజన్, మండల ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. నియోజకవర్గం నాయకులు అప్పాల పోచమల్లయ్య, టీం అధ్యక్షులు నూకల శంకర్, మండల అధ్యక్షులు జంజర్ల రాజు, ఎరుకల ప్రవీణ్, రాజయ్య పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచిన కొండాయిలుపల్లి గ్రామం

**-పేద కుటుంబానికి అండగా నిలిచిన ఊరు**



**నల్లబెల్లి సెప్టెంబర్ 7(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో కొండాయిలుపల్లి గ్రామం మానవత్వానికి మరోసారి నిదర్శనంగా నిలిచింది. గ్రామానికి చెందిన రేశోజు రాజయ్య ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన చికిత్స కోసం కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రుల్లో రెండు లక్షల వరకు ఖర్చు చేసినప్పటికీ ప్రాణాలు నిలువలేదు. కుటుంబ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా మారడంతో గ్రామస్తులు కదిలిపోయారు. ఎవరూ వెనుకాడకుండా గ్రామ పెద్దలు, యువత, స్త్రీలు అందరూ ముందుకు వచ్చి తలా కొంత చెల్లించి సహాయం చేశారు. మొత్తం 55,700 రూపాయలు సేకరించి ఈరోజు గ్రామ పెద్దలు యువత సమక్షంలో రేశోజు రాజయ్య కుటుంబానికి అందజేశారు. ఈ సాయం కుటుంబానికి ఊరటనిస్తూ మేము ఒంటరిగా లేము ఊరంతా మాతో ఉంది అన్న ధైర్యాన్ని నింపింది. గ్రామస్తుల ఉదారత పట్ల రేశోజు రాజయ్య భార్య సుగుణ కొడుకు దిలీప్ కూతురు శిరీష గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెస్టారెంట్‌ను సందర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం) :** వనపర్తి పట్టణంలో పాత బస్టాండ్ సమీపంలో గల హోటల్ తాజ్ మండి రెస్టారెంట్ ను ఆదివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా యజమాని భరత్ చికెన్ సెంటర్ సమద్, అదనాన్, అదిల్ వారి కుటుంబ సభ్యులను కలిసి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట మాజీ కౌన్సిలర్స్ సమద్, బండారు కృష్ణ, స్టార్ రహీం, ప్రేమనాథ్ రెడ్డి, జి.రమేష్, జోహెబ్ హుస్సేన్, డానియల్, ఇమ్రాన్, అలీమ్, గౌస్, జావీద్, ఏకే.పాషా, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, సమీన్, అమీర్, వహీద్, ఆరిఫ్, నందిమల్ల సుబ్బు, మున్నీ, సాదిక్, యూసుఫ్, నయూమ్, ఖయ్యూం, ఖాదర్, వంశీ, రాహుల్, రఘు, సోహైల్, అబ్బాస్, అర్బాబ్, మాలిక్, ఇర్ఫాన్, సత్యం గౌడ్ ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సాయం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం) :** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం మున్ననూరు గ్రామానికి చెందిన ఏదుల బాలకృష్ణ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయాన్ని మున్ననూరు గ్రామ అధ్యక్షులు దీరమల్లు యాదవ్ గోపాల్ పేట ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డికి తెలిపారు. వెంటనే ఆయన ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే తక్షణమే మానవత దృక్పథంతో స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి రూ. 5 వేల సహాయాన్ని అందించారు.

## రైతులకు రాయితీపై పరికరాలు

**నూతనకల్ సెప్టెంబర్ 7(నినాదం):**



రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు రాయితీపై అందజేస్తున్నట్లు వ్యవసాయ మండల ఇన్చార్జి అధికారి మల్లారెడ్డి ఆదివారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం, ఇతరు లకు 40 శాతం రైతులతో పనిముట్లు అందజేస్తు న్నట్లు పేర్కొన్నారు. బ్యాటరీతో నడిచే స్ప్రేయర్ 182, ఎస్సీ 29, ఎస్టీ 17, జనరల్ 136, తైవాన్ స్ప్రేయర్ 28, ఎస్సీ 5, ఎస్టీ 3, జనరల్ 29, ట్రాక్టర్ తో నడిచే రోటవేటర్లు 8, ఎస్సీ 1, ఎస్టీ 1, జనరల్ 6, విత్తనాలు ఎరువు, పరికరం 2, ఉన్నట్లు తెలిపారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు , బ్యాంకు ఖాతా, ఆర్సీ జిరాక్స్ జత చేసి పూర్తి వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని కోరారు.

# రైతు ప్రయోజనాలకు అనుగుణంగా కుంటల పునర్నిర్మాణం

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం)** రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా కుంటల పునర్నిర్మాణం పనులు చేపడతామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెం క్రాస్ రోడ్డు పక్కన వాటర్ షెడ్ అంతర్భాగంలో నిర్మించిన కుంటను ఆదివారం తాండ రైతుల కోరిక మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంట ఎత్తును పెంచి సాగు నీరు అందించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కుంటను ఆధునీకరించడం ద్వారా 50 ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఈ కుంట చిన్నదిగా ఉండడంతో చాలిచాలని సాగు నీరు అందుతుందని చెప్పారు. కాబట్టి కుంట ఎత్తు నాలుగు ఫీట్లు పెంచి భీమా కాలువ ద్వారా పైపు లైన్ వేసి పునరుద్ధరించాలని రైతులు నిరంజన్ రెడ్డిని కోరారు. ఈ ప్రాంతాన్ని సునిశితంగా పరిశీలించిన మాజీ మంత్రి రైతుల సంక్షేమమే లక్ష్యం అని, నిపుణుల సలహాతో సాధ్య అసాధ్యాలను చర్చించి భీమా కాలువ నుండి పైప్ లైన్ వేయించి కుంటను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలతో ఉత్సాహంగా గడిపిన మాజీ మంత్రి మండల పర్యటనలో భాగంగా కార్యకర్త గోవిందు నాయక్ నూతన స్కూటీనీ స్వయంగా నడిపి ఉత్సాహపరిచారు. అనంతరం ఒక టీ స్టాల్ దగ్గర నాయకులు, కార్యకర్తలతో కలిసి తేనీరు సేవించి పార్టీ, ప్రజా సమస్యలు చర్చించి పలు సూచనలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, మాధవ్ రెడ్డి, నరసింహ, ధర్మా నాయక్, నారాయణ నాయక్, మహేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, చిట్యాల రాము, కృష్ణ నాయక్, రూప్లా నాయక్, తిక్క నాయక్, సరియ నాయక్, దేవుడు నాయక్, గోవిందు నాయక్, హనుమంతు నాయక్, నార్య నాయక్, పాండు నాయక్, దేవుడు, శంకర్ నాయక్, కృష్ణా నాయక్, భీముడు, గోవిందు, పాండు, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బా గాంధీ విద్యార్థినులకు సమయానుకూలంగా ఆహారాన్ని అందించాలి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 7 (నినాదం) :** మాడుగులపల్లి కస్తూరి పాఠశాలలో విద్యార్థులకు సమయానికి టిఫిన్ అందించడం లేదని ఎస్ఎఫ్ఐ డివిజన్ జగన్ నాయక్ కోరారు. ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ నగర్ లో మాడుగుల పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలకు ఆదివారం రోజు ఉదయం 8 గంటలకు పెట్టాల్సిన టిఫిను 10 45 నిమిషాలకు పెట్ట డం జరిగిందని తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించ కుండా 9 వ తరగతి పదో తరగతి విద్యార్థులతో చపాతీలు చేయించడం జరుగుతుందని ప్రభుత్వం నుంచి అందించే మెనూ ఏ మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యవేక్షించని ఎస్ఓపై తక్షణం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, మిర్యాలగూడ మండల కార్యదర్శి మనీ కోటేష్ తదితరులు పాల్గొన్నారు

## సొంత ఖర్చుతో రోడ్డుకు మరమ్మతులు



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 7( నినాదం):** అధ్వానంగా మారిన రోడ్డుకు సొంత ఖర్చుతో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంతంగి దశరద మరమ్మతు చేయించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 14వ వార్డు వినాయక నగర్ కాలనీలో రోడ్డు వర్షాలు కురవడంతో ఉన్న రోడ్లు మట్టితో నిండిపోయి, లోతైన గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డులో వెళ్లే ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో వెంటనే కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి దశరదకు తెలియజేయడంతో వెంటనే పర్యవేక్షిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ఆదేశాల మేరకు స్థానిక వార్డు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చుతో మరమ్మతులు చేపడుతున్నానని తెలిపారు. గుంతలమయమైన రోడ్లపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నిరోధించడానికి రహదారి గుంతలను మట్టితో పూడ్చి మరమ్మతులు చేసినట్లు చెప్పారు. ప్రజల సమస్యల పట్ల సున్నితంగా స్పందించి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి సృజన్, వరిపల్లి లక్ష్మయ్య, రత్నావత్ నాగరాజు, జాటోత్ రాజేష్ నాయక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం




**మిర్యాలగూడ సెప్టెంబర్7( నినాదం):** ముస్లింమైనారిటీ అభ్యున్నతికి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు అందించాలని ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అంకితభావంతో కృషి చేయాలని అమీర్ షరీఫ్, అన్వర్, మన్నాన్ లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణ శివారులోని తిరుమల టౌన్షిప్ లో వేములపల్లి గ్రామ మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50సం.రాల క్రితం గ్రామం విడిచి వెళ్లిన వారు మరియు ప్రస్తుత నివాసం ఉంటున్న 100 మంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రతుకుతెరువుకై పల్లె ప్రాంతాలను విడిచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి వివిధ వృత్తులలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు వారందరినీ ఒకే చోట కలుసుకునే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం ఎంతగానో దోహద పడినట్లు వారన్నారు. అనంతరం ముస్లిం పెద్దలను మరియు సంఘ సేవకులైనా మునీర్, రషీద్, జావిద్, జలాల్, రావుఫ్, కాలిమ్ సాబ్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో రహీం, ఇమామ్, అబ్రార్, షౌకత్, హమీద్, సత్తార్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్, ప్రజా ఆరోగ్యంపై సమీక్ష



**మిర్యాలగూడ సెప్టెంబర్ 7 (నినాదం ):** ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ , ప్రజారోగ్యం, జాతీయ రహదారి, ఆర్అండ్బి, నీటిపారుదల వంటి అన్ని శాఖల అధికారులతో మునిసిపాలిటీ అభివృద్ధి పనులకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణంఅమృత 2.0 కింద 10 ఓవర్ హెడ్ ట్యాంకులు వీలైనంత త్వరగా నిర్మించబడతాయి. భూగర్భ డ్రైనేజీ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. స్టాఫ్ నిర్వహణస్టేప్ -1 మరియు స్టాఫ్ -2 పని చేసే స్థితిలో ఉండాలి. తాగునీటి పైప్‌లైన్అన్ని మునిసిపల్ పరిమితుల్లో పైప్‌లైన్ వేయబడుతుంది. రాజీవ్ చౌక్ వద్ద పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి సూచించారు. బ్యూటిఫికేషన్ ఆఫ్ వర్క్ కింద పెండింగ్‌లో ఉన్న సుందరీకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయబడతాయి. మురుగునీటి గల్వర్ యంత్రం కొనుగోలు ప్రతిపాదన తయారు చేయాలని సూచించారు .సెంట్రల్ లైటింగ్ జాతీయరహదారి మార్గంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయబడుతుంది. ఫ్లేయర్ లవ్ సుందరీకరణకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. మున్సిపల్ శ్రీనివాస్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నటువంటి అధికారులు సూపరింటెండింగ్ ఇంజనీర్, డిప్యూటీ డైరెక్టర్లు ఇరిగేషన్, విద్యుత్), మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

## ప్రతీ రైతుకు యూరియా అందిస్తాం


**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**




**మిర్యాలగూడ సెప్టెంబర్ 7 (నినాదం ):** యూరియా ప్రతి రైతు కు అందిస్తామని ఎవ్వరు కూడా ఆందోళన చెందొద్దని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తు ల లక్ష్మారెడ్డి అన్నారు. ఆది వారం స్థానిక ఎమ్మెల్యే క్యాం ప్ కార్యాలయంలో వ్యవసా య ఏవో లు, ఏఈవో లు,ప్యాక్స్ సీఈఓల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు .మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతీ రైతుకు , ప్రతీ ఎకరాకు యూరియా అందేవిధంగా ప్రతిఒక్కరం కృషి చేయాలి అన్నారు.. బ్లాక్ మార్కెట్ కి దళారులకు యూరియా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టేందుకు కేంద్రం యూరియా కొరత పెట్టి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టె విధంగా మనకి వచ్చిన యూరియాను అవసరమైన ప్రతీ రైతుకు అందేవిధంగా ఒక ప్రణాళికతో చేయాలి అన్నారు. ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం.. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, రైతుల పక్షాన ఉండి రైతులకు అండగా ఉంటామని అన్నారు. మిర్యాలగూడ ఇన్చార్జి ఏ డి ఏ, ఏవో సైదా నాయక్, వేములపల్లి అడవిదేవులపల్లి దామరచర్ల ఏవోలు సరిత, రూసేంద్రమణి కిషోర్ కుమార్, వేణుగోపాల్, ప్యాస్ సి ఓ లు. వెంకట్ రెడ్డి, కాకునూరు సైదులు, రవీందర్ రావు, మల్లయ్య, అంజయ్య, సతీష్, రోహిత్, అంజయ్య, వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి నాగిరెడ్డి, నాగేశ్వరరావు, ఏఈఓ లు షఫీ, గోపి, లావణ్య, ప్రియాంక, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

# మీకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తా.. మంచిగా చదువుకోండి

**కస్తూరిబా విద్యార్థినులకు.. కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా**





**మునుగోడు సెప్టెంబర్ 7 (నినాదం):** యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు నియోజకవర్గంలోని, నారాయణపురం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అనంతరం పాఠశాల మొత్తం పరిశీలించారు. విద్యార్థినుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు, డార్మెటరీ హాల్స్, బాత్రూంలు, టాయిలెట్లు, ప్లే గ్రౌండ్ లాంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయా అని ఆరా తీశారు.. పాఠశాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు..ప్రతి తరగతి గది, డార్మెటరీ హాల్ లను పరిశీలించి.. విద్యార్థినుల సంఖ్యాకు సరిపడా అదనపు తరగతి గదుల నిర్మాణం, నూతన డార్మెటరీ హాల్స్ తో పాటు 12 మంది విద్యార్థినీలకు ఒక్కో టాయిలెట్, బాత్రూమ్స్ చొప్పున ఉండేలా సరిపడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు..కస్తూరిబా బాలికల పాఠశాల పరిసరాలని కలియ తిరుగుతూ, ప్లే గ్రౌండ్ ఎలా ఉండాలి ఎటువైపు డార్మెటరీ హాల్స్, అదనపు తరగతి గదులు ఉండాలనే అంశం పై సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు..ప్రభుత్వ విభాగానికి చెందిన, ఇంజనీర్లు వేసిన ఇంజనీర్ ప్లానను పరిశీలించి ..విద్యార్థినుల భవి ష్యత్తు కోసం మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రెడీ చేయించి పనులు మొదలు పెడతామన్నారు.. ఇప్పటికే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ బృం దంతో ఎటువంటి మౌలిక సదుపా యాలు అవసరం అనే విషయాలను స్వయంగా తెప్పించుకున్న ఎమ్మెల్యే ఆ వైపుగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నామన్నారు.. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల మౌలిక వసతుల అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. ఆయన ఇప్పటికే మర్రిగూడెం కస్తూరిబాలో 1 కోటి 25 లక్షల రూపాయల సొంత నిధులతో 9 అదనపు తరగతి గదులు,30 కి పైగా బాత్రూంలు, టాయిలెట్స్ నిర్మాణంతో పాటు సరిపడా ఆట స్థలాన్ని కూడా తయారు చేసి ఇస్తున్నామని గుర్తు చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి సాయ శక్తుల కృషి చేస్తున్నామన్నారు.. ఎమ్మెల్యే వెంట నాయకులు కస్తూర్బా సిబ్బంది, సంబందిత శాఖ ఇంజనీర్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉత్తమ విద్యార్థి అవార్డు అందుకున్న బాలు సాని మణిదీప్

### -అభినందించిన మంద శ్రీనివాస్ గౌడ్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 07(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఉత్తమ విద్యార్థి నాయకుడి గుర్తింపు అవార్డు ను పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన బాలుసాని మణి దీప్ గౌడ్ అందుకున్నారు.ఆదివారం డాక్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్ అంటి డ్రగ్ అవేర్నెస్ లో తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై, రాష్ట్రంలో గుర్తింపు పొందిన విద్యార్థి నాయకుడు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తను చేసిన సేవలకు గాను తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్ బాలుసాని మణిదీప్ కి ఉత్తమ విద్యార్థి నాయకుడి గుర్తింపు అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు పది వేల మంది ప్రజలు, విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. అంతేకాకుండా దంత వైద్యం పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాల తో పల్లె దంత సేవ, బస్తీ డెంటల్ చెక్ అప్ లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## యాదవ సంఘంలో ఏ కార్యక్రమం జరిగిన అందరు నాయకులని పిలుస్తున్నాం

### -యాదవ సంఘం అధ్యక్షులు పాతపల్లి రవికుమార్ యాదవ్



**గోదావరిఖని సెప్టెంబర్ 07 (నినాదం):** గోదావరిఖని యాదవ్ సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ఎవర్నీ పిలవడు అని మాకు ఎవరు చెప్పలేదు అని అబద్ధం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ పై అసత్యపు ఆరోపణలు చేసిన బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి సోషల్ మీడియాలో చేసిన అసత్యపు ఆరోపణలు అబద్ధం యాదవ్ సంఘం నాయకులకు ఎమ్మెల్యేగా నన్ను ఒక్కడినే పిలవాలని ఇతర రాజకీయ పార్టీల నాయకులను పిలవద్దు అని మాకు ఏ నాయకులు చెప్పలేదు అని అధ్యక్షులు పాతపల్లి రవికుమార్ యాదవ్ అన్నారు యాదవ్ సంఘంలో మల్లన్న పట్నాల గాని శ్రీకృష్ణాష్టమి వేడుకలకు గాని అన్ని రాజకీయ పార్టీలను పిలిచి వారికి గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు యాదవ సంఘం అన్ని కుల సంఘాల నాయకులను అన్ని రాజకీయ పార్టీల వారిని ఎప్పుడు మేము తక్కువ చేసి చూడలేదన్నారు ఇలా యాదవ సంఘంపై అసత్యపు ఆరోపణలు చేయకూడదని సూచించారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



**కాగజ్ నగర్ (నినాదం):** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ఆదివారం దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర పదవ మహాసభల పోస్టర్స్ ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ చేతుల మీదుగా ఆయన ఇంటిలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల్లో ఒక దళిత జర్నలిస్టు ఫోరం యూనియన్ స్థాపించి రాష్ట్ర పదవ మహాసభ కార్యక్రమాలు చేయడం చాలా సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈర్ల సతీష్, కొమురం భీమ్ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి రతన్ కుమార్, దళిత జర్నలిస్ట్ ఫోరం కమిటీ సభ్యులు సిద్ధార్థ, అంజనేయులు, ఈర్ల సునీల్, దుర్గం నిరంజన్, కదారి శీను, ప్రదీప్ పాల్గొన్నారు.

# ప్రజలకు అన్యాయం జరిగితే ఎలాంటి పోరాటానికైనా సిద్ధం

### మరోసారి స్పష్టం చేసిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు న్యూస్ సెప్టెంబర్ 7 (నినాదం)** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా.సంస్థాన్ నారాయణ పూర్ మండల కేంద్రంలో, ట్రిబుల్ ఆర్ రైతుల సమస్యలపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న చౌటుప్పల్ డివిజన్ రైతులు తొక్కని గడపలేదని అన్నారు రాజగోపాల్ రెడ్డి గట్టివాడు కొట్లాడుతాడు అనే అభిప్రాయం నాపై మీకు ఉండదని ఆయన అన్నారు.గతంలో మునుగోడు నియోజకవర్గంనికి నిధులు రాకపోతే రాజీనామా చేసి ప్రభుత్వాన్ని మీ కాళ్ళ దగ్గర పెట్టాను.. నా రాజీనామా వల్ల చౌటుప్పల్- నారాయణపూర్ రోడ్డు జరిగినది,, చౌటుప్పల్ కి వంద పడకల ఆసుపత్రి,, గట్టుప్పల్ మండలం, చండూరు రెవిన్యూ డివిజన్, శివన్న గూడెం రిజర్వాయర్ భూమి నిర్వాసితులకు డబ్బులు రావడం జరిగిందని తెలిపారు. రాజీనామా చేస్తే మునుగోడు నియోజకవర్గంనికి ఇవన్నీ జరిగినాయని గుర్తు చేశారు. నాకు హామీ ఇచ్చిన మాట వాస్తవం అని కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తానన్నారు. ఆలస్యమైన సరే పర్వాలేదు నేను ఎదురు చూస్తాను.. నాకు ఓపిక ఉందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై నా మునుగోడు నియోజకవర్గ ప్రజలు తిరగబడతారని తెలిపారు.నాకు అన్యాయం జరిగిన పర్లేదు కానీ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు మాత్రం అన్యాయం జరిగే పని చేయవద్దు. ఒకవేళ చేసిన నా నిర్ణయం ఎంత దూరమైన పోతుందని, ముక్తకంఠంగా తెలిపారు. రాజగోపాల్ రెడ్డిని ఇన్నుసె చేయడం అనేది ఎవరి వల్ల కాదని ఎక్కడికి అక్కడ ప్రభుత్వ స్తంభిస్తేనే మీ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. మరొక సారి అవసరమైతే ఎంత త్యాగమైనా చేయడానికి రాజగోపాల్ రెడ్డి సిద్ధమని మీరు కూడా సిద్ధంగా ఉండాలని మునుగోడు నియోజకవర్గ ప్రజలను కోరారు. నేను ఉన్న పార్టీ రోలింగ్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ను నియోజకవర్గానికి అన్యాయం జరిగితే నేను ప్రభుత్వంతో పోరాటడానికి సిద్ధంగా ఉన్నాను. మీరు కూడా వెనుకడుగు వేయకుండా పోరాటానికి సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. నేను లాలూచీపడి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి పదవి ఇస్తే చప్పుడు చేయకుంట కూర్చోను.. మా రైతులకు అన్యాయం జరిగితే పదవి వద్దు పైసలు వద్దు నా ప్రాంత ప్రజల ముఖ్యమని చెప్తానని అన్నారు. ఏలాంటి అనుమానం అవసరం లేదు,, నాకు మీకు న్యాయం జరిగేంతవరకు మీ వెంట నేను ఉంటానని ట్రిబుల్ ఆర్ రైతులకు భరోసా ఇచ్చారు. 2018 లో చెప్పాను, మళ్లీ చెప్తున్నా నేను మీ ఇంట్లో సభ్యుడిగా వచ్చాను.. మీ ఇంట్లో సమస్య ఉంటే దానికోసం పోరాడే వ్యక్తినని తెలిపారు. ట్రిబుల్ ఆర్ అనేది పెద్ద విషయం,, ,ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకోవచ్చి మీకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని చెప్పారు.ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుంది అంటే నేను ఎంత దూరమైన వెళ్తాను, ఎంత త్యాగమైనా చేస్తాను, ఎంత పోరాటానికైనా సిద్ధంగా ఉంటానని అన్నారు.

### విశ్వకర్మ జాతీయ పురస్కారానికి

# ఎంపికైన నరసింహ చారి



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 07 ( నినాదం )** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కు చెందిన బ్రహ్మ శ్రీ చేపూరి నరసింహ చారికి విశ్వకర్మ స్ఫూర్తి లేజండరి జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగినదని కార్యనిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు బ్రహ్మ శ్రీ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరా చారి చైర్మన్ బ్రహ్మశ్రీ పోలో జు రాజ్ కుమార్ చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధునిక ధార్మిక కళాపరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ మరియు తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 17 సెప్టెంబర్ 2025 విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి ప్రతి సంవత్సరం విశ్వకర్మ జాతీయ పురస్కారాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సంవత్సరానికి గాను హుజూర్ నగర్ కు చెందిన బ్రహ్మ శ్రీ చేపూరి నరసింహ చారికి విశ్వకర్మ స్ఫూర్తి లేజండరి జాతీయ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగినదని తెలియజేశారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో సెప్టెంబర్ 14 న ఉదయం 10 గంటలకు వేదిక శ్రీరాజ్య లక్ష్మి కన్వెన్షన్ హాల్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు తెలిపారు.

## సీఎంఆర్ అప్పగించని మిల్లర్లపై కఠిన చర్యలు

### -జిల్లాలో సీఎంఆర్ బకాయిలపై మంత్రి జూపల్లి సమీక్ష



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం)** మిల్లర్లు సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) పాత బకాయిలను చెల్లించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అవసరమనుకుంటే ఆర్.ఆర్ యాక్ట్ (రెవెన్యూ రికవరీ యాక్టు) కింద ఆయా మిల్లుల యజమానుల నుంచి రికవరీ చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.ఆదివారం డా.బీఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీఎంఆర్ బకాయిలపై వనపర్తి జిల్లా అధికారులతో మంత్రి జూపల్లి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంత వరి ధాన్యం సేకరించారు? జిల్లాల వారీగా మిల్లర్ల నుంచి రావాల్సిన పాత బకాయిలు ?, ధాన్యం సేకరణ? తిరిగి సీఎంఆర్ డెలీవరి ఎంత చేశారు? ఇంకా ఎన్ని బకాయిలు ఉన్నాయి?, బకాయిదారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? స్టాక్ నిల్వల గురించి అడిగి తెలుసుకున్నారు.సీఎంఆర్ కు సంబంధించి ఇంకా బకాయిలు మిల్లర్ల నుంచి రావాల్సి ఉన్నాయని మంత్రికి డీఎం తెలిపారు.వనపర్తి జిల్లాలో మొత్తం 180 రైస్ మిల్లులు ఉండగా, 168 రా రైస్ మిల్లులు, 12 బాయిల్డ్ రైస్ మిల్లులు ఉన్నాయని, 29 మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు కాగా, 5 మిల్లర్లపై ఆర్ఆర్ యాక్టు క్రింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు వివరించారు. సీఎంఆర్ బకాయిల సేకరణలో ప్రభుత్వం సీరియస్ గా ఉందని, సీఎంఆర్ అప్పగించని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని,మిల్లులకు కేటాయించిన ధాన్యం ఆ మిల్లుల్లో లేకుంటే వారిపైనా కేసులు నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. సీఎంఆర్ ఇవ్వని మిల్లర్లపై ఆర్ఆర్ యాక్ట్ కింద ఆస్తులు జప్తునకు చర్యలు తీసుకోవాలని, మిల్లర్లు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ప్రదర్శన గృహం ఇట్లా.. జనం వెళ్ళేది ఎట్లా..?

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది. సొంత స్థలం ఉంటే ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తుందని ప్రకటించింది. రూ.5 లక్షల్లో గృహ నిర్మాణం చేపట్టి ప్రజలకు చూయించాలని ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రాల్లో ప్రదర్శన గృహాలను నిర్మించి ప్రజలు చూసేందుకు ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయం వెనక ప్రదర్శన గృహాన్ని నిర్మించారు. ఇందులోనే హౌసింగ్ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ గృహంలో ఏఈ తోపాటు హౌసింగ్ సిబ్బంది ఉంటారు. కానీ ఈ ప్రదర్శన గృహానికి ప్రజలు కానీ అధికారులు కానీ వెళ్లేందుకు ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. ప్రదర్శన గృహం చుట్టూ పెద్దఎత్తున పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం, చెత్తాచెదారంతో ఉండడంతో ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. మరోపక్క విషసర్పాల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇదంతా చూస్తున్న సంబంధిత అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరించడంతో పలు విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంపై హౌసింగ్ పీడీ విటోబా ను వివరణ కోరగా..పిచ్చి మొక్కలు పెరగడం, చెత్తాచెదారం ఉండడం వాస్తవమేనని



త్వరలోనే క్లీన్ చేయిస్తామని చెప్పారు

### అప్పుడే మంచిగా ఉండే

## బిఆర్ఎస్ విస్తృత ప్రచారం



**చెన్నూర్ సెప్టెంబర్ 7(నినాదం):** చెన్నూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ప్రారంభించిన అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చెన్నూరు మున్సిపాలిటీలోని ప్రతి వీధి, ప్రతి ఇల్లు తిరుగుతూ ప్రజలందరి నుండి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ విస్తృతంగా ప్రజల్లోకి బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్తున్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మర్చిపోయి, ప్రజలకు చేస్తున్న ద్రోహాన్ని ఇంటింటికి తిరిగి వివరిస్తున్నారు అప్పుడే మంచిగా ఉండే అనే ఎజెండాతో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వార్డులలో ప్రతి ఇల్లు తిరుగుతూ అప్పుడు ఎలా ఉండే, ఇప్పుడు ఎలా ఉంది, అని ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు....

## చెన్నూర్‌లో మహమ్మద్ ప్రవక్త జయంతి ర్యాలీ



**చెన్నూర్ సెప్టెంబర్ 7 (నినాదం):** చెన్నూర్ పట్టణంలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు జయంతి సందర్భంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు పురస్కరించుకొని పట్టణ పుర వీధుల్లో భక్తి శ్రద్ధలతో ర్యాలీ నిర్వహించిన ముస్లిం సోదరులు భక్తి శ్లోకాలు పాడుతూ ఐబీ దర్గా నుండి పట్టణ పుర వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ లో పెద్ద ఎత్తున పాల్గొన్న చెన్నూర్ పట్టణ ముస్లిం మైనారిటీ ప్రజలు మసీదు గురువులు మత పెద్దలు చిన్నారులు సోదరులు పాల్గొన్నారు..

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**మునుగోడు సెప్టెంబర్ 7 (నినాదం)** మునుగోడు నియోజక వర్గం. నాంపల్లి మండల పరిధిలో గల స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన, తల్లోజు ధనయ్య చారి ఆదివారం ఆకస్మికంగా మరణించడంతో విషయం తెలుసుకున్న, నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి ధనయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. వీరి కుటుంబ సభ్యులకు 10000/- పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే లక్ష్మణపురం గ్రామానికి చెందిన, దెప లలితమ్మ అనారోగ్యం తో మరణించడంతో లలితమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరి కుటుంబ సభ్యులకు 10000/- పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బెక్కం రమేష్, మాజీ ఉప సర్పంచ్ చెవుల రఘుమారెడ్డి, ఆవుల వెంకటయ్య, నలుపు వెంకటేశ్వర్లు, గడ్డి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో రక్తదానం



**కోదాడ, సెప్టెంబరు 7(నినాదం):** కోదాడ యునైటెడ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీని ఆదివారం కోదాడ పట్టణంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో100 మంది పాల్గొనగా ఖమ్మంలోని నోవా కేర్ బ్లడ్ బ్యాంకు కు అందించారు.తల్లి జన్మనిస్తుందని రక్తదాత పునర్జన్మను ఇస్తాడన్నారు. మానవ రక్తాన్ని మించిన ప్రత్యానమయం లేదని రక్తాన్ని ఉత్పత్తి చేయలేమని రక్తదాతలే ప్రాణదాతలు అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం యూత్ నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## గోండ్రియాల పిఎసిఎస్ చైర్‌పర్సన్ పై అనర్హత వేటు..!

**కోదాడ, సెప్టెంబర్ 7(నినాదం):** అనంతగిరి మండల పరిధిలోని: గోండ్రియాల సహకార సంఘ చైర్పర్సన్ నెలకుర్తి ఉషారాణిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు డీసీఓ పద్మ శనివారం అనర్హత వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సహకార సంఘ నూతన చైర్మన్ గా బుర్ర నర్సింహారెడ్డిని నియమిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొద్ది రోజుల క్రితం సంఘంలో ధాన్యం కొనుగోళ్ల విషయం లో చైర్పర్సన్ నెలకుర్తి ఉషారాణి అవకతవకలకు పాల్పడినట్లు డీసీఓకు ఫిర్యాదు అందడం తో విచారణకు ఆదేశించారు. విచారణ జరుగు తున్న క్రమంలో సంఘంలో సదరు చైర్పర్సన్, సొసైటీ కార్యవర్గ, బైలా నిబంధనలకు విరుద్ధంగా 85శాతానికి మించి గోల్డ్ లోన్ తీసుకున్నట్లు గుర్తించారు. ఈ మేరకు 21ఏఏ చట్టం ప్రకారం సొసైటీ చైర్ పర్సన్ పై అనర్హత వేటు వేసినట్లు డీసీఓ తెలిపారు.

## డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పై దాడి అమానుషం




**కోదాడ, సెప్టెంబర్ 7(నినాదం):** కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఓరుగంటి నరేష్ గౌడ్ పై కొందరు దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచరడాన్ని కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మండవ ఉపేందర్ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నరేష్ ని పరామర్శించి దాడి ఏ విధంగా జరిగిందో అడిగి తెలుసుకున్నారు.ఇట్టి చర్య హేయమైనదని బాధితునకు వెంటనే న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# మానవ మనుగడకు చెట్లే ఆధారం

### సెప్టెంబర్ చివరి నాటికి లక్ష్యం పూర్తి

### నర్సరీల్లో పంపిణీకి సిద్ధంగా ఉన్న మొక్కలు

### జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం)** మానవ మనుగడకు చెట్లే ఆధారం అని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలిపేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆయన 'నినాదం' ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని మొక్కలు నాటేందుకు ప్రోత్సహించాలని, చెట్ల యొక్క ప్రాధాన్యతను వివరించాలని కోరారు. ప్రతి చోట మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం 'వనమహోత్సవం' అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందని చెప్పారు. ఎక్కడ ఖాళీ స్థలం ఉన్న వదలకుండా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటి ముందు ఖాళీ స్థలాల్లో, ప్రభుత్వ స్థలాల్లో, రోడ్డు పక్కన, పార్కుల్లో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఎక్కడ కూడా ఖాళీ స్థలాన్ని వదలకుండా మొక్కలు నాటాలని చెప్పారు. విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని, అప్పుడే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుం దన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో ఉపయోగపడతాయని, దీనివల్ల వర్షాలు కురవడంతో పాటు మంచి గాలి పొల్యూషన్ లేని వాతావరణం ఉంటుందని చెప్పారు.

**-సెప్టెంబర్ చివరి నాటికి లక్ష్యం పూర్తి చేస్తాం**

వనపర్తి జిల్లాలో సెప్టెంబర్ చివరి నాటికి మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామని జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి చెప్పారు. జిల్లా లో 19 లక్షల 58 వేల 600 మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటి వరకు16 లక్షల 44 వేల 600 మొక్కలు నాటామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆసుపత్రుల వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువకుల సహకారంతో సంయుక్తంగా వన మహోత్సవాన్ని ముందుకు తీసుకెళుతున్నామని ఆయన గుర్తు చేశారు. ఇంకా 3 లక్షల14 వేల మొక్కలు నాటవలసి ఉందని, ఈ లక్ష్యాన్ని ఈ నెల చివరి వరకు పూర్తి చేస్తామన్నారు.గతంలో నాటిన మొక్కలకు వర్షాలు కురవడంతో మంచిగా నాటుకున్నాయని, ఎక్కడ కూడా నాటిన మొక్కలు ఎండకుండా చూస్తున్నామని తెలిపారు. జిల్లాలో వనమహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరి సహకారంతో లక్ష్యాన్ని అధిగమిస్తామని చెప్పారు.

**-నర్సరీల్లో పంపిణీకి సిద్ధంగా మొక్కలు**

వనపర్తి జిల్లాలో పలు నర్సరీల్లో పంపిణీకి మొక్కలు సిద్ధంగా ఉన్నాయని జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి చెప్పారు.జిల్లా కేంద్రంలోని ఏకో పార్కు వద్ద నర్సరీ, చందాపూర్ రోడ్డులో అమ్మ బావి దగ్గర ఉన్న నర్సరీ, మెడికల్ కళాశాల పక్కన నర్సరీ, శ్రీనివాసపూర్ దగ్గర, గోప్లాపూర్, పానగల్, పెద్దగూడెం నర్సరీల్లో మొక్కలు ఉన్నాయని, ప్రత్యేకంగా హైదరాబాదులోని దూలపల్లి నుండి కూడా మొక్కలు తెప్పించామని ఆయన వివరించారు. దీంతోపాటు జిల్లాలో వివిధ చోట్ల నర్సరీలు ఉన్నాయని, ఆ నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ నర్సరీల్లో వివిధ రకాల మొక్కలు పెంచుతున్నట్లు చెప్పారు.రావి, మర్రి, జువ్వి, మేడి, వేప, చింత, మహాగని, బండ జువ్వా, సీమ చింత, గుమ్మడి టేకు, తెల్లమద్ది, ఎగిస్తా, ఇప్ప, వెదురు, నేరేడి, నెమలి నార, టేకు, జిట్రేగి, ఇరికి, సీమరూబ తదితర రకాల మొక్కలను పెంచుతున్నట్లు ఆయన తెలిపారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఐక్యవేదిక సన్మానం





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 7 (నినాదం) :** ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని ఆదివారం వనపర్తిలో అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో సత్కరించారు.ఉపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయులు గుంట్ల గురురాజు యాదవ్, పలుస శ్రీనివాస్ గౌడ్ లను అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తిలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు మంచివారిని, అందరిని సన్మానించడం అఖిలపక్ష ఐక్యవేదిక బాధ్యతగా తీసుకొని వారిని సన్మానించడం జరుగుతుందని చెప్పారు. అందుబాటులో ఉన్న వారిని సన్మానిస్తూ వెళ్తామని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు వెంకటేశ్వర్లు,కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రాజనగరం రామస్వామి, నాగరాజు, రమేష్, జింగిడిపురం రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నియంత్రణలో భాగంగా వైద్య పరీక్షలు

### -ఎం.ఎల్.హెచ్.పి. కీర్తన

**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 7( నినాదం):** వర్షాకాలం అయినం దున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగం గా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిం చడం జరుగుతుందని ఎం.ఎల్.హెచ్.పి. కీర్తన అన్నారు. ఆదివారం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని తిర్యాణి మండలం తోయగూడ, దేవాయిగూడ, గిన్నెదరి, చింతలమాదర, పంగిడిమాదర గ్రామాలలో ప్రజా సంక్షేమంలో భాగంగా అనుమానితులకు డెంగ్యూ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.హెచ్.పి. మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, ప్రస్తుత సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అనుమానిత లక్షణాలు కలిగిన ప్రజలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులను సంప్రదించి సరైన వైద్య సేవలు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త నిరోష, హెచ్.ఎ.(ఎం.) భగవాన్ దాస్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఆరుగురు అరెస్ట్

**కోదాడ, సెప్టెంబర్ 7(నినాదం):** పేకాట ఆడుతున్న ఆరుగురును కోదాడ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. రూరల్ ఎస్ఐ గోపిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుడిబండ గ్రామ శివారులో ఆంజనేయస్వామి గుడి పక్కన చెట్లపొదల వద్ద కొంతమంది చట్ట విరుద్ధంగా డబ్బులను పందెం గా పెట్టి పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా ఆరుగురు వ్యక్తులు బెట్టింగులు పెట్టుకుని పేకాట ఆడుతున్నారు. వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 2200, రూపాయల నగదును, నాలుగు మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. షేక్ జానీ, షేక్ పాషా, మహమ్మద్ జానీ, కందరబోయిన ఎల్లయ్య, వీరబ్రహ్మం, ఎండి కరీం లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## బాలాపూర్ లడ్డూ కైవసం చేసుకున్న లింగాల దశరథ్ గౌడ్ సన్మానం





**మహేశ్వరం, సెప్టెంబర్ 7 (నినాదం):** ప్రతిష్టాత్మకమైన బాలాపూర్ గణపతి లడ్డూ ఈ సంవత్సరం లింగాల దశరథ్ గౌడ్ కైవసం అయింది. గణనాథుని ప్రసాదంగా భావించే ఈ లడ్డూను దర్శించుకోవడం అదృష్టంగా భావించిన నాయకులు, స్నేహితులు ఆయనను ప్రత్యేకంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ.. బాలాపూర్ లడ్డూ ఒక విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రతీక. ఈ లడ్డూ దర్శనంతో ప్రతి ఒక్కరికీ శుభఫలితాలు, ఐశ్వర్యం లభిస్తాయని విశ్వాసం ఉంది" అని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, శుభోదయ కాలనీ అధ్యక్షులు గ్యారాల శ్రీకాంత్ గౌడ్, మల్లేష్ కురుమ, పాండు శ్రీధర్ గౌడ్, సాయి గౌడ్, ఎమ్మా భాష, మద్ది చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రతీ ఏటా వేలం వేసే బాలాపూర్ లడ్డూ గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ వస్తోంది. ఆ లడ్డూను కైవసం చేసుకోవడం ఒక ఆధ్యాత్మిక అదృష్టంగా భావిస్తారు.

## ఆత్మరక్షణకు కరాటే దోహదం

### శాసనసభ్యులు కాలె యాదయ్య



**చేవెళ్ళ సెప్టెంబర్ 07(నినాదం):** కరాటే ఆత్మ రక్షణకు దోహదపడుతుందని శాసనసభ్యులు కాలె యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ళ నియోజకవర్గం శంకర్ పల్లి మండలం మొకిల గ్రామంలోని పట్లోళ్ల రవీందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో (11%ష్ట్ర% స్టేట్ లెవల్) సక్సెస్ షోటో కాన్ కరాటే దు-ఇండియా ఛాంపియన్షిప్-2025 ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కరాటే ఆత్మస్థైర్యానికి, మనోధైర్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నేటి సమాజంలో ప్రతిఒక్కరూ ఆత్మస్థైర్యంతో తమను తాము కాపాడుకోవడానికి కరాటే ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విజేతలకు మెడల్స్ సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కరాటే మాస్టర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ దేశానికే హబ్‌గా మారనుంది : మంత్రి తుమ్మల

### పామాయిల్ ఫ్యాక్టరీనీ ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి





**దమ్మపేట, సెప్టెంబర్ 7(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫ్యాక్టరీ తరచుగా బ్రేక్ డౌన్ అవ్వడానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు 31 జిల్లాల్లో ఇరవై లక్షల ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూల వాతావరణం ఉందన్నారు. ఒక్కో ఉమ్మడి జిల్లాకు లక్ష ఎకరాలు చొప్పున పది లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు టార్గెట్ చర్యలు చేపడుతున్నమని తెలిపారు. సిద్దిపేట పామాయిల్ ఫ్యాక్టరీ త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారు. పామాయిల్ గెలలు టన్ను పాతిక వేలు ఉండేలా ప్రోత్సహించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కి స్వయంగా కలిసి వివరించానని తెలిపారు. ఆత్మ గౌరవంతో ఆరోగ్యంగా ఉండేది ఒక్క వ్యవసాయ రంగమేనని రానున్న రోజుల్లో రైతులకు మంచి భవిష్యత్ ఆయిల్ ఫామ్ సాగు లో తెలంగాణ దేశానికి హబ్ గా మారనుంది. ఆయిల్ ఫామ్ లో అంతర పంటల సాగు రైతులకు అదనపు ఆదాయం వస్తుందని ఆయిల్ ఫెడ్ తో పాటు ప్రైవేట్ రంగంలో పామాయిల్ రిఫైనరీ ఫ్యాక్టరీలు ఏర్పాటు తో ఆయిల్ ఫామ్ రైతులకు దీర్ఘకాలిక మేలు జరుగుతుందని మంత్రి తుమ్మల తెలిపారు.

## పారమితలో జిల్లా స్థాయి చేతివ్రాత పోటీలు

### ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 7(నినాదం) :** నగరం లోని పారమిత విద్యాసంస్థల సహకారంతో కరీంనగర్ జిల్లాస్థాయి చేతివ్రాత పోటీలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, ప్రభుత్వ అధికారులకు, ఉపాధ్యాయులకు స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. చేతివ్రాతకు పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి, కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 6 నుండి 10 తరగతులు , ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం చేతివ్రాత పోటీలను నిర్వహించడం జరిగిందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద రావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులు, కళాశాల విద్యార్థులు , ప్రభుత్వ అధికారులు మూడు విభా గాలలో గెలుపొందిన వారికి విభాగాల వారిగా నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాస్థాయి అవార్డుల ప్రదానోత్సవం ఈ నెల 15 సోమవారం, రోజున కలెక్టరేట్ ఆడిటోరియం, జరగనుందని. తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డి.ఇ.ఓ. చైతన్యా జైనీ, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద రావు, కార్యక్రమ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, ఎగ్జాం కోఆర్డినేటర్ అభినవ్ దిడ్డి, చేతివ్రాత నిపుణులు దిడ్డి.సతీష్, వివిధ పాటశాలల ప్రిన్సిపాల్స్,

## కొత్త బస్తీలో లడ్డు వేలం

### లడ్డూను దక్కించుకున్న పి. శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 7 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొలారం డివిజన్ లో కొత్తబస్తీ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్తబస్తీ ఏర్పాటుచేసిన వినా యక మండపంలో నిర్వహించిన స్వామి వారి లడ్డు వేలం పాటలురూ 2.21 లక్షలకు కాలనీవాసు లు పి శ్రీనివాస్ దక్కిం చుకున్నారు. కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి దంపతులకు అభినం దిస్తూ మేళ తాళాల మధ్య స్వామి వారి లడ్డును శ్రీనివాస్ రెడ్డి ఇంటికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో న్యూ స్ట్రీట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేలంపాటనిర్వహించారు. ఈ కార్య క్రమంలో హేమంత్, అరవింద్. చరణ్. జగదీష్. చైతన్య. సాయి. శరత్. రాజశేఖర్. దీపక్. నీరజ్. దినేష్. మనోజ్. రోహిత్. పాల్గొన్నారు




## కాలనీ పార్క్‌కు ప్రహరీ నిర్మాణం చేపట్టాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు వినతి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్ నగర్ ఫేజ్ - 3 సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని పార్కుకు ప్రహరీ గోడ నిర్మించ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని జిహెచ్ఎంసి పరిధిలోని అనేక కాలనీలలో పార్కులను అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా ఇంకా ఏమైనా మరిన్ని పార్కులను అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ ఫేజ్ - 3 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, కోశాధికారి సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు సుధాకర్, మాలాద్రీ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి తుమ్మలను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీను



**దమ్మపేట, సెప్టెంబర్ 7(నినాదం):** మండల పరిధిలోని గండుగలపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీను ఆదివారం వారి నివాసంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దమ్మపేట ములకలపల్లి మండలలో మార్కెట్ యార్డ్ కు సంబందించిన పలు సమస్యలను అయనకు వివరించారు. అదేవిదంగా చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాన్ని మంత్రికి సమర్పించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల సమస్య పరిస్కారం చూపుతానని తెలిపారు.

NINADAM CINEMA

## కోలీవుడ్‌లో బంపర్ ఆఫర్ అందుకున్న శ్రీదేవి..



యంగ్ హీరోయిన్ శ్రీదేవి అప్పల 'కోర్టు' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో ఇందులో నటించిన శ్రీదేవికి ఫుల్ పాపులారిటీ వచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు తమిళ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. కేజీఆర్‌కు జోడీగా నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. త్వరలోనే షూటింగ్ స్టార్ట్ కాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, శ్రీదేవికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఆసక్తిని పెంచుతోంది. ఈ భామ కోలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్ అందుకున్నట్లు పలు పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ కెన్ కరుణాస్ హీరోగా నటిస్తున్న సినిమాలో శ్రీదేవి హీరోయిన్‌గా చేస్తున్నట్లు టాక్. స్కూల్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో అనిష్మా ప్రియాంశి యాదవ్ సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలో నటిస్తుండగా.. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు 'కాదలన్' టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్లు టాక్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు నెట్టింట వైరల్ అవుతుండగా.. శ్రీదేవి బంపర్ ఆఫర్ అందుకుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## కిల్లింగ్ లుక్స్‌తో కిల్లర్ గర్ల్..

### హీరోయిన్ స్పెషల్ పోస్టర్‌తో హైప్ పెంచేసిన మేకర్స్



యంగ్ హీరోయిన్ ప్రీతి అస్రాని సీరియల్ ద్వారా ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ఇక నటనపై ఆసక్తితో 'మళ్ళీరావా' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఫుల్ పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ సినిమాల్లో నటించిన ప్రీతి అతి తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా మారింది. ప్రస్తుతం వరుస అవకాశాలు అందుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉంది. త్వరలోనే ప్రీతి 'కిస్' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అలాగే ఈ సినిమాతో పాటు 'కిల్లర్' లోనూ నటిస్తోంది. ఇందులో మల్టీ టాలెంటెడ్ నటుడు నటిస్తూ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను శ్రీ గోకులం మూవీస్, ఏంజెల్ స్టూడియోస్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో ప్రీతి, ఎస్ జే సూర్య జంటగా నటించబోతున్నారు. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం కాగా.. మూవీ మేకర్స్ వరుస అప్డేట్స్ ఇస్తున్నారు. నేడు ప్రీతి అస్రాని పుట్టిన రోజు కావడంతో ఆమెకు విషెస్ తెలుపుతూ చిత్రబృందం ఓ మెస్మరైజింగ్ పోస్టర్‌ను షేర్ చేశారు. ఇక ఇందులో రెడ్ కలర్ చీర కట్టుకున్న ప్రీతి గాగుల్స్ పెట్టుకుని చేతిలో పెన్ పట్టుకుని పెదాలపై పెడుతూ స్టైలీష్ లుక్‌లో కనిపించింది. ప్రస్తుతం ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచుతోంది.

## ఈ సినిమాలో నటించడం గ్రేట్‌గా ఫీల్ అవుతున్నా..

### మీనాక్షి చౌదరి కామెంట్స్ వైరల్



సైమా అవార్డ్స్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నలిచింది యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి ఈ క్రమంలోనే తను నటిస్తున్న 'అనగనగా ఒకరాజు' సినిమా విశేషాలను పంచ్నుకుంది. 'నేను అనగనగా ఒకరాజు సినిమా గురించి చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నాను. షూటింగ్ టైమ్‌లో కూడా సీన్స్ మధ్యలో నవ్వుతూ ఉంటాము. నాకు తెలిసి వచ్చే సంక్రాంతికి ఇదొక కంప్లీట్ బ్లాస్ట్ మూవీ అవుతుంది. ఇందులో ఫుల్ కామెడీ, అమేజింగ్ పంచులు ఉన్నాయి. నా కెరీర్‌లో ఇదొక గ్రేట్ ఫిలిమ్. ఒక యాక్టర్‌గా నవీన్ నాకు చాలా నచ్చుతాడు. సెట్‌లో ఆయన యాక్టింగ్ స్కిల్స్ చూస్తే.. సర్ప్రైజింగ్‌గా ఉంటుంది. ఆయన మంచి వ్యక్తి. గ్రేట్ యాక్టర్. అలాగే నవీన్ కామెడీ టైమింగ్ అయితే సూపర్ ఉంటుంది. ఈ సినిమాలో నటించే అవకాశం రావడం నిజంగా గ్రేట్‌గా ఫీల్ అవుతున్నా' అని తెలిపింది. కాగా.. నవీన్ పొలిశెట్టి హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి మారి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతి స్పెషల్‌గా జనవరి 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధం అవుతుంది.

## ప్రభాస్ అభిమానులకు భారీ గుడ్ న్యూస్..

### 'ది రాజాసాబ్' మూవీ డబుల్ అప్డేట్స్‌కు ముహూర్తం ఫిక్స్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్‌లో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ది రాజాసాబ్' ఇందులో నిధి అగర్వాల్ మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, యోగిబాబు, సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ రిలీజ్ అయి ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేశాయి. డిసెంబర్ 5న రిలీజ్ కాబోతుంది. ఇక ప్రభాస్ అభిమానులు 'ది రాజాసాబ్' నుంచి అప్డేట్స్ ఎప్పుడెప్పుడు వస్తాయా అని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఈ సినిమా నుంచి డబుల్ అప్డేట్స్ రాబోతున్నట్లు పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. అక్టోబర్ 1వ తేదీన ట్రైలర్ రాబోతుండగా.. డార్లింగ్ బర్త్ డే నాడు అక్టోబర్ 23న ఫస్ట్ సింగిల్ రిలీజ్ కాబోతున్నట్లు టాక్. దీంతో ఈ విషయం తెలుసుకున్న ప్రభాస్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

## అక్షయ్ కుమార్ 'జాలీ LLB-3' ట్రైలర్ అప్డేట్




బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ అర్షద్ వార్సీ కాంబోలో రాబోతున్న కోర్టు రూమ్ కామెడీ మూవీ 'జాలీ ఎల్ఎల్బి 3 ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ 'జాలీ ఎల్ఎల్బి-2 'కు సీక్వెల్‌గా తెరకెక్కుతుండటంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సుభాష్ కపూర్ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో అమృత్ రావు, సౌరబ్ శుక్ల, హుమా ఖురేషి, బోమన్ ఇరానీ కీలక పాత్రలో నటిస్తున్నారు. దీనిని స్టార్ స్టూడియోస్ బ్యానర్‌పై అలోక్ జైన్, అజిత్ అంధారే నిర్మించారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 19న థియేటర్స్‌లోకా రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన చిత్రబృందం.. ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో.. తాజాగా, మూవీ మేకర్స్ 'జాలీ ఎల్ఎల్బి 3 ' అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ సెప్టెంబర్ 10న రాబోతున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా అక్షయ్ కుమార్, అర్షద్ వార్సీ న్యాయం కోసం కోర్టులో పోరాడుతున్న వీడియోను షేర్ చేశారు. జడ్జ్ ఇద్దరి వాదనలు విని కోపంగా చూస్తున్నట్లు ఉన్న పోస్టర్‌ను షేర్ చేసి క్యూరియాసిటీ పెంచారు.

## ఇండస్ట్రీలో కొన్ని పాఠాలు నేర్చుకున్నాను

### త్రిష ఆసక్తికర కామెంట్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష 'విశ్వంభర' సినిమాతోప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెగాస్టార్ వశిష్ట కాంబోలో రాబోతున్న ఈ మూవీ షూటింగ్ శకవేగంగా జరుగుతోంది. సోసియో-ఫాంటసీ కథతో రాబోతున్న ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్‌గా విడుదల కాబోతుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ప్రతిష్ఠాత్మక సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ 2025 వేడుకలకు త్రిష హాజరైంది. దుబాయ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో.. 2024 సంవత్సరంలో తమ సత్తా సాటిన నటీనటులు, మూవీ యూనిట్స్‌కు ఈ అవార్డులు ప్రకటించారు. ఇక ఇందులో అవార్డు సొంతం చేసుకున్న త్రిష మాట్లాడుతూ.. "2012 నుంచి నేను సైమాకు హాజరవుతున్నాను. ఇది నిజంగా చాలా అభివృద్ధి చెందింది. మాకు ఇంట్లో ఉన్నట్లు అనిపించేలా చేస్తారు. నాలుగు పరిశ్రమలకు సంబంధించిన సెలబ్రిటీలు కలుసుకునే సైమా వేడుకలు అంటే నాకు చాలా ఇష్టం. తరచుగా తమిళ అవార్డులు ఇస్తారు.. కానీ సైమా అవార్డుల్లోనే ప్రతి ఒక్కరినీ చూడొచ్చు. ఇది చాలా ప్రత్యేకమైనది.. ఎప్పటికీ మర్చిపోలేని క్షణాలు మాకు అందిస్తుంది. నా ప్రయాణంలో భాగమైన నా దర్శకులు, నిర్మాతలు, నటులు, సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు చెప్పాలనుకుం టున్నాను. నేను చేసిన కొన్ని చిత్రాల గురించి నేను చాలా గర్వపడుతున్నాను. కొన్ని సినిమాలు గొప్ప పాఠాలు నేర్పించాయి. నేను నిజమైన ప్రేమను పొందాను. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇక నుంచి ఇంకా బాగా నటించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నా ప్రియమైన శ్రేయోభిలాషులు, అభిమానులు ధన్యవాదాలు.

## నేను ఐశ్వర్యా రాయ్ కంటే అందగత్తెను.. నటి సంచలనం



హిందీ బిగ్ బాస్ 19 కంటెస్టెంట్ తాన్యా మిట్టల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రోజుకో కాంట్రవర్షియల్ స్టేట్మెంట్‌తో టాక్ ఆఫ్ ది టౌన్ అయిపోతుంది. తన ఇల్లు సెవన్ స్టార్ హోటల్ కంటే బాగుంటుందని.. ఇంటి ముందు ఏ స్టార్ హీరో ఇల్లు కూడా పనికి రాదన్నట్లు కామెంట్స్ చేసింది. తాను ఎప్పుడూ చీరలోనే ఉంటానని.. బాత్రూమ్‌లో కూడా అలాగే ఉంటానని చెప్పిన భామ.. తన బాడీగార్డులు కుంభమేళాలో వందలాది మందిని కాపాడారని తెలిపింది. ఈ క్రమంలో గతంలో చేసిన కామెంట్స్ కూడా ట్రెండ్ అవుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో తాను ఐశ్వర్యా రాయ్ కంటే బ్యూటిఫుల్‌గా ఉంటానని చెప్పిన తాన్యా వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగా.. ఈమె అంబానీ ఫ్యామిలీ కన్నా రిచ్ అనే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787